శ్రీ ర స్తు.

శ్రీ మేధా దక్షిణామూర్తి సద్గురు పరబ్రహ్మణేనమః.

శ్రీ మద్వినోద కథాకల్పక గ్రంథాంతర్గత,
మదనమాలినీ మానపాలుర చరిత్రాత్మక

స తీ శృం గా ర వ తి.

గ్రం థ క ర్త:

నె మ్మా ని వేం క ట రా మ శ ర్మ,
ద గ్గు బా డు.

బె జ వా డ
వాణీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపఁబడినది.

1929.

ఈగ్రంథమందలి సర్వాధికారములు గ్రంథకర్తకే చెందియున్నవిగాన లిఖిత రూపముగ గ్రంథకర్త యనుమతిలేనిది యీనాటకము నెవ్వరు ప్రదర్శించుటయు ముద్రించుటయు గూడదు.

ఓం శ్రీ కనకదుర్గాంబాయైనమః

ఈ నాటకమును జాలవఱకుఁ జదివితిని. ఇందులోని కథ వినోద కథాకల్పవల్లి ననుసరించి వ్రాయఁబడినది. పేరునుబట్టియు కథననుసరించియు నిది శృంగార రసప్రధానమైన నాటకమయ్యును ఆశృంగారము కేవలము పచ్చిబూతులఁ బుంగవలెఁగాక సరసమై నీతులకుతావై యలరారుచున్నది. వీరికవిత్వము ధారాళమై రసవంతమై శ్రోతలకానందముఁ గొల్పుచున్నది. వీరు పిన్నలయ్యు నింతరసవంతముగా నాటకాదుల రచించి సద్యశమునకుఁ బాత్రులై భాషాయోషకు వన్నెఁదెచ్చుచున్నందులకు వంద్యులు. వీరిట్లే యనేకగ్రంథరాజముల రచించుటకుఁ బరమేశ్వరుఁ డాయురారోగ్య సౌభాగ్యముల నొసఁగుఁగాక.

బెజవాడ,
15—6—29.

ఇట్లు
ప్రతాప వేంకటేశ్వరశాస్త్రి,
శతావధాని.

శ్రీరస్తు.

కృతిప్రశంస, గురుకృతజ్ఞత.

"కావ్యాంతే నాటకం రమ్య" మను శబ్దార్థమును బట్టి పండితులగు వారు కావ్యములు రచించు మీఁద రచించు నాటకములు తప్ప తక్కిన నాటకంబు లొప్పిదంబులు కావు సరిగదా తత్కృతికర్తలగు వారికి సైత మాకృత్యము గొప్ప తప్పిదంబుల నొనగూర్చుచున్నదని పండితులగు వారు శాసించుచున్నారు. కావ్యమనఁగా శ్రావ్యప్రబంధ మనియు నాటమనఁగా దృశ్యప్రబంధమనియు నభిప్రాయము. అట్టిచో నట్టిశ్రావ్యప్రబంధ మొక్కటేని రచించి యిప్పటికవులు దృశ్యప్రబంధంబులు రచించుచున్నారా? అనునది పెక్కురులయందు వ్యాప్యముగ నున్నది. చూడంజూడ గ్యముగనే యేమి శాసనముగనే యున్నదని పలువురు నుడువుచున్నారు. కాని యవి సార్థ రమ్యతఁ జెందకుండునని మాత్రము సాహసించి కొన్నిటియందుఁ జెప్పఁబూనరు. ఎందుచే? కావ్యంబు లను శ్రావ్య ప్రబంధంబులను రచించు మీఁదనే రచింపఁబడినవి కాకున్నను, తదీయ శ్రావ్యప్రబంధాద్యనేక గ్రంథార్థానుభవముఁ గల్గు బిమ్మట నీదృశ్యప్రబంధంబులు రచింపబడినవగుటంబట్టి. ఐనను కవితాలోకభూషణులగు బ్రహ్మశ్రీ జనమంచి శేషాద్రిశర్మగారు తమ విచిత్రపాదుకాపట్టాభిషేకంబను నాటకంబునందు బహిరంగపరచి చూపించిన క్రమాలంకార లక్షణంబులఁ జూడగా దానికదియే లక్ష్య లక్షితంబుగాని తదన్యాంధ్రనాటకంబులందేదియుఁ దదీయలక్షణలక్ష్య లక్షితమై యొప్పారనేరదని చెప్పవచ్చు. భాషాసముద్రంబున సర్వగ్రంథార్థాందోళనాతరంగంబులతో నోలలాడుచు బ్రహ్మాండ పురాణాదిమహాసత్ప్రబంధరత్నంబులను గీర్వాణపుంగనులనుండి వెలిదీసి యాంధ్రభాషామృదుపదంబులతో సమకూర్చి సరస సరళభావంబున మెఱుఁగెక్కించి ప్రపంచమునం దంతకునుఁ దత్ప్రకాశంబు

నకుఁ జౌరవఁ గల్గించిన యామహాకవిప్రయత్నమునం బొకసర్వలక్షణలక్షితంబగు నాంధ్రనాటకరాజంబు వెలువడుట యంతయతిశయోక్తిగాదు. ఐనను అట్టి సలక్షణములతోఁ గూడుకొనకున్నంతమాత్రమునే బ్ర. చి. లక్ష్మీనృసింహము పంతులుగారు, బ. లక్ష్మీ కాంతము పంతులుగారు పా. లక్ష్మీనృసింహరావు పంతులుగారు మున్నగువారి యాంధ్రనాటకరాజములన్నియు నవలక్షణనాటకములనఁ బరఁగెనా? లేదు. లేక సర్వజనమనోరంజకములై యొప్పారె ననుటకు నిస్సంశయముగనై ప్రకాశించుచున్నవి. ఎందుచే? ఆ గ్రంథములయందుఁ బాండిత్య ప్రకర్షణయు భావప్రకటనయుఁ బాత్రపోషణయు సమకూరుటంబట్టి. ఇట్టి సర పండితపామరజనశ్లాఘ్యనీయులగు బ్ర. శ్రీ. వే. వేంకటరాయాదిమహోపండిత కవుల నాటకగ్రంథములందే భావాదిలోపంబులను నిరూపించి వారల నల్పప్రాయులుగ భావించి పెక్కురులు నిందించుటయుఁ బెక్కురు లానందపరవశంబునఁ గీర్తించుటయు నెల్లయు నా చెవులతో నేను వింటి. వినియూ స్వల్పజ్ఞుడనగు నాచే రచింపంబడెడు నానాటక మెట్లుండునో యను సంశయాత్మకమున నాయుద్యమము నేనెట్లు మానుకొందు? ఇప్పటి కెనిమిది వత్సరములకుం దట నొకచోట వినోదకథాకల్పవల్లి యను గ్రంథముఁ జూచుటకై నాకు లభింపగా నీచరిత్రమందు జూచి దీని యందనురాగబద్ధుడనై యీమూలకంబుగా నాయభిప్రాయంబులఁ గొన్నింటి బహిరంగపరుపనెంచి శూన్యకవితాలక్షణజ్ఞుండ నగుటచే పిసుపాటి నారాయణ శాస్త్రిగారియొద్దఁ దొలితొల్తఁ గవితాలక్షణముఁ గొంకాక కొంతయైనను వలనువడు నప్పుడెల్ల దరిఁజేరుచు గ్రహించుచు రచనావిధానమునకుం గడంగి అప్పటికప్పు డుదయించు నూతనభావోద్రేకములచే సంవత్సరమునకు రెండు చిత్తుప్రతులుగను ఒకసాపుప్రతిగను బూర్తిచేయుచు బ్రదర్శన ప్రకటనములకు నాటకసంఘాధ్యక్షులఁ జేరుచు గ్రంథవిమర్శనమునకుం బండితులం జేరుచు.

గీ॥ పోఁబొడిచి చూచిన యె • మూలనైన
నొక్కయక్షరంబును లేని • బక్కవిధవ

లెల్ల రిప్పుడు కవులెపో • యింకనాట
కములు వ్రాయుట యందు ల • క్ష్యంబె లేదు.

యనెడు భావమున ననాదరించు వారి యాంతరంగికాభిప్రాయములనెఱుంగుచుఁ దత్పరిశోధనాధికారముల పైతము నేనేయొంది పరిశోధించుకొనుచు న శకంతకుంగ చున్న లోకాదిస్వానుభవార్థంబు లందం దుఁ జేర్చుచునెట్టకేలకు గతవ రాంతమగు నప్పటికి పదియంకములతోను ఇనూ్నటయేబది పేజీలతోను గ్రాలునట్లొనర్చి స్వకీయముగా ముద్రింపించుకొనుటకై గుంటూరుపురమున కేగి యచ్చట నాకపూర్వబాంధవుండునై పాతగుంటూరుమునిసిపల్ స్కూల్ టీచరుగానున్న బ్ర. శ్రీ. కానులనాటి వేంకటసుబ్బయ శాస్త్రులవారిచే నింత గ్రంథము బ్రదర్శనీయముగాదని హెచ్చరిక నొం మగుడ సంగ్రహముగా వ్రాయనుద్యమించి వారింటనే భోజనాదిసత్కారముల గాంచుచు నెప్పటికప్పుడు వారిచే పరిశోధించుకొనుచు నంతలో గార్యాంతర సందర్భమున స్వగ్రామమగు దగ్గుపాడేతెంచి మఱల గలిగిన నూతనాభిప్రాయములచే గథావిధానమును బద్యములను నూతనాంశముల నొప్పారఁజేసి యెట్టి కవియు నెన్ని గ్రంథములు రచించియు నొందని శ్రమయు, నొక్క దీనియందే యొందినవాఁడనై నేఁడు బహిరంగపఱుపక నేమని యెట్లు విరమించుకొందు ? అట్లు మానుకొనక మఱల బండిత పరిశోధనకిడనగుఁ గాల యాపనమునకు ముఖ్య బంధుమిత్రాదులొరంమిచే నిక్లే ముద్రణమున కిడ నిశ్చయించితి. అందుచే నిందుఁగల లోవబులు రసగ్రహణ పారీణులగు బండితులు పాటింపరనియుఁ బాటించి నిరూపించినను నాకుఁదెలిపి ద్వితీయముద్రణమున సరిచేయించి నాయందాదరభావముంచి తమ యౌదార్యముఁ బ్రకటించుకొనవరనియు నమ్ముచు నాకు బ్రప్రథమమందు అనఁగా కడు బా మందు ప్రణవాది శబ్దార్థబోధనా గురువగు నుభయ భాషా కవితాసామ సర్వశాస్త్ర పురాణార్థసంవేదిత భక్తిపారవశ్యాంతర్బహిరాయాత ప్రకాశిత శ్రీ, వేదాంత పండిత కురవి వేంకట నృసింహ శాస్త్రిగారిని, కవితామార్గ దర్శియగుఁ జీరాల పేరాల వనవాస కృష్ణాప్రభావ భజగోవింద రత్నత్రయీ తులా కావేరీ మహాత్మ్య

శ్రీ మదధ్యాత్మరామాయణ మహా పురాణ ప్రబంధాంధ్ర గ్రంథ కర్తృత్వాలంకృత ఉభయభాషా కవితా సామ్య పండిత శ్రీ పిశుపాటి నారాయణ శాస్త్రులవారికిని ముఖ్యమహోత్సాహ కారకులగు నుభయ భాషా కవితా రచనాయిత దైవజ్ఞార్థాద్యుత్రాష్టావధాన శ్రీ కానులనాటి వేంకటసుబ్బయ్య జోస్యులుగారికిని వందన శతమాచరించుచుఁ బండితుల మన్ననఁ గోరుచు నింతటితో నీప్రశంస విరమించుచుంటి.

ఇట్లు

విన్నవించునది,

గ్రంథకర్త,

నేమాని వేంకట రామశర్మ.

గ్రంథకర్త.

శ్రీరస్తు.

శ్రీ మేధాదక్షిణామూర్తి సద్గురు పరబ్రహ్మణేనమః.

సతీశృంగారవతి.

ఇది

వినోద కథాకల్పవల్లి గ్రంథాంతర్గత మదనమాలినీ మానపాలుర చరిత్రాత్మకమగు నవరసగర్భిత నాటకము. ఈ నాటకగ్రంథమందు గ్రహింపఁదగు ముఖ్యవిషయానుక్రమణిక.

(1) మానపాలుఁడు—— ఇతఁడు సహజస్థైర్య గాంభీర్యాది సకల గుణోపేతుఁడగు కథానాయకుఁడు ఈతనిహృదయము అద్దమువలె నిర్మలమైనది యగుటచే ఎప్పుడెట్టి విషయంబునఁ దనకుఁ బ్రసక్తి కల్గుచుండునో అప్పుడట్టి విషయంబుకు సమన్వయంబుగ హేతునిరూపణ చేయుచు లోనగుచుండుటయు సహజముగాఁగలవాఁడు. ఇట్లెంతగాఁదాఁ బరిశుద్ధాత్ముఁడయ్యు సర్వసంగుఁడై చుండుటచే నెన్ని కష్టసుఖంబులకు లోను గావలసివచ్చినో అట్టివిషయంబున కీతఁడాదర్శకుఁడు.

(2) మదనమాలిని—— ఈమె కథానాయిక. సహజరూప లావణ్యోపేతయగు విద్యాప్రౌఢయౌటచేఁ దానెంత సిద్ధసంకల్పయయ్యుఁ దన సంకల్పము దుస్సంలితము జేయక యెట్లుగాఁ దనసతీత్వముఁగాపాడుకొనుచు సర్వశృంగార సుఖంబులఁ దాననుభవించుచుఁ దననాథు ననుభవింపఁ జేయుచుఁ దానోట నుడువకనే తనయందు దుండగమూనిన తననాథునకు బు చెప్పినదో అట్టి సచ్చాతుర్యమున కీమెయాదర్శిని.

(3) ఆనందుఁడు—— ఇతఁడు కథానాయకుని యూబాల్య స్నేహితుఁడగు వేదాంతపండితుఁడు. ఈతని వలన ఐహికాముష్మిక ధర రహస్యము లెట్టివియో సాత్వికమగు నిశ్చలోద్రేక చిత్తంబునం దెట్టి మ..మ యున్నదో బోధపడును.

(4) మదనవతి—ఈమె కథానాయికకు తోఁబుట్టువు. ఈమెవలనఁ తోఁబుట్టుప్రేమవిధానము మొదలగు సద్విషయంబులు చక్కఁగా బోధపడును.

(5) చెలి— ఈచెలి కథానాయిక కాబాల్యపు వేడుకచెలి. ఈ చెలి గొప్పవారి స్నేహంబువలన నెట్టి తెలివితేటలు గల్గునది తెలుసుకొనుట కాదర్శిని.

(6) బలపాలమహారాజు—వీరు కథానాయకుని తండ్రిగారు. వీరి వలన ముముక్షుకామియగుట కెప్పుడదనో అది చక్కఁగ బోధపడును.

(7) మంత్రి—వీరివలన రాజభక్తిగలమంత్రి రాజకీయవిధానమును రాజగువాఁడే పరాయత్తచిత్తంబున భంగము గావింపఁ దలంచునప్పుడు తదంగకారణమును విమర్శనపూర్వకముగ నూహించి స్వార్థత్యాగమునకైనను లోనై తచ్చిత్తంబును మఱల్పఁ బ్రయత్నింపక దనుసారియో-యగుచోఁ దదుపేక్షచే, రాజునకెట్టి సంకటములు తటంచునో అట్టి విషయం బెఱుంగనగు.

(8) దొంగ—వీనివలన ననుభవములేని పనియందుఁ బ్రవేశించుచో నెంత ధైర్యవంతునకైనను తనధైర్యము మూలమమగు ధైరమై మధ్యమధ్య నెట్టి ప్రాణాపాయకరమగుఁ బొరపాట్లు తటంచునో తెలియనగు.

(9) శాస్త్రి, వీరివలన సాధారణముగా లోకమునందలి శాస్త్రులటి హారిస్వభావము బోధపడును.

(10) మొత్తము గ్రంథమునందు దృఢమనోయుతుల సంకల్పసిద్ధి యుట్టిదని తార్కాణమగు. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

☞ ఈ గ్రంథము వలయువారు ఈదిగువఅడ్రస్సునకు వ్రాసి తెప్పించుకొనవగు.

శ్రీ బ్ర॥ శ్రీ॥ నిమ్మాని వేంకటరామశర్మ, దగ్గుబాడు,
బాపట్ల తాలూకా (గుంటూరుజిల్లా).

కథావిషయ సంగ్రహము

ప్రథమాంకము.

వసు మానసనగరములో బలపాల మహారాజు సభయందు నానందుని ప్రస్తావ వశంబున బలపాలుఁడును, బలపాల సుతుండగు మానపాలుఁడును రాజ్యాది సర్వైహిక విరాగులై యాసభ విడిపోవుట. కథానాయకుఁడగు నామానపాలుని యాబాల మిత్రుండైన ఆయానందుఁడు మఱల మానపాలుని సర్వానురాగు నొనర్పఁగలనని మంత్రికి ధైర్యము జెప్పి నగరబాహ్యారామమువైపున కేగుచున్న మానపాలుని వెంబడించును. బలపాలమిత్రుండును సౌధచందనపురాధిపుండునగు విజయదత్త మహారాజు వయోముగ్ధలును విద్యాప్రౌఢలు నవివాహితలు నగుఁ దనకుమార్తెలను సకల విద్యాపారంగతలను జేయుటకై వారితో మృగయావినోదము సేయుచు నటవికేతెంచఁగా విధివశంబున నొక మృగేంద్రము విజయదత్తుని ప్రథమ పుత్రికయగు మదనమాలినీ చేతినుండి తఱుమబడుచు నీవసుమానసనగర బాహ్యారామముజొచ్చి యచ్చటవధి పఁబడును. అంతటఁ దన్నుఁ గాపాడుకొనుచుఁ గూడ వచ్చియున్న తండ్రిచే నావనవృత్తాంతమారసి ప్రస్తావసందర్భమున తన్నానగరాధిపతి కుమారుఁడగు మానపాలునకిచ్చు జనకుని నిశ్చయము జనకుచే నెఱింగి తమకు గల్గిన మార్గాయాసోపశమనార్థమై తన చెల్లెలతోను చెలికత్తెతోను తత్ప్రదేశమునసుండు చాటువేదిలయందు శయనింపఁబోవును. విజయదత్తుఁడు మానపాలుని రాక గుర్తించి యేమెఱుంగనివానివలె నట నొకవేది పై నుపవిష్టుఁడై యుండును. మానపాలుఁడు నగరబాహ్యారామము జొచ్చుచు నచ్చట మృగేంద్రమును వధించునప్పటి మదనమాలిని సౌరుగాంచి యాందుకు ము ఁడై మగుడ దెల్వొనొంది విజయదత్తుని సమీపించిచూచి వీరెవరు? ని యోచించునంతలో ఆనందుని ప్రవేశము. అంతట మానపాలానందుల సంభాషణము. మానపాలుని పునరనురాగజనము. మదనమాలినీ మానపాలుర వర. వరణ. నిశ్చయము. మానపాలుని వివాహ రాజ్యాభిషేచన ని యము.

ద్వితీయాంకము.

కథానాయకుఁడగు మానపాలుని వివాహరాజాభిషేచనములైన నెలదినంబులకుఁ మదనమాలినీ మానపాలుర తొలి, నయేకాంతము, తదుపరి మానపాలుఁడొంటిరైయుండి తాను లేనిసమయంబునఁ గల్గు నాయిక పురాణకాలక్షేప సత్ప్రవర్తనముఁ జెలిచేనెఱింగి తదీయసౌందర విద్యా వివేకములఁగూర్చి తర్కించుకొనుచున్నంతలో నచ్చటకా ందు నాగమము. మానపాలానందుల మదనమాలినీ యంతఃపుర గమనము అంతట నంతఃపురంబున నాయికచే శ్రీమద్రామాయణమహా పురాణ కాలక్షేపము. మానపాలానందుల ప్రవేశము. మానపాలుని రామాయణ కథానాయికా నాయక పాత్ర విమర్శనము. మదన మాలిని స్త్రీసామర్థ్యోచ్చారణము. మానపాలుని పౌరుషరోష ప్రకటనము. ఆనందునబోధనము. మానపాలుని యానందతిరస్కారము మదనమాలినీ గృహబంధము. తద్విచారము. మదనమాలినీ నిశ్చయ విషయప్రతిజ్ఞ.

తృతీయాంకము.

కథానాయిక చెల్లెలగు మదనవతి లిఖితపూర్వక మదనమాలినీ యభిప్రాయమెరిసి తదుక్తంబుగ జననీజనకులయనుజ్ఞవడసి రత్నవర్తకమణి మంతుఁడను కల్పితనామముతోఁదగు ప్రయాణముతో వసుమానసనగర ముసేరి యచ్చట రత్నవ్యాపారమొనర్చుచు వివిధ దానాది సత్కార్య ములతో గొప్పకీర్తిఁబడ తన సచ్ఛీలత్వమునకు మెచ్చి. మానపాలుఁడు తన్ను స్నేహించుటకును, ఆమానపాలునికి తన్నెఱుక సేయుటకును తనరత్నములపెట్టె నొకదొంగ యపహరించినట్లు నొకదొంగను నియమింపఁగా ఆదొంగ యాపెట్టెతోఁ దదాజ్ఞానువర్తియై యొక భటునకుపట్టు వడె. మానపాలుఁడు సభఁ దీఱియుండఁగా నచ్చటకు చేరును? అంతట నప్పుడు మంత్రిచేఁద సంబంధమగు విమర్శనము. శాస్త్రియానందులచే మణిమంతుని వివేకాది హెచ్చరిక. రాజాజ్ఞచే మణిమంతుని సభాప్రవేశ

ము. మణిమంతుని వినయప్రదర్శనము, మానపాలు నౌదార్య ప్రకటనము. దొంగవిడుదల. సభముగింపు. పిమ్మట మదనమాలినీ యంతఃపురమునందు భూగర్భమునుండి మణిమంతుని ప్రవేశము. మదనమాలినీ చెలికత్తెల విస్మయము మణిమంతునికథ. మదనమాలినీ మనోగతి. చెలిచే మణిమంత మదనమాలినుల ప్రతిరూప చిత్రలేఖనము. మణిమంతుని నిష్క్రమణము. మదనమాలినీ చెలికత్తెల భావికార్యాలోచన రహస్యము. మానపాలాగమనము. చెలివిచిత్రప్రదర్శనము. మానపాలుని నిష్క్రమణము. మదనమాలిని సంభ్రమము. చెలికృత్యము. రంగము ముగింపు మానపాలుని యాలోచనము. మానపాలాజ్ఞచే మంత్రియాగమనము. మంత్రిమానపాలుర సంభాషణము. మానపాలుని కృతనిశ్చయము.

చతుర్థాంకము.

మానపాలుని కపట బ్రాహ్మణవేషము. కృతనిశ్చయాను సరణ సంచరణ క్రమాలోచనము. తదను వర్తిత్వము. కథానాయికకు చెలీ మణిమంతులచే మానపాలుని వర్తమాన పరిస్థితి నివేదనము. కథానాయికయగు మదనమాలినీ వనప్రయాణము కపటబ్రాహ్మణుని యుద్యానవనప్రవేశము కపటబ్రాహ్మణునితో నీచదాసీనే పథ్యంబున నున్న చెలీసంభాషణము, రత్నవర్తకమణిమంతుని భార్య నేపథ్యంబున శృంగారదేవీప్రవేశము. శృంగారదేవీ కపటబ్రాహ్మణుల సంయోగసంభాషణము కపట బ్రాహ్మణుని నిబ్బరము శృంగారదేవీ ప్రణయదుండగము. శృంగారదేవీ లీసదనంబున, కపటబ్రాహ్మణుని మనోగతి శృంగారదేవీ శృంగారము అంతలో వచ్చుటకు మణిమంతునాగమనము, శృంగారదేవిచే గపటబ్రాహ్మణగోపనము. మణిమంతప్రవేశము శృంగారదేవీ మణిమంతుని ప్రయాణనిశ్చయము. మణిమంతు నిష్క్రమణము. కపటబ్రాహ్మణుని యవమాన విచారము. శృంగారదేవీ పటబ్రాహ్మణుల పరస్పర ప్రేమ సంభాషణము. కపట బ్రాహ్మణుని నిజనామ బ.రంగప్రకటనము. శృంగారదేవీ కృత్రిమ విస్మయము. కపటబ్రాహ్మణుని నిష్క్రమణము.

—*పంచమాంకమందు.*—

మానపాలుఁడు తనతోఁగూడిన పరనారియగు శృంగారదేవి ప్రయాణమునకు మొదట చింతించి అంతకు వేయురెట్లులు పరనారీ సంగమదోషంబునకుఁ బరితప్తహృదయుఁడౌచు మదనమాలినీ యంతః పురమునఁ జేరియచ్చట చెలి మదనమాలినులుగానరామి విభ్రాంతుఁడై పరిపరివిధంబుల నాలోచించుచుఁ దుదకు తాఁ గొనర్చు దుష్కృతంబులకు సహింపక యనువులు విడిచెనేమోయని చింతించి తచ్చింతనమునకు లోనై యొళ్లెఱుఁగని తనమునఁ బడిపోవ నున్నంతలో శృంగారదేవి నేపథ్యంబు ననున్న మదనమాలినీ దేవియంతలో భూగర్భమునుండి బైలువెడలి భర్తపరితిఁగాంచి యత్యాతురముగ నాతనికి ముప్పుముగలుగకుండున ట్లొనర్చి మహాపతివ్రతయగుటచే భర్తకుఁగల్గు వ్యధసహింపలేక పరితప్త హృదయయై యంతలోనాతఁడు తెలివొందుచుండుటఁ జూచి సంతసమ్ము నమఱల కృత్రిమకార క్రమమునకుఁ గడంగి చాటుఁజేరి యాతనికి మఱల- స్త్రీచెడు స్వభావముఁజక్కఁగ హెచ్చరికఁజేయును. అంతట మానపాఁలుడు తెలివొంది లేచు పిమ్మట జఱుఁగు విచిత్ర కధయంతయు కథాభాగంబునందే జూడఁదగు.

శ్రీ ర స్తు.

ఇందువచ్చు పాత్రములు

పురుషులు

1 బలపాలుఁడు—కథానాయకునితండ్రి.
2 మానపాలుఁడు—కథానాయకుఁడు.
3 ఆనందుఁడు—కథానాయకుని యా॰ బాల్యమిత్రుఁడు. బ్రాహ్మణుఁడు
4 విజయదత్తుఁడు—కథానాయకితండ్రి.
5 మణివంతుఁడు—కథానాయకి చెల్లెలగు మదనవతీ రత్నవర్తక ఛద్మరూపము.
6 కపటబ్రాహ్మణుఁడు—కథానాయకుని ఛద్మవేషము.
7 మంత్రి.—
8 శాస్త్రి.— లోనగువారు.
9 భటుఁడు—

స్త్రీలు

10 మదనమాలిని—కథానాయిక.
11 శృంగారదేవి—కథానాయిక ఛద్మనామము.
12 చెలి—కథానాయిక బాల్యపు వేడుకచెలి.
13 మదనవతి—కథానాయిక చెల్లెలు.

శ్రీమత్ వినోదకథాకల్పవల్లీ గ్రంథాంతర్గతంబగు

మదన మాలినీ మానపాలుర చరిత్రాత్మక

సతీ శృంగారవతి.

శ్రీరస్తు.

శ్రీ మేధాదక్షిణామూర్తి సద్గురు పరబ్రహ్మణేనమః.

శ్రీ మహాగణాధిపవిఘ్నేశ్వరాయనమః.

శ్రీ శారదాంబాయైనమః.

"నాంది"

(శార్దూలవిక్రీడితావృత్తము.)

శ్రీమంతంబుగ సర్వవస్తు సమతు • ష్టింజెంది యొప్పారు నీ
వామార్గంబుఁ దలంప కొక్కటమితా • హంభావము న్జెంది యి
ష్టేమార్గంబున నుండనయ్యెఁ నని, సం • హేలించి హేళించుచు న్
వామాంశంబు గ్రహించు చుంభుసతి సం • వాదంబు మేలిచ్చుతన్.

శ్రీ ర స్తు.

సతీ శృంగారవతి.

ప్రథమాంకము.

ప్రదేశము. బలపాలుని కోర్టు.

(బలపాలమహారాజు, మం , శాస్త్రి, అవధానులు, లోనగు వారు ఉచితాసీనులై యుంధురు.)

బల—(శాస్త్రినిజూచి) స్వామీ!

చం॥ కుటిలులు నీతిదూరులును • గొంచెపుబుద్ధుల య వాదులుఁ
గటకట! నా కాథములుఁ • గర్మవిహీనులు వేదదూషులుఁ
విటులును మోసగాండ్రు లవి • వేకులు మత్తులు నన్నవిక్రయుల్
నటకులు నాదిపాపపు జ • నంబులు ముక్తిని యెట్లులొందుటల్?॥

శాస్త్రి—రాజేంద్రా! సకలధర్మస్వరూపులగు భవాదృశ రాజశేఖరు కి విచార మొక యతిశయోక్తిగాదు. ఐనను దుష్టశిక్షణ శి ప పాలనా దక్షుండవు ధర్మాధర్మవిచక్షణుండవు నా యశీలు డవు బరమశాంతమయుండవు నూత్నగ్రహుండవు విగతవి యుండవు శమితశాత్రవుండవు జండశాసనుండవు నగు నీకి యాలోచనము ని సందేహము వొడముట నాకు మిక్కి లాశ్చర్యముగ నున్న—.

బల—(మంత్రినిజూచి) ఇదేమి?

మంత్రి—ఔను. తమరాజ్యము సురక్షితమైనదౌటచే మీ విచార మనవసరమని వారి యభిప్రాయము.

బల—(సాక్షేపముగ) నీకు నదియే పిచ్చియా?

ఉ॥ ఎట్టి నరుండుగాని భువి • నెంతయు నేనుదలంచినట్టి యా
కట్టడికార భాగములఁ • గ్రాలకయుండునె యెందుఁజూచినన్
బుట్టినదా – నైహికపు • భోగములందుట కెట్టివాఁడుఁ దా
నెట్టి యఘంబుఁ గార్యముల • నేనియు, జేయుచునుండు నెప్పుడున్॥

భటు— (ప్రవేశించి) మహాప్రభూ! ద్వారమునందు యువరాజుగారు వేఁచియున్నారు.

బల—(భటునిజూచి) శీఘ్రముగ లోనఁ బ్రవేశపెట్టుము.

భటు—చిత్తము. (నిష్క్రమించి మానపాలానందులతోఁ బ్రవేశించును)

మాన—(బలపాలునిజూచి తండ్రీ! వందనము.

బల—(ఆనందునిజూచి సుస్మితముగ) ఓహో! ఆనందా! నీవుగూడ మంచి సమయమున కేవచ్చితివిసుమా! (మానపాలునిజూచి) కుమారా! మీరిర్వు రాయాసనములపై నుపవిష్టులుగండు.

మాన, ఆనం—(ఉపవిష్టులగుదురు.)

బల—శాస్త్రిగారూ! నాకీప్రపంచమున నందరిలోను మిక్కిలిగా నచ్చినవాఁ డీ యానందుఁ డొక్కఁడు.

ఉ॥ బాలుఁడెయయ్యు సర్వవిధ • పాండితినొప్పుచునుండు భూసురుం
డైఁ లలిఁజెందు నీఘనుఁడు • నంతియె కాని యొకప్పుడైనఁ దా
నేలలిదుష్టులన్ గనుల • నేనియుఁ గాంచఁడు సర్వకాల భూ
పాల సుధీప్రజాలహిత • భావిత సంచరణంబె చేసెడున్॥

ఆనం—(లేచి మహాప్రభూ! ఒక్కమనవి.

బల—ఏమది?

ఆనం—

ఉ॥ ఏలలి దుష్టులన్ గనుల • నేనియుఁగాంచఁడు సర్వకాల భూ
పాలసుధీప్రజాలహిత • భావితసంచరణంబె చేసెడం
చీలలినన్నిటన్ పొగడు • టెంతయుఁగూడదు నిక్కమెంచ భూ
పాలసుధీ ప్రజాలహిత • భావితసంచరణంబు గూడునే

బల—(ఆశ్చర్యముగ కూడదాయేమి?
ఆనం—కూడదు.
బల—ఎందుచే?
ఆనం—

ఉ॥ చాలుగ రాజ్యపాలనము • సంగతినొప్పెడు దుష్టశిష్టభే
దాల నెఱుంగలేక నృప • ధాములు నాగమశాస్త్రమర్మ ధ
ర్మాల నెఱుంగలేక యభి • మానపురస్కృ యనొందిరి యిక్కలిన్
జేలతనాన వీఁగుచును • స్వేచ్ఛగనొప్పెడిఁ బండితాహ్వయుల్॥

బల—(శాస్త్రిని జూచి) ఏమిశాస్త్రిగారూ? ఈ యానందుని నుడువులందు మీయభిప్రాయమేమి?

శాస్త్రి—(బలపాలునితో) ఏమోలెండు! పిల్లతనముగనుక మనము వాని క్షమించవలెను.

ఆనం—శాస్త్రిగారూ! ఏమితప్పొనర్చితినని మీచే నేనుక్షమింపబడవలె?

శాస్త్రి—(ఆనందు తో) నాయనా!

గీ॥ దుష్టశిష్టభేద మెఱుంగు • దొడ్డప్రభులు
నఖిలధర్మంబెఱుఁగు పండి • తాహ్వయులును
బుడమినెందున లేనట్లె • నుడివితీవు
సభలనెప్పుడు నిట్లాఁడ • జనదువత్స!

నం—శాస్త్రిగారూ! మీరుసైతమట్లు వాక్రుచ్చుచో నేఁజేయునదేమి? నాతత్వమేమో మీకుబాగుగాఁ దెలియదు.

చం॥ ధనమును దేహదా ... మును • ధాత్రియుఁ గావ్యపరిశ్రమాదులున్
ఘనమగు నింద్రభోగమును • గల్గినమాత్రనె సౌ ఖ్యంబె? స
న్మనమున ముక్తిమార్గమెదో • మానగు దాని గ్రహింపలేని యా
మనుజుని జన్మమేల! యభి • మానము భోగమునేల? శాస్త్రినే ?

బల—(మందస్మితానందమున) బలే యానందా!

ఉ॥ ఎయ్యది నామనోగతిని • యెప్పుడుఁ దర్కముఁ జేయుచుండునో
యయ ది నీవచోగతిని • యట్లె చిటుక్కున శాస్త్రపద్ధతిన్
జయ్య ... ... • సంతసమేయయెఁ గాని నీవు నా
కెయ్యనఁ ద ... ధంబెటుల • నొప్పునొ నొప్పుగఁ జెప్పుమీపుడే?

ఆనం—బలపాలమహారాజేంద్రా! ఇదొక పెద్దసమస్యయా? "సర్వసంగవర్జితంబగు నిశ్చలచిత్తంబునుండుట" అనునదేదో అదిగాక ముక్తికి వేరొండు భావములేదు. తన్మహిమఁ దొల్దఁ జెప్పెద వినుండు.

గీ॥ సర్వరూప సర్వాధార • సర్వ విషయ
సంగసర్వనిస్సంగ స • ర్వాంగమాచు
నామరూప రాహిత్యమై • సర్వవిధిని
యొాలిఁ జెల్వొందు ముక్తి కాం• తాలలామ॥

అట్టిముక్తినొందు విధానమేమన ! అనిత్యమగు దారాసుతాది బంధువర్గముతోను, అజ్ఞానావాదితమగుఁ గామాద్యరిషడ్వర్గంబులతోను, హేయమగు నానామూత్ర శుక్లరుధిర ప్రథితంబగు దేహంబుతోను, అపారంబగు సంసార పారావారంబునంబడి కొట్టుకొనుచుండు నీజీవుండు ముక్తిసోపాన మధిరోహింప నగు మార్గ మానర సంగపర్తి వ తంబగు నిశ్చలచిత్తంబుగాక మఱొండు లేదు. చూడుడు

సీ॥ ఏదికల్గినదైన • వేదోక్తకర్మలఁ
బాములేములకోర్చి • వడయగలమొ ?
యేదిక నదైన • యే దేవుభక్తితో,
స్మరియించి యాదేవు • నరయఁగలమొ ?
యేదికల్గినదైన • యిహాపర వస్తుభే
దములెల్ల గ్రహియించి • తనరఁగలమొ ?
యేదికల్గినదైన • యిచ్ఛచే సకల కా
ర్యములందు నిపుణత్వ • మందఁగలమొ ?
గీ॥ యటి సర్వసాధక దివ్య మ • హాద్భుతా
శక్తికలదైన మానస • శక్తినెల్ల
సర్వసంగవర్జిత మెప్పుడు • సలుపగలమొ ?
యప్డె యోమహాప్రభు ! ముక్తి • నందగలము॥

అంతియేకాని, యెవఁడైనను

ఉ॥ మానస శుద్ధిలేక పలు • మారులు జన్నము లాచరించినన్
వేనకువేలు తీ ములు • వేకువఁ దప్పక మున్గియుంసినన్

దానములెన్ని చేసినను • స్థైర్యత వేదపురాణశాస్త్రసం
ధాన విధాన కృత్యుఁడయి • నర్మ ముగిత బ్బదు దవ్వేయూ నిఁక ॥

బల—(మొగము చిట్లించి) అట్టివానికి ముక్తింకనుదవ్వే యగునా ?

ఆనం—ఔను. ఇట్టి వన్నియుఁ గర్మకాండమున చేరును. ఆకర్మఫలాంశ ము వేరు.

గీ॥ కర్మయనఁగ దుష్కర్మ స • త్కర్మ మనుచు
ద్వివిధమైయొప్పు నదివానఁ • బెక్కు సులభ
సాధ్యమౌచు దుష్కర్మ క • ష్టంబు నొసఁగుఁ
గష్ట లభ్యమై యిడును స • త్కర్మసుఖము.

ఒక్కకర యేయేమి ? భక్తితత్త్వము నింతియే-

ఆ. ర్మభక్తి కృతులుఁ • గడతేరఁ జెవ్వండు
వాని ఫలములందు • వడయుఁగాని
ధనము నివ్వసేయఁ • దలఁచు పాఁడు నిబద్ధ
దానకంకణమునఁ • దనరునట్లు.

ఇంతకును వేయునేల ?

ఆ॥ దేనఁగాని నరుఁడు • రచిత్తమొందకే
సఫలతొందలేఁడు • గతినెపుడు
నట్టి సు రహ్మాది • నతుల నితా నంద
మైన ముక్తిఁజేర్చు • నతఁడె జ్ఞాని.

బల—ఆనందా ! నీవునుడువుచున్నదంతయు వాస్తవమే యగుఁగాక.

గీ॥ చిత్తమెపుడు ని లతను • జేరియుండు
ఎవ్వడే దేనియో దాని • నెంచుచుండి
సర్వసంగమై తికమక • సలుపుఁగాక
మహిని యదిచలింపకనుండు • మా మున్నె ?

ఆనం—(కొంచెమాలోచన నభినయించి) దిమాత్రమొక పెద్దస స్యయే. ఐనను దీనికి నొకమార్గమున్నది.

బల—అదేమి ?

ఆనం—శ్రద్ధగావినుఁడు.

మ॥ రథసారథ్యము జేయు సారథివలెన్ • రాణించు జిత్తంబు నూ ?
రథ మీ దేహము నింద్రియాదులరయన్ • రథ్యంబులో నంత నా
పృథు మోక్షాహ్వయ దేశమేగుటకు నీ • విజ్ఞాన మార్గంబునం
దధిరోహించి గ్రహింపనౌ రిపు సమూ • హంబెల్ల రజ్జుక్రియన్.

బల—(కొంచెమాలోచించి మహాసంతోషమున) బళే! యానందా! నిజముగా నానందాను సంధాయకుండవగు పరమార్థవేదివగు నీకేగాక మఱొకరికి చెల్లునా? నీ హేతువాద భూయిష్ఠమగు మార్గమే ముఖ్యమగు ముక్తిమార్గమనుట నిస్సందేహము. ఆనందా! నాకు మిక్కిలి సంతసము గల్గుచున్నది. సంతసమైనది. ఇదే నా నమస్కారము గొనుము. (అనుచు లేచి నమస్కరించుచును)

ఆనం—శుద్ధని లచిత్తోభవ! (అనుచుఁ జేతులెత్తి దీవించును.)

బల—(లేచి) నిజముగా నాకుగావలసినదేమి ? ఐహిక సుఖానుసంధాన కార్యంబులన్నింటి నాచరించితి, తత్ఫలంబునంతయు ననుభవించితి, కొమరుండన్నన్నో రాజ్యపదవి కర్హుండై యొప్పుచుండె. ఇఁక నీతుచ్ఛమగు రాజ్యభరంబు నేవహింపనేల ? (మానపాలుని జూచి) కుమారా!

ఉ॥ చేసితి నెన్నొ జన్నములఁ • జేర్చితి నీతిఁ బ్రజావళిన్ గడున్
భాసురలీలఁ బ్రోచితిని • పావనమూర్తుల, జారచోరులన్
గాసిలఁ జేసితిన్ రిపుల • గర్వమడంచితి లోకమంతటన్
నాసరియేరు లేనటుల • నావలె నీవిఁక రాజ్యమేలుమా!

నాయనా! నాముద్దుకుమారా! నీవును సమస్త ధర్మాధర్మముల నెఱింగినవాఁడవే, నేఁజెప్పఁదగిన విశేషాంశమేమియు లేదు. ఐనను నాకడసారి పలు కొక్కటి యాలకింపుము.

ఉ॥ ప్రోచుము సర్వపౌరులను • బొల్పుగ బిడ్డలువోలె నెప్పుడున్
గాచుము వేదసాదులను • గంటికిఱెప్పయువోలె నింకసం
కోచము వీడి దీనిగను? • గొప్పగు రత్నకిరీటమిద్దిచే
జూచుము దీనినీకిడెదఁ • జాచుము జాగొనరించనేటికిన్॥

మాన—(లేచి) తండ్రీ! నాదొక చిన్నమనవి,

శా॥ మాయామేయజగంబు మిథ్యయనిసం । భావించి సంసారమ
గ్న్యాయస్తంబగునట్లు మానసముఁ జే । యంబోక నిస్సంగతన్
ధ్యేయంబౌ పరమాత్మరూపుఁ గనని । ర్దేశించి కామాదులన్
యాత్మక్రియచే జయింతు జనకా । భద్రప్రముక్తిం గనన్.

(మహావినయముగ) తండ్రీ !

మ॥ రమే! సంసృతి భోగభాగ్యములు ని । ! రాజ్యము న్సర్వమున్
రమే ? యెప్పుడో యుద్బుదంబువలె నా । శీమాంతమై పోవు నీ
రమాసహ్యాకరంబునైన తనువున్ । బాటింపఁగా నేనె ! సు
స్థిరమై శాశ్వతసౌఖ్యదాయియగు ము । క్తింజెంద కేవాఁడునున్॥

ఏమితండ్రీ ? వేయేల ?

శా॥ ఈరాజ్యంపుఁ బదంబు నాకేఁటికిఁ గదున్ । హేయంబయ్యెన్ గానమీ
రీరాజ్యంబును నేరికైన నొసఁగుం । డీ! యద్దురానెప్పుడున్
స్వారాజ్యంబె ! యిదెట్టు లన్యకిడుదున్ । భావ్యంబు కాదందురా !
మీరేమేలుకొనందు ? నేనిదియె సం । ప్రీతి న్నటోపోయెదన్.

(అనుచు నిష్క్రమించును.)

బల—(సభికులను గలయఁజూచుచు)

ఉ॥ చూచితిరా మదీయసుతుఁ । జోద్యపుఁ బ్రక్రియ ? నేనుమాత్రమున్
వాఁచితి నేమి తుచ్ఛముగు । బాలన సేయఁగ ? మీరలిప్పుడే
తోఁచిన భంగినెవ్వరినొ । దొడ్డ ప్రభున్నియమించుకొన్డు నే
వేచినదెల్ల దీనికిదొ । వేయుని కేటికి ? నేనుఁ బోయెదన్॥

అనుచు (నిష్క్రమించును.)

మంత్రి—(ఆ। ముగలేచి విభ్రాంతుఁడై దిక్కులు పరికించుచు నానందుని జూచి పండ్లు పటపటలాడఁగ)

శా॥ ఔరా ? యేమివిచిత్ర నాటకమయెన్ । యానంద! నీనుంచి ? యే
వీరాగ్రేసరుఁ జేతకానిపని నీ । వేదాంతపుంబిచ్చి చే
నారా ! యెంతటి సర్వనాశమమరెన్ । హా ! యెంతకష్టంబు ! నీ
కేరున్ నీ తనష్ట బోధవిననై । యెచ్చోటఁ గన్పింపరో ?

ఆనం—అమా శేఖరా ! కొంచెము శాంతివహింపుము.

గీ॥ ఏటికా ప్రస్తాపవశమున • నిట్టులు జరిగె
దీనికై కారణంబు నేఁ • గానుకాను
వారినుదుట నట్టుల బ్రహ్మ • వ్రాలు వ్రాసె
బ్రహ్మవ్రాలుఁ దప్పింప నె • వ్వారితరము ?

ఉ॥ ఏనఁ బ్రసూతియందుఁగల • యా పెవిరాగము బోధనాదులం
దైనమనోవిరక్తి తన • కైన యొకానొక యాత్మబంధుతాఁ
బ్రాణము వీడుచో నతని • మట్టినిజేసెడు పూర్వమందుః దా
నూనెడు దుఃఖమున్ బిదప • నొందెడు తత్త్వము సుందరంబయే ?

మంత్రి — ఇప్పటివారి పరిస్థితినిజూడఁగా సుందరమనియే తోఁచుచున్నది.

అనం — మంత్రివరా ! సమస్తానుభవవేత్తలగు మహారాజుగారి విషయము మాత్రము జెప్పలేనుగాని

ఉ॥ కాయమునందు దట్టమగుఁ • గండలుఁ జిక్కని చీము నెత్తురుల్
పాయక శత్రువర్గమునఁ • బాల్పడి యౌవనరాజ్యభద్రుఁడై పో
నీ యువరాజమాత్రమిఁక • నేను పదంపడి సంస్కృతేచ్ఛగాఁ
జేయఁగలాఁడ నమ్ముమిఁకఁ • జేరుచునుంటిని వానినిప్పుడే॥

(అనుచు నిష్క్రమించును.)

మంత్రి — (నిట్టూర్పునిగుడ్చుచు జనాంతికముగ) ఔరా! ఈరోజు నీసభాలి నెంతవిచిత్రనాటకము గాంచనయ్యె ?

(నేపథ్యంబున ఘంటానాదము ధ్వనించును.)

(ఆలకించి) అదుగో ! గంటయైనది. సభ్యులారా! మనమిఁక సెలవుగైకొనవచ్చును. అయ్యో ! యెంత వెర్రివాఁడను ! మన మిప్పుడెవరియొద్ద సెలవుగైకొనవలెను ? నేనిఁక దీనికై చింతింపరాదు. ఏగడియ నేదికానున్నదో నిజముగా నాగడియ నది గాకమానదు. (శాస్త్రితో) స్వామీ ! ఇఁక నెందుకులెండు ! మనమందరమును లేచి వెళ్లుదము రండు . ఎవ్వరికి లేని విచారము మన కేల? మనకు మాత్ర మీ భోగములు శాశ్వతమా? ఈరాజ్యమెట్లైన నేమి ? ఈరాజ్య పదమెట్లైననేమి ? మన కేమి ? మజల యున

రాజు రాజ్యేచ్ఛుఁడై పట్టాభిషిక్తుఁడయ్యెనా మనవనిలో మన ముందుము. లేనిచో వారిమార్గమే మనమా ము. రండు.

(అనుచు నిష్క్రమించును.)

శాస్త్రి—(లేఁచి) అబ్బా! ఈకాలపుఁ బిల్లలు పిల్లలుకాదు. చిచ్చుల పిడుగులు.

(అనుచు నిష్క్రమించును.)

(అంతలో నవనికజారగా వెలుపల)

ఆసం—(ప్రవేశించి) నేనింతలో నింతదూరము వచ్చునని దలంచ లేదు. (ప్రక్కకుమఱలి) ఎవరచ్చట?

భటు—(ప్రవేశించి) దేనికానందయ్యగారూ?

ఆసం—మనయువరాజిప్పు డెచ్చటనున్నాఁడు?

భటు—దేనిక్రో యొంటిగా సశ్యాయుధుడై నగరబాహ్యారామమువైపున కువెళ్లెను. అదిమాత్రము చూచితిని అంతేగాని యిపుడెచటనుండు నో తెలియదు.

ఆసం—ఇఁక చాలును. (తనలో) ఈతఁడు తనమనోవిరామమునకై యచ్చటకు చేరియుండును. మంచిది నేనును శీఘ్రము నచ్చట చేరెదఁగాఁక!

(అనుచు నిష్క్ర మించును)

(అవనిక లేవఁగా నగ బాహ్యారామము)

(మదనమాల ధనురాణధారిణియై – కమ్రుగేంద్రమును దరుము కొనివచ్చుచుండును. అంతలో నేపథ్యంబునఁ దండ్రియగు విజయ దత్తుఁడు)

"అమ్మాయీ గుఱితప్పినచో నా సూర మృగేంద్రము పై బడును. సమీపములోనున్నది. జాగరతగా బాణమువిడువుము."

మదనమాలిని—(బాణమువిడచి గిరుక్కున వెనుకకు మరలును

విజయ—(అత్యాతురముగఁ బ్రవేశించుచు ఏమమ్మా గిరుక్కున వెనుకకు మఱలుచుంటివి యది గుఱితప్పి పైఁబడ నున్నదా యేమి

మదనమాలిని—(చిరునగవున) లేదు నాన్నా! అదొక బాణముననే నేలఁ గూలినది.

విజయ—మఱి దేనికి భయము నభినయించితివి?

మదనమాలిని—భయముగాదు, ఎవఁడోయొక మనుజుఁడీప్రాంతమున కళ్వారూఢుఁడై వచ్చుచున్నట్లు పొడకట్టినది.

విజయ—ఓహో! అటులయిన వెనుకకు మఱలుదమా?

మదనమాలిని—కొంచెము సేదఁదీర్చుకొని వెళ్ళిన బాగుండునని తోఁచు చున్నది, (దిక్కులు పరికించుచు) ఆహా! ఈవనమెంత రామణీయకమున నున్నది? నాన్నా! ఈవనమెవ్వరిదో తెలియునా?

విజయ—(బుజ్జగించుచు) అమ్మా! తెలియునుగాని చెప్పినచో సిగ్గుపడ దవేమోయని సంశయించుచున్నాను.

మదనమాలిని—నాన్నా! సిగ్గుపడునంతటి కారణము గలవారిదా యీవనము?

విజయ—ఔనమ్మా!

గీ॥ ఏనినుతు నాచితినిగాంచి • యేను హృదిని
సంతసించి నిన్నిడఁగ, ని • శ్చయుఁడనైతి
నట్టి బలపాల రాసుతుం • డైన మాన
పాలు నేకాంత బహిరంగ • వనము పుత్రి!

మదనమాలిని—(బెదరున దిక్కులు పరికించుచుండును

చెలి—(ఆత్రముగఁ బ్రవేశించి) మహాప్రభూ! ఈవన మీావను మాన నగరాధినేతయగు బలపాలమహారాజుగారి కుమారుఁడగు మానపాల యువరాజుగారి యేకాంత నగర బాహ్యారామమట.

విజయ—ఔను. ఐననేమి?

చెలి—ఆ యువరాజుగా రిప్పుడీవనమున కేకాంతముగనై వచ్చు చుండిరట.

విజయ—(మొగము చిట్లించి) ఇప్పుడేమి యేకాంతము?

చెలి—ఏమో? ఇప్పుడిచటెవ్వరు నుండరాదని భటుఁడొకఁడు కేకలు వేయుచున్నాఁడు.

మదనమాలిని—(చెలినిజూచి) చెలీ! వేసిన వేయనిమ్ము. విషయము విషమించినచో యుద్ధమునకు సైతము సన్నిద్ధులమేగదా! భయపడెద వేమి?

విజయ—(వారించి) అమ్మా! చిన్నదానవు నీకేమియుఁదెలియదు. కొంచెము ఉండుము. (చెలితో) మదనవతియేది?

చెలి—ఆమెయు వచ్చుచున్నది కాని మన మేదో మృగయా వినోదాము బయలుదేరిన మనసౌధ చందన పురమెచ్చట! ఈవసుమూసనగరమెచ్చట! ఈపాడుసింహము మనలనిచ్చట కెందుకీడ్చినదో తెలియకున్నది. అమా! నీకేమియు నిది కించగా లేదా?

మదనమాలిని—నీకంటెను మిక్కిలి నే యున్నది.

విజయ—దేనికమ్మా మీకీచింత.

మదనమాలిని—నాన్నా! సర్వజ్ఞుడవయ్యు దేనికందువేమి?

గీ॥ ఎంతో పుత్రికావాత్సల్య • మెసఁగి యుంట
మీరలిట్లు మమ్మ్ము వెంటఁ • బెట్టుకొనుచు
వచ్చితిరికాని తగునోకో • వధువులిట్లు
వచ్చుచో నప్రతిష్ట పా • ల్పడఁగవలదె.

విజయ—ఇదియా నీసందేహము? కుమారీ!

ఉ॥ స్త్రీయెప్పుడైన నెచ్చటను • స్వేచ్ఛగ వర్తిలుటొప్పదైన శా
స్త్రీయము లౌక్యముఁ గనఁగ • నిట్టులఁ బిన్నటనాటఁగన్నలన్
బాయక పెద్దయౌనప్పుడు • భర్తను, వృద్ధతనంబు వచ్చుచో
స్వీయసుతాది దాసులను • జేరి చరించుట ముఖ్యధర్మమా॥

అమ్మా! అందుచే మీకా సంశయ మనవసరము. (ముందునకు దృష్టినిగుడ్చి) అదుగో! యెవరో వచ్చుచున్న ట్లొకిడి యగుచున్నది. మీరు రావొదలచాటునుండు వేదికలపై మేల్మొసుంగులతో శయనించి సేదఁ దీర్చుకొనుచుండుఁడు. పొండు.

మదనమాలిని—చిత్తము. (అనుచుఁ బోఁబోఁగా)

విజయ—ఇదుగో మదనవతిని సైతముఁ గలుపుకొని మీముప్పురు నొకచోనుండుఁడు.

మదనమాలిని—చిత్తము. (చెలినిజూచి) రావే, (అనుచు నిష్క్రమించును).

విజయ—(తనలో) నిజముగా నాకుమారికలగు నీమదనమాలినీ మదనవతులను సకలవిద్యా పారంగతలనుచేయు నుద్దేశముతో నిట్లు

వెంటఁబెట్టుకొని పైనమైతిఁగాని యిట్లుజరుగు ననుకొనలేదు. కానిమ్ము. ఆవచ్చువాఁడే మానపాలుఁడేమో యెదురేఁగి వానితో ముచ్చటించెదఁగాక (నాలుగడుగులువైఁచి) ఛీఛీ! నాకై నేను పలుకరించుకొనఁ బలుచదనముగాదా, నేనా వేదికపై నెమెఱుంగన ట్లుపవిష్టుండ నయ్యెదగాక, అనుచు నచట నొక వేదికపై నుపవిష్టుఁడగును)

మాన—(ప్రవేశించుచు)

ఉ॥ అమ్మకచెల్ల! యెవ్వతెయొ • యాఁడుది యొక్కశరంబుచే గెం
దము ను వెంటనంటిట ధ • రణి బడ వైచె భళీ! యదెవ్వతి
మ్మ యదేది యిప్డిచటఁ • జొద్యతనంత నద శ మయోఁ జి
త్రమ్మగుదానిసౌరు నహ • దానివిలాస విహా ...మిరా

ఔరా! అదియొక బాలికామణివలె నున్నది. కానిమ్ము? అదే మణియైన విరాగునకు నాకేమిపని? ఛీ! ఇఁకనే దానిమఱువవలెను. (కనులు మూసుకొని) ఎట్లు మఱవఁగలు? అది, అదృశ్యమగుచు నన్నొక చూఁపుచూచినది. ఆచూపు నాకొక తూపువై బాధించుచున్నది. చిత్తమా! ఏమిసీకీమతి విభ్రమము! నిశ్చింసంధాన విధానమునను౦డ నియమించిన నీ వీభంగినుండఁదగునా? జాగ్రత!

ఉ. జాలరిచూపుచున్న యెఱ • చాస్పన లోకమునందు భామినీ
జాల మనేకచర్యలుగ • జాతురి మీరఁగఁ జూచునంతనే
బేలవునాచు మీనగతి • బేలువుఁజానలఁగోరుదేని నీ
వాలయమై చెంగఁగల • నిప్పుడె చింతలకెల్లఁ జిత్తమా!

చిత్తమా! ఇంకనైనను జ్ఞానదృష్టిని రమించుచుండుము. నీయేకాంత ... మునకు సావధానముగా నీమానపాలుని చేర్చుకొనుము. (అనుచు వేదివైపునకు మఱలి విజయదత్తునిజూఁచి తనలో) ఓహో! ఈతఁడెవ్వరు? చూడఁజూడ నితఁడొక పరిచయ పురుషుండనియే స్ఫురించుచున్నది. నాజనకుని ప్రాణసముండగు సౌధచందన పురాధిపుండగు విజయదత్త మహారాజుగారు కారుగదా? అవచ్చువారెవరు! ఓహో! నా ప్రాణసమానుండగు నాసందుఁడా? మంచిది. మంచిసమయమునకే

నన్ను వెదకుకొనుచు వచ్చుచున్నాఁడు. (ప్రకాశముగా)మిత్రమా! ఇటిటు. ఇటురమ్ము.

ఆనం—(ప్రవేశించుచు) ఇదుగో వచ్చుచున్నాను. (ప్రవేశించి విజయదత్తునిజూచి) ఓహో ! యీ విజయదత్త మహారాజుగారిచ్చటః కెప్పుడు దయచేసిరి!

మాన—(ఆశ్చర్యముగ) ఏమీ ! వీరు విజయదత్త మహారాజుగారేనా !

ఆనం—ఇఁకసరె బాగున్నది. వీరినింకను విచారించను సైతము లేదన్న మాట..

మాన—వారేనా మణిలోకరాయని సందేహించుచుంటిని.

ఆనం—ఐనను గాకున్నను మననగరముజొచ్చిన మహాప్రభువులకుఁ దగిన గౌరవ సత్కారముఁ జేయవలదా?

మాన—ఒక మహాప్రభువులకేయేమి ? ఎట్టివారికిని మననగరము మన ప్రదేశముఁ జొచ్చినప్పుడు తగిన సత్కారము గావింపవలసినదే ధి. ఐనను ఏకాంత లాన్వేషణ చింతితమగు నాచిత్తమిపుడు దేని యందును బొలువోవుట లేదు.

ఆనం—ఇప్పుడు నీకేకాంతము దేనికి ?

మాన—ముముక్షు విచారము నకు.

ఆనం—ముముక్షువనగా నేమి ?

మాన—నీకు తెలియదా ?

ఆనం—తెలిసినను నిన్ను కొన్నివిషయములు ప్రశ్నింపఁదలచితిని.

మాన—అట్లయినసరె. ప్రశ్నింపుము .

ఆనం—ముముక్షువనఁగా నేమి ?

మాన—సర్వసంగ పరిత్యాగము.

ఆనం—అదెట్లు సంభవము ?

మాన—ఈయైహిక మంతయు హేయముగుచో.

ఆనం—ఆహేయ మెట్లు జనించును ?

మాన—అనుభవముచే

ఆనం—అదెట్లుకల్గు ?

మాన—(మిన్నకుండును)

ఆనం — చెప్పవేమి ?

మాన — నీటోటి యనుభవవేత్తల బోధనాపద్ధతిచే

ఆనం — అదిగాదు.

చం. జగతిసముద్గతిం జెలఁగు • జన్మముఁగల్గు నరుండు బూటకం
బుగ నెవ ఁమి చెపినను • బొల్పుగ నిక్కవమంచు నెంచఁగాఁ
దగునె వంవు ? (అనుచు మానపాలుని జూచును)

మాన — ఐనచో నీవింతకుమున్న చెప్పినదంతయు బూటకమేనా ?

ఆనం — బూటకమొ ? • తథ్యమొఁ నెమ్మదిమీాద సర్వముం
దగిలినయప్పుడే తెలియుఁ • దథ్యము స్వానుభవంబునప్పుడో.

మాన — (విసుగుగ) అబ్బా! మఱల సర్వముం దగులుమని చెప్పెదవేమి?

ఆనం — ఔను

చం॥ మనుజుఁడుతప్పకన్ సకల • మార్గములందుఁ జరించుచున్న నే
కనఁదగు సర్వసారమును • గాని తదేతరపక్కిఁ ద్రొక్కి తాఁ
బనివడియొక్కచోటయతి • మాంద్యతఁ గూరుచునున్న లాభమే
మనసు దృఢంబునెట్లగును? • మానుగనన్నిటి హేయమబ్బకన్.

మాన — ఆనందా! ఐహికమంతయు హేయమనునది నిక్కమేకదా !

ఆనం — ఏమో ?

మాన — మఱి నీవే చెప్పుచుంటివిగదా ?

ఆనం — ఔనది లోకవాడుక.

మాన — లోకవాడుకే యాఁగాక. అదినిజమా ! అనృతమా ?

ఆనం — దానిఁ దెలుసుకొటకే స్వానుభవముగావలె,

మాన — అబ్బా ! ఇంకెక్కడి స్వానుభవము. ఆలోకవాడుక స్వానుభవమున బుట్టినదికాఁదా ?

ఆనం — ఇంక నేను నీకు సమాధానముఁ జెప్పలేను.

మాన — ఇంతకు నీనిశ్చయాభిప్రాయమేమి ?

ఆనం — నా యభిప్రాయానుసారముగా నడచెదవా ?

మాన — యుక్తమనితోఁచిన.

ఆనం — నాయభిప్రాయ మెప్పుడు నయుక్తముగ నుండదనియే నా నమ్మకము.

మాన — ఐనచో నీయభిప్రాయ మేమో వెలిబుచ్చుము.

ఆనం — శ్రద్ధగా వినుము. ఇకనీవు గృహస్థుడవై గార్హస్థ్యధర్మ మవల
బంబి నీరాజ్యమును నీవు పాలించుకొనుచుండుము. నీకదే యా
సందముగనుండెనా దాని నవలంబింపుము. లేక హేయమై
యాందోళనము జనించెనా ఆముక్తికాంత తనకై తానే నిన్ను
వరింపఁగలదు. అంతేగాని (విజయదత్తుని జూచి) మహారాజా! ఇం
కైనఁజెప్పెదను. ఇంతవరకు వీని కేయనుభవమును లేదు. శుక్లశో
తములు నిండుగ దేహమంతయు వ్యాపించి చిక్కవడి నిరాటంక
ముగఁ గామక్రోధాదులు విహరించుట కాస్పదమై చెలరే
చున్న యీ యౌవనదశయందు నీతనిహృదయమున కెట్టుని
లముగల్గు? ఎవడు ప్రయత్నించినను వీనిహృదయమున కాని
లము లభ్యమగునా? ఒక్క కోమలాంగి మృదుకరస్పర్శమాత్ర
మునే శరీరమును బులకాంకితమొనర్చు యౌవనముగల వీని హృ
దయమునకు, ఒక్క వాల్గంటి వీక్షణమునే జలదరించు స్వభా
వముగు యౌవనముగల వీనిహృదయమునకు ముముక్షా వ
నిశ్చలమే లభ్యమగునా? ఏదెట్లున్నను, (మానసపాలుని జూచి)
మిత్రమా!

గీ॥ ధర్మపత్నిం గ్రహించి సం • తతినివడసి
యజ్ఞయాగాది కృత్యంబు • లాచరించి
సర్వ…ణముక్తుఁడై ముము • క్షుంబుఁగోరఁ
నగును; లేకున్న భ్రష్టుఁడౌం • దయిన నరుఁడు.

ఈవిషయమైనను జక్కఁ నాలోచింపుము.

విజయ — (ఆనందుని జూచి) అయ్యా! అపరిష్టితర్కంబునకు హేతువేమి

ఆనం — నేటిసభయందుఁ బ్రస్తావవశంబున ముముక్షుప్రశంస వచ్చిన
అందుమీఁద వీరు తండ్రికుమారు లిర్వురు ని విరాగమా
మవలంబించిరి. ఆబాల్యస్నేహబాధ్యతచే నే తనితో ని
పోరాడుచుంటిని. ఇదివిషయము.

విజయ — (తనలో) ఆహా! యీబాలకుండెవరో భూసురకుమారుండు
నున్నాఁడు. ఎంతసుజ్ఞాని!

ఆనం—(మానసాలునితో) మిత్రమా! ఇంకనేమియు నీకు పాలుపోలేదా? సందేహమేమైననుండిన బయల్పరచుము. నీసందేహమెద్దైనను దీర్చుటకు సంసిద్ధుఁడనై యుంటి.

మాన—ఆనందా! నీవాక్యంబులన్నియు ననుభవయుక్తములగుటయేఁ గాక వేదశాస్త్రోక్తములు సైతమై యున్నవి. ఇంకనీవాక్యంబులం దేమియు సందేహములేదు.

ఆనం—అదుగో ఇంకదేనినో సంశయమున్నట్లు సూచించుచున్నావు "అసంశయ మభ్యాపథ్యేత" అను నీగురువాక్యమును మఱచితివా?

చ॥ మనసున కెట్టిసంశయముఁ • బొల్పడనీయఁగఁ గూడదెన్నఁడుర్
ఘనులగువారు దాచకను • గ్రక్కున నెప్పటికప్పుడే మహా
వినయముతోడనైన మఱి • వెంగలికృత్యతనైనవైదుషీ
జనములముందు జెల్పుఱచి • సంశయమెల్లను బాపుకోవలెః.

మాన—అందుననే నేఁజెప్పనుండఁగాఁద్వరపడుచుంటివి. చెప్పెదవినుము.

గీ॥ చానలకు చక్కఁదనమున్న • జదువుసున్న
చదువుగల్గిన సున్న యూ • చక్కఁదనము
చదువుఁ జక్కఁదనాదులు • సరిగనున్న
బుద్ధిచెడుబుద్ధి యీమూఁడుఁ • బొడముటరుదు.

ఆనం—నీకట్టి సంశయ మనవసరము.

క॥ చదువుల్ జక్కందనమును
సదమల హృదయంబుఁ గల్గు • చానలుధరలో
వెదకిననుండకపోదురె?
పదివేలకు నొక్కరైన • భాసిలుచుండుర్.
అంతటవ్వ విచారించ దేనికి?

ఉ॥ కోమలమైనరూపమును • గోవిదశిక్షితమైన విద్యయుర్
బ్రాముఁగనొప్పె డిన్మదన • మాఠినియంచును వీరిపు తికల్
వేమఱులేరొ చెప్పవిని • పెంపగుసంతసమొందుచుండ—?
యీమహాత్ముఁడొక్కఁడుఁ ద • దీయసుతన్నిడఁ బెంచిలయొ దే?

విజయు—(వారించి అయ్యా! ఇటుచూడుము.

ఉ॥ ఒక్కెడయేమి నాహృదిని • యొప్పుగనెన్నోదినాలనుంచి పెం
మక్కువతోడ నామదన • మాలినివీనికొసంగు నిశ్చయం
బెక్కుడుఁజేసుకొంటి నది • యెల్లయు నిప్పుడు నీతనందుఁబెం
పెక్కువిరాగమున్ననఁగ • భేదమునొందఁగనుండె భూసురా!

ఆనం—రాజేంద్రా! అట్లనుడివెదవేమి?

గీ॥ రాగునకుగాక రమణి వి • రాగుకేల?
యనెడు భావంబు లోకమం • దమరుచున్న
బాల్యదశ విరాగంబెంతొ • ప్రౌఢదశను
రాగమంత సరాగమై • రమణఁగాంచు.

విజయ—(తనలో) ఆహా! యేమీ వీనిమృదుమధురాలాపములు! ఇంతకు నిట్టి స్నేహితలభ్యుండగు నీమానపాలుని యదృష్టము గణనీయము.

ఆనం—ఇఁక మీరట్టి సంశయమును వదలుఁడు. (మానపాలునితో) ఏమి మిత్రమా? దేనికిని ప్రత్యుత్తర మియ్యకుండుట పాడియా?

మాన—ఆనందా! ఒకవిషయమునుగూర్చి యోచించుచుంటి.

ఆనం—అదేమి?

మాన— ఉ॥ ఇంతకుమున్ను నాకిచట • నీ వనదేవతయో యనంగ న
త్యంతకళాయుతల్ చెలఁగ నవ • యౌవనశ్రీకబాణపాణియై
యెంతొచమత్కృతొప్పఁగమృగేంద్రమునొక్కటఁగూ నన్నుప్రే
మాంతరదృష్టిఁజూచి కడు • నంత నదృశ్యతఁజెందెఁ జిత్రతన్.

ఆనం—(ఆశ్చర్యముగ) అట్లనా? చిత్రముగనేయున్నది. కాని ఆవ్యక్తివరని యూహించితివి?

మాన—మృగయావినోదామై యావిధముగా నిటకా మృగేంద్రమును దరుముకొనివచ్చిన యొకరాకుమారియె.

ఆనం—ఐనచో నీవావ్యక్తిని ప్రేమించితివా?

మాన—నాహృదయమప్పటినుండియు నావ్యక్తినే ప్రేమించుచున్నది.

ఆనం—అట్లు ప్రేమింపఁబడిన వ్యక్తివరో తెలుసుకొనకనే విడిచితివేల?

మాన—విడువలేదు. ఆవ్యక్తిం నీవనమునందే యెచ్చటనో డాగియున్నట్లు నిశ్చయమగుచున్నది.

ఆనం—అట్లైన నొకసారి స్వయముగా వెదకుకొని రమ్ము.

మాన—అదియే యుత్తమమని తోఁచుచున్నది. వచ్చెద నుండుము.
(అనుచుఁ పోఁబోఁగా)

విజయ—యువరాజా! ఒక్కమాట.

మాన—ఆగి విజయదత్తుని జూచును)

విజయ—వునిజముగ నావ్యక్తిని ప్రేమించితివా?

మాన—ఆవ్యక్తెవరో మీరెఱుంగుదురా?

విజయ—ఎఱుంగుదును.

మాన—ఎఱింగినచో ఆవ్యక్తెవరో చెప్పెదరా?

విజయ—నీవు నిజముగ నావ్యక్తిని ప్రేమించితివా?

మాన—ప్రేమించితిని.

విజయ—నిశ్చయముగ?

మాన—త్రికరణశుద్ధిగ.

విజయ—ఐనచో నావ్యక్తి నాకుమారికయే.

మాన—(ఆశ్చర్యమునఁ జూచుచుండును)

ఆనం—(విజయదత్తునితో) మీకుమారికారత్న మిట్లు రాఁగతంబేమి?

మాన—సకలవిద్యా పారంగతురాలను జేయుటకై వెంటఁబెట్టుకొని
యరణ్యము కేగఁగా దైవసంకల్పమున మమ్మొక మృగేంద్రు
మీ లమునకు చేర్చినది.

ఆనం—(తలో) శుభమగుఁగాక (ప్రకాశముగ) ఐచో మీ కుమారి
కా రత్నమును మాయువరాజగు మానపాలరాసుతున కిచ్చు
టలో నిస్సందేహులై యున్నారా?

విజయ—నాకుమారికా యభిప్రాయము స్వయముగా నడిగితెలుసుకొని
గాని చెప్పఁజాలను.

ఆనం—మంచిది.

విజయ—ఇప్పుడే మఱలవచ్చెద నుండుఁడు. (అనుచులేఁచి వెనుకకుమఱ
లితనలో) ఓహో! మదనమాలిని యిచ్చటనే పొంచొని మా
సంభాషణమంతయు వినుచున్నట్లున్నది. సరే! కానిమ్ము! (అను

చు మదనమాలిని సమీపమునకుచేరి) అమ్మాయీ! మదనవతీ యు నీచెలియు నెచట?

మదనమాలిని—(లోపల) అదిగో ఆవేదికపై నిద్రించుచున్నారు.

మదనవతి—చెలికత్తె (లోపల) మేమేమియు నిద్రించుటలేదు.

విజయ—మీరందఱు మాసంభాషణమంతయు వినుచునేయుంటిరిగదా

మదనవతి—చెలికత్తె—(లోపల) వినుచునే యున్నాము.

విజయ—మదనమాలినీ! నీవో!

ముగ్గురునుగలసి—అందఱమును వినుచునేయున్నాము.

విజయ—మంచిది, మదనమాలినీ!

గీ॥ మానపాలుఁడు సహజంపుఁ • బద్ధతిగను
స్థైర్యధైర్య గాంభీర్య యు • దారసాహ
సుండటంచు లోకప్రతీ • తుండయిపుడు
తృణమునకు వేయుగుణములఁ • గ్రాలుచుండె॥

అంకుచే తొలుత తొలుత నిన్నాతనికే యొసఁగ నిశ్చయిం నీయెదుటను వారియెదుటను నాయభిప్రాయము వెలిఁబుచ్చినను ఇప్పు— మాత్రము నిన్నాతనికొసంగుటకు నామనసొప్పకున్నదినీయభిప్రాయమేమి!

మదనమాలిని—జనకా!

గీ॥ మనసుచే వాక్కుచేత నె • వ్వనికి జనక
దత్తమైతినో నే నికా • తనికెయైతి
మగుడి వేరుగఁ బుత్రిక • భావమెనసి
దత్తమును జేయుటకు నీదు • సొత్తుఁగాను.

విజయ—(మదనవతీ చెలికత్తెలఁజూచి) సరే! మీయభిప్రాయమేమి?

మదనవతి—చెలికత్తె—(ఏకగ్రీవముగ) మాయభిప్రాయమేమైనను సక— విద్యాపారంగతురాలును భర్తృదారికా రత్నమునగు మద[redacted] మాలినీ యభిప్రాయమునకు భిన్నము గలుగనేరదు.

విజయ—ఓహో! వీరు ముగ్గురీవిషయమున కృతనిశ్చయు లయ్యె[redacted] యున్నారు. సరేకానిము (మానపాలానందులఁజేరి) ఇఁకమా[redacted] సెలవు.

మాన—ఆనం— (ఏకగ్రీవముగ) అదేమి! మీరు మా యాతిథ్యమును గొనిపోండు.

విజయ—ఇఁక వీలులేదు.

మాన—ఆనం—(ఏకగ్రీవముగ) ఎందుచే.

విజయ—కన్యా వరవరణములు నిశ్చయమైన తదుపరి పాణిగ్రహణము గానిదే వరునింటఁ గన్యజొ- - ట లోకనింద్యము. మఱొకటావున నుండుటకు ప్రభువగువానికి సరాజ్యమంతయు స్వగృహమే.

ఆనం—వినచో శీఘ్రముగ నిప్పుడే పాణిగ్రహణము గావించుఁడు.

విజయ—అంతయూ తమేలకో? విధ్యుక్తమగు వేడుకలతో స్వగృహమున వైవాహిక యనోనర్చెదను.

ఆనం—నిశ్చయముగ సారముగా కార్యక్రమము జరుఁగుటకంటె డాంబికమగు వేడుకలయందు ఘనము లేదు.

విజయ—ఇదిగో! నీ చెప్పువిషయములన్నియు శ్లాఘ్యములే కాని, కార్యక్రమముల వేడుకల నవసరమును నర్థముమాత్రము నాకునచ్చదు.

ఆనం—రాజేంద్రా! అట్లనెద వేమి?

గీ. అదనునందున జరుఁగు కా • ర్యములకంటెఁ
బిదపఁ జరుఁగు వేడుకల నే • మొదవుఫలము
వేడుకలకేమి యట్టుమీఁదఁ • జూడవచ్చుఁ,
జను "శుభేషుశీఘ్రంశుభ" • మను టెఱుఁగనకు.

విజయ—అట్లేకానిమ్ము. నేనును సాధ్యమగునంత శీఘ్రముగనే కార్యక్రమమునకు గడంగెద.

ఆనం—అట్లే కానగుఁగాని నేఁడే యీమానపాలుని మహీపాలపదమునకు పట్టాభిషిక్తుని జేయవలె. అందుచేతను దైవానుగ్రహమున నన్నియు సమకూడుటచేతను తో - ల్ల నీ నూతనవధూపాణిగ్రహణము సైతముఁ జరిగిన సమంజసముగ నుండునని నాయభిప్రాయము. మఱియు,

మ. కలనైనన్మదిఁ దల్చనట్టి తలఁపుల్ • కార్యక్రమారూఢతన్
జెలువై చొప్పడుకంటె నన్యమిల,ను • త్సిక్తక్రియారోపితా

త్యలఘుప్రాభవసత్యనిత్యపు,టమం • దానంద సంధానసత్
ఫలసంధాయిక కార్యము న్నె! చెపుమె • భృంగిక విచారించిన.

అట్లే. దైవసంఘటనమున మనకన్నియుఁ దలవని తలంపులే సా కూరనున్నవి. అందుచే నావాక్యములను తప్పక గౌరవింపవలయు.

విజయ—మంచిది.

ఆనం—మీకీ నగరబాహ్యారామ సౌధమే, వసతిగానుండు. (మానపాలునిజూచి) యువరాజా! నీయభిప్రాయమేమి ?

మాన—ఔను, (ప్రక్కకుమరలి) ఎవడురా అక్కడ.

భటు—(ప్రవేశించుచు) ప్రభూ! ఏమిసెలవు?

మాన—ఈయానందుఁ డేమియాజ్ఞ యిచ్చునో విని అట్లుచేయుము.

భటు—చిత్తము.

మాన—(ఆనందునిజూచి) మిత్రమా! ఇఁకవీనికి భావికార క్రమమును బోధింపుము.

ఆనం—అలాగే. (భటునితో) ఓరీ! నీవు శీఘ్రముగ నగరము ప్రవేశించి మంత్రితో నేఁడే యువరాజుగారు,నూతన వధూపాణిగ్రహణమును,-మహీపాలక పట్టాభిషేకమును పొందనిశ్చయించిరనియు, నందుకై తగు యత్నములు సిద్ధము గావింపమనియుఁ జెప్పుచు నీవెనువెంటనే యామంత్రిశేఖరుం డిట కేతెంచుటకు యువరాజాజ్ఞ యని తెల్పుము. పొమ్ము.

భటు—చిత్తము. (అనుచు నిష్క్రమించును)

మాన—రాజేంద్రా! ఇఁక మన మాసౌధాగ్రమున కేఁగుదము రండు, ఆనందా రమ్ము ! (అందఱును నిష్క్రమింప నుండఁగా నవనికజారును) ఇది-ప్రథమాంకము.

సతీ శృంగారవతి

ద్వితీయాంకము

ప్రదేశము - ఉద్యానవనము.

(మదనమాలినియు, నొడినిండఁ బద్మములు నిడుకొని చెలియుఁ
బ్రవేశము.)

మదనమాలిని — చెలీ!

ఉ. ఆసుమజాలమంతయు మ ॥ హాచతురత్వముతో ముదంబుతో
భాసురలీల హారముల ॥ వైళముకూర్చఁగ నిశ్చయించితిన్
బాసటగాను నీవుఁగడు ॥ వైళము యెట్లివియందఁ జేసెదో!
రాసవిలాసమెల్లఁ బ్రియ ॥ లంగనఁ గావలె రమ్ము చూచెదన్.

(అనుచు నొక వేదికపై నాసీనయగును.)

చెలి — అట్లే కానిమ్ము, (అనుచుఁ దాను నాసీనయై) ఊఁ! ఇదుగో!

(అనుచు నొ పద్మమిడును)

మదమాలిని — (ఆపద్మసుమమందుకొని)

మ. చెలియా! చూడవె! యీసరోజసుమమే ॥ చెల్వొందెనో? యోసినా
చెలియా! చూడవె ఘుంఘుమించు నెపుడున్ ॥ జేతోముదంబిచ్చు నీ
జలజంబందలి వాసనెంతయొ! యివే ॥ చాతుర్యమున్ జూపుచున్
లలిహారంబానఁ గూర్చితే నిమదియే ॥ లాగుండు నూహింపఁగన్?

చెలి —

మ. ఒడలేసర్వముఁ బారవశ్యతను బెం ॥ పొందన్మదిన్ జూడనే
వడినుండఁ జుంచుఁ దలంచితో సఖియ! నీ ॥ ప్రాణేశుఁడెవ్వోళ ని

య్యెడ కేతెంచునో ! యప్పై దీని మహిమం • బెల్లన్గనన్గల్చుచో
మెడం గో నీవాకహారము౦చుకొని యా • మీద నృతిజ్జేరుమా!

మదనమాలిని—(సిగ్గున జెదవిగొఱుకుకొనుచుం బెడ మొగము బెట్టును)

చెలి—దేనికమ్మా సిగ్గుపడుచున్నావు?

మదనమాలిని—నాకు సత్వరముగాఁ బుష్పములందించుచుండుము.

చెలి—అలాగే ! ఇదుగో ! (అందించుచుండును.)

మదనమాలి—(హారముం గూర్చుచుండును.)

మాన—(ప్రవేశించుచు నాశ్చర్యముగ నలో)

శా. ఔరా యీవనమేపు వింతెలువై • యాశ్చర్య మనూర్చెడిన్
ఆరే ! నావనమిద్దికాదో ? అదో! నా • దారాహంబు తా
నీరేజంబుల నాడుచున్నది కనన్ • నిక్కంబుగా నద్దియున్
యీరామంబును నాదె నిశ్చయముగా • నిట్లుండ నేహేతువో ?

(దిక్కులు పరికించుచు మదనమాలినిఁ జూచి సంతసముగ)

శా. ఓహో కారణమిద్దియా? భళి! యిదే • మోయంచు దోచించితిన్
ఆహా! యిప్పుడు బోధయయ్యెనిదియే • యారామమందుండునో!
ఆహా! అచ్చోటు సర్వముని గులనూ • త్నాలంకృతంబై నయ
ట్లాహాహాయనిపించి హాయి డదే! • యాశ్చర్యమిం కేటికిన్.

(మఱల మదనమాలినిఁజూచి ఆహా ! యేమీదీనిసొరు! పట్టభిషేకాది కార్యక్రమానువర్తినై బంధుమిత్రాదియావజ్జనంబుల సత్కరించి యెవరిని వాసంబులకు వారల నంపువఱకు నిప్పటికి దాదాపుమాస పరిమితదినంబులు కావచ్చినను దీనిపాణిగ్రహణ మాచరించియు నీ సౌందర్యారియే కాంతపుటొయ్యా రమనుభవించునదను దు ట ప చుండె. కానిమ్ము.

గీ. ఈమదనమాలినీదేవి • యెట్టులిపుడు
హావభావవిలాసచే • ష్టామలొప్పి
యుండునో ! ముగ్ధయో! ప్రౌఢ • యో! మఱింక
దీనియే కాంత మేని ౯ • దేజరిలునో!

(ఆచాటున డాగిసావధానముగనన్నియు నరసెదఁగాక. అను ప్రక్రమించును.)

మదనమాలిని—(మొగమున విచారభావమును సూచించుచుఁ బుష్పము
లు కూర్చుచుండును)

చెలి—(మదనమాలిని యాచరణఁ బరిశీలించుచు) అమ్మా!

ఉ. నీకిటసర్వభంగులను • నెంత నోసుఖమబ్బుచుండఁ జే
కాకునుగొను యొక్కడను • లేదు ! కారణమేమి ! నీమనో
లోకవిలాలాసకుఁడు • ఉపము నెందుననైనఁ గూర్చునో !
శేకమదానుచర్యతకు • లీలతొలంగునో చెప్పుమమ్మరో ?

మదనమాలిని—(మిన్నక నశ్లోయుండును)

చెలి—ఏమి! చెప్పవుకదూ? నీ విచార మెంతరహస్యమైనదైనను నాకుఁ
గాఁకయింకెరికి చెప్పకుందువు? నాకును జెప్పకున్నపోనీ. నీవు
విచారమునమాత్రము నుండకుము. ఇదియే నాప్రార్థన.

మదనమాలిని—ఓసి! పిచ్చిదానా! విచారము వచ్చినప్పుడు విచారిం
చకఁ దప్పునా?

గీ. కపటనాటక కవియైన • కమలభవుఁడు
స్వకజగన్నాటక గ్రంథ • భాగమందు
నెట్టిరస మెప్డుపోషించు • నట్టు నటక
జనులమానస మనుభవిం • చంగవలదె?

చెలి—ఔను కాని యిట్టి విచారమునకు హేతువు దేనికై సంఘటించెనో
తెలియకనే యడుగుచుంటి. దేనికో చెప్పఁదగదా?

మదనమాలిని—మఱల దేనికందువేమి?

ఉ. ఎన్నివిధాల నాకిచట • నెంతగనో సుఖ మబ్బుచుండినన్
వన్నెల చిల్కపంజరముఁ • బాసయప్పటి దాని హృద్గతిన్
జెన్నగుచుండి నామనసు • ద్యముదుంగునదేమొ చెప్పకే
యున్న ఫలంబదేమి! విను • మున్నవిచారమునంత చెప్పెదన్.

చెలి—సరే చెప్పుము.

మదనమాలిని—వినుము.

సీ. నిద్దపుంబ్రేమతో • ముద్దుముచ్చటలుగాఁ
చినతల్లిదం • డ్రులనుపీడి

స్ఫుటమైనభక్తితో • సుస్మితప్రదముగా
సేవలొనర్చిన • చెలులవీడి
శుభ్రంపుస్వరముతో • సుఖదాయకంబుగాఁ
బలుకులాడిన చిలు • కలనువీడి
సొంపైనగాలితో • సుఖదాయకంబుగాఁ
దనిపినయుద్యాన • వనులవీడి
గీ॥ యుంటివనెడుచింత • నొందకుండిన మదిఁ
దోడఁబుట్టుదాది • తోడుగాను
సంచరించుచెల్లి • స్మరణకేతెంచఁగా
నెట్టివేళఁగల్గు • నిట్టిచింత॥

చెలి—అమ్మా! సకలవిద్యా పారంగతురాలవును వదంపడి యిప్పుడు మహారాజ్ఞివి నగు నీ వ్విడిదితగునా?

ఉ॥ ఎప్పటికో పతిం గవయు • నెప్పటికో పతిముద్దుఁగొందు టిం
కెప్పటికో కౌఁగిలి నెజ్జవయి • కెక్కుచు మారసమోరు రూపునిం
జప్పునఁ గౌఁగిలించెదని • చాలఁగ గ్రుక్కిలు మ్రింగి మ్రింగి నీ
విప్పటికన్ని యుం గనుచు • నిట్టులచింతిలఁ బాడియౌనొకో?

మదనమాలిని—ఓసి నీవు వట్టిపిచ్చిదేలవుసుమా!

చెలి—ఎందుచే!

మదనమాలిని—కూడనున్న విచారము కూడదనినమానునా?

చెలి—ఎంతనంగనాచివమా!

మదనమాలిని—ఎందుచే

చెలి—అట్టులుండువిచార మప్పుడేలయుండదు?

మదనమాలిని—ఎప్పుడు?

చెలి—అప్పుడే

మదనమాలిని—అనఁగా?

చెలి—దానిఁ గనఁగా

మదనమాలిని—దేని?

చెలి—జేనికయ్యా

మదనమాలిని—(సిగ్గునఁ బెదవిగొఱుకుకొనుచుఁ బెదమొగముఁ బెట్టును

చెలి—(చిఱునగవున) అప్పుడే మీయిర్వురకు [illegible]
చేసితివి ఎంతనిపుణవమ్మా?

మదనమాలిని—ఎవరిర్వురకు?

చెలి—కాదు. మనయిర్వురకు.

మదనమాలిని—(చిఱునగవున) పాపము నీకెంతబుద్ధిగాముద్దో! నీకే యలంకరించెదఁ బట్టుము.

(అనుచు నొకహారముబట్టుకొని లేఁచును)

చెలి—(అపవారించి) రా ! నేనేదో అట్టంటినేకాని నీవునాకేల యలంకరింపవలయు?

ఉ॥ ఎవనిమనఃప్రదేశమున • యెల్లెడల న్జరియించుచుందువో
యెవని సమీపమున్గనిన • యెంతయు సిగుచుజెందుచుందువో
యెవని కవుంగిలన్గలయ • నెన్నఁగరాని ఖాబ్ధిమున్గెదో
యెవని పదేపదేమదిని • యెంచెదో వానికల కరింపుమా!

అంతియెగాని యాబాల్యస్నేహధర్మమున నీవు నాకలంకరింపవలె నను వేడుకచెలిమాత్రనై నీచకులజాతనగు నేను మహారాజ్ఞివగు నీచే లంకరింపఁబఁడదగుదునా! నాకైనను జ్ఞానముండవలెను.

మదనమాలిని— ఐనచో నే నజ్ఞానవర్తన మొనరించితిననియా నీయభిప్రాయము?

చెలి—నే నామాటనలేదు.

మదనమాలిని—(కించిత్కోపమున లేచుచు ఛీ నీమొగముజూడరాదు. పొమ్మావలకుంబొమ్ము.

ఉ॥ చిన్నటనాటనుండి మము • బెంచిన,దాదియె నిన్నుకన్నదై
యున్నకతంబునో! మఱిమ • ఱొంకుకతంబునో! నిన్నుగూడమా
కన్నలుమమ్ముఁజేర్చితగు • గారముమీరగ సర్వవిద్యలన్
జెన్నగునట్లుచేసెనని • చెద్దముఁదప్పిన చేష్టనొప్పెదే?

చెలి—రాజ్ఞీ! నిష్కారణముగానన్నుగోపించుచుంటివేగాని నేనెట్టిచెద్దముదప్పినచేష్టనొప్పితి.

మదనమాలిని—ఏమియులేదు. పాపము చాలబుద్ధిమంతురాలవు.

చెలి—కాక నేఁజేసిననేరమేమి?

మదనమాలిని—ఏమో నీకు తెలియకున్నదా? నీవేమో యపేక్షించితివను నభిప్రాయమున నీయపేక్షఁ దీర్చుటకు నీపుష్పహారము నీకలంక రింపరాఁగా, దీనినిరసించుటయేగాక పైన నన్నాక్షేపించెదవా? నన్నాక్షేపించునంతదానవా నీవు? పాపము, నిన్ననినలాభమేమి?

గీ॥ చవిటినేలనుజల్లు వ • ర్షంబెకురియఁ
బలువిధంబులఁ గాల్వలై • పాఱువిధము
నీచకుల జాతులకు విద్య • నెగడనేని
మన్ను మిన్నులనంటక మధ్యనుండ్రు.

చెలి—(మహావినయముగ) అమ్మా!

మదనమాలిని— (కోపముగ) ఏమిబోమ్మా!

చెలి—నన్నిట్టిచిన్నచూపున జూచుటకూడదు.

మదనమాలిని—కూడకున్న నీయబ్బకుచెప్పుకొనుము పొమ్ము.

చెలి—నీవెప్పుడునాకమ్మవైతివో నీవిభుడప్పుడే నాకబ్బయాయెను. వెళ్ళి చెప్పుకోమనెదవా?

మదనమాలిని—ఏమివిషయమున్నదని యెట్లుసాహసించి దరికిఁజేరి నన్నేమి చేసెదవో చేయుము పొమ్ము. ట్టిమాటలనే, నాకు చీకాకు గల్గుచున్నది. పొమ్ము. నీయబ్బ శీఘ్రము చెప్పుకొనుము పొమ్ము.

చెలి—(ప్రక్కనొకవైపునకు దృష్టిమఱల్చి) తనలో వారెవరు? ఓహో! దీనియేకాంతమునకు గాఁబోలుఁ బ్రభువు తారట్లాడుచున్నాఁడు! నిష్కారణారుణలోచని యగుచున్నదని భ్రమపడి ఁగాని, యిదియునిందుకే నన్ను కోపించుటకావచ్చు. లేకున్న యెంతకాలమునుండియో యొకరిని యొకమాట యనుటన నెట్టిదోయెఱుంగనేరని యీ సకలవిద్యాపారంగతురాలగు వయోముగ్ధ ఆబాల్యమునుండియుఁ దోడునీడగానుండు నన్నిట్లు తూలనాడగల్గునా? ఇదియంతయు నవయౌవనంపు బిరుగల్గిన వయోముగ్ధత ప్రభావము. ఈప్రభావమంతయు గాఢమగుఁబ్రియాలింగనాదుల గాని యుపశమించదు. (మదనమాలినిజూచి [కా

శముగ) నేనిదేపోవుచున్నాను సుమా? జాగ్రత !

(అనుచు నిష్క్రమించును

మదనమాలిని—(మెల్లగా) పోలే ? (అనుచు వాముల బుష్పములు సరి చేయుచుండును)

మాన—(మదనమాలిని వెనుక మెల్లఁగఁ బ్రవేశించి తనలో) పాపమా చెలికత్తె యెంతగాఁ దనకనువర్తనమగు మాటల నుడుచుండి నను లేనికోపమువహించి యీమదనమాలిని దానిని నిష్కారణముగఁ ద్రోసిపుచ్చినది. ఔను.

మ॥ ఎటులైన న్మనసిచ్చియున్నయపుడే • దేశీ ప్రశంసించినన్
గటువై తోఁచదు తిట్టిన న్మధుర మా • కాలస్థితిన్బట్టియ
ప్పటిదేశామనసియ జంకుఁ గలద్దై • భాసిల్లుచోనవ్వు డ
ప్పటికన్నద్దనయిష్ట—నుడినఁ గో • పంబే వహింపంబడున్॥

మఱియు నిట్టికోప మీయువిద కొకయలంకారముగనేయున్నది. పదంపడి యిట్టిముగుదుల కిది స్వభావసిద్ధముగూడను నగును.

గీ॥ పాపయుగమున సర్వసా • మాన్యముగను
నీతిబోధకు వృత్తి దు • ర్నీతియెంతొ
రమణుఁదొలిసంగమోత్సాహ • సమయమందు
బాలికాయనురక్తి గో • పంబుకింత॥

(అనుచు మెల్లఁగదాని ప్రక్క నుపవిష్టుఁడగును)

మదనమాలిని—(తటా పాటున లేచి యావలకుఁ బోవుచుండును)

మాన—(తనలో సుస్మితముగ) ఆహా! యీ బెదఱిపోవుటయందు నందమున్నదే!

మదనమాలిని—(కొంచెమీవలకువచ్చిమానపాలునివక్రదృష్టినిజూచుచు) ఆహా ! యీ నామనోహరుండెంత హావయులు గలవాఁడు ?

చ॥ రమణఁజెలంగు నింత యను • రాగము, నింతటిఠీవి, యింతయం
దము, నమరేంద్రుకైన మఱిఁ • దమ్ములవైరికినైనయున్నె! యీ
సునశరసాయకుండె కదు • సొంపుగనింపొనఁగూర్పనాడు పు
ణ్యమున ధరన్ జనించి యిపు • డర్మిలి నాపతియౌచువచ్చెడిన్.

లేకున్న యింతటిసో రేరికిగలుఁగు ? (అనుచు మజిల నోరగా నాతని జూచుచుండును)

మాన—(తనలో) ఔరా ! ఏమీ దీనిసౌందర్యము !

సీ॥ సోము గీమనరాదు • సొగసైనయీమోము
గళలవృద్ధిందు, న • తయ్యెమెపుడు
మరుశరంబనరాదు • మరులెచ్చునీచూడ్కి-
శాంతత్వమిందు, న • తయ్యెమెపుడు
దొండపండనరాదు • తోరంపుటీమోవి
చవియెంతొ యిందు, న • తయ్యెమెపుడు
సుమగంధియనరాదు • రమణించునీమేను
స్వనుగంధమిందు, న • తయ్యెమెపుడు
గీ॥ నెంతయని దీనిపొంత, ని • తాంతమగుచు
నొందుసౌందర్యవయవా • ద్యందమెల్ల
వ నముసేయనలవియా ! • వనితలందు
నధి శృంగారవతియన • నంతెచాలు॥

(అనుచు మజిలదానిని నిరీక్షించుచుండును.)

మదనమాలిని—(జనాంతికముగాఁ దనలో) ఈనవమన ధాకారుఁడగు నామనోహారునిరొుఁజేరుటకు నామనసెంత వేగి వడుచున్నదో, అంతగా నీతని ౘర్శకలుగుమాత్రముసే యేలొకో యొడలు పులకాంకితమగుచున్నది. ఏమిచేయుదు ?

సీ॥ పతిదృష్టిపథమునఁ • బడునంత దత్పద
యుగళిమ్రొక్కఁగనైన • యొక్కబుద్ధిఁ
దటిఁజేరునంతఁ ద • త్పదపదంబులమ్రాలు
నుతిసేక్తమెల్లఁ బో • నొక్కసిగ్గు
చేతులారఁగఁ బతి • సేవనెప్పుడుఁజేయు
చుండంగవలెనను • నొక్కబుద్ధిఁ
జెలులు దాసీజనం • బులు హేళనముఁజేయ
నుందురేమోయను • నొక్కసిగ్గు

గీ॥ నొక్కవైపున సతులధ • రోన్మత్తబుద్ధి
నొక్కవైపునఁ గడుబాల్య • మొప్పుసిగ్గు
ద్వివిధమై యేమియును నాకు, • తెలియకుండు
నిపుడె చెలిపోయె, నాకృత్య • మే మొయిపుడు.

మాన—(తనలో) ఇక్లెయెంతగాఁజూచుచుండినను దనివి యెప్పటి కగు ?
ఇదిసిగ్గిలి కాఁబోలు! నాయొద్దకు చేర సాహసింపకున్నది. కానిమ్ము!
నేనే నాసరకు చేర్చుకొనెద. ఇందుఁ దప్పేమున్నది? (లేచి సమీ
పించుచుఁ (బకాశముగా) ఓసి ! రమణీ !

గీ॥ వయసునకుచూడఁ గడు జిన్న • వయిననేమి !
సకలశృంగారకావ్య ర•సంబు నెల్ల
గ్రోలియుంటివి సిగ్గేల • బాలలీల
యన్యులెవరుండిరిటఁ జూడు • మంబుజాక్షి.

(అనుచు దానిగడ్డముఁ బట్టఁబోవును)

మదనమాలిని—(పెడ మొగమునఁ గొంచెము ప్రక్కకు దొలఁగఁగా)

మాన—(దాని బుజముపై చేయివైచి) ఓసీ !

ఉ॥ ఆదెసఁజూడు మెంతకడు • నందముమీరెడు మల్లెలున్నవో !
యీదెసఁజూడు మెట్లు వన • జేతరభూమిరుహంబులున్నవో !
యేదెసఁగాంచిన న్మనసు • కెంతయొ హర్షముగూర్చు నూవె,నీ !
కేదెసయిష్టమో యచట • కేఁ గొనిపోయెద రమ్ము ముద్దియా !

(అనుచు దానిఁ గొంచెముదూరముగఁ గొంపోయి దానిముఖము నిరీ
క్షించుచుఁ దనలో) దీని నెట్లైనను బల్కరించుకొనవలెను. (ప్రకాశ
ముగా) తన్వీ !

ఉ॥ ఈవును బాల్యమూడియును • నెంతయొ నేర్పరివంచు నేను ము
న్నే వినియుంటి నైన నిట • నేనొనఁగూర్చిన యీవనంపు సొం
పీవొనగూర్చినట్టి భవ • దీయ జని లి, నావనంపు సొం
పేవిధినుండు ? భేదమది? • యేది చమత్కృతి నొప్పు ? చెప్పవే.

(కొంచెము నిదానించి) ఏమి ! పిచ్చిదానా ? (అనుచుదాని
గడముఁబ)

ఉ॥ దేనికిఁ జెప్పవేమి? మది • దేనికి సంశయమొందెదీవు! నా
దానవు కావొకో! మతిఁక • దాచకు నీయభిలాషమెద్దియో
దాని వచించి తత ‌_ముఁ • దార్కొను మిటుల ము గాఁ బతిఁ
వైనికుఁ జేయఁగా దగదు • తప్పుసుమా స వైనసీకునూ॥

(దానిచేయిఁబట్టుకొని) రమ్మా! మనమిరు మావేదికపై నేకాం
తముగా గూర్చుందము రమ్మా. (అనుచు నా వేదికసమీపమునకు జేర్చి)
నీవిటఁగూర్చుండుము. (కూర్చుండబెట్టి యెదుటనున్న హారములను
చేతనెత్తిపట్టుకుని సుస్మితముగ) హారముఁ కూర్పుచమత్కృతినీదేనా?

మదనమాలిని—(శిరమువంచి చిరునగవున మెల్లగా) ఔను.

మాన—(సంతసముగ) ఆహా! ఇవెంతయందముగ నున్నవి? (దానిబుజము
పై చేయివైచి తనతలయొగ్గి) ఇదుగో! నీవు మదనమాలినివా!
కుసుమమాలినివా?

మదనమాలిని— చిరునగవుతోఁ బెడమొగముఁబె మిన్నకుండును

మాన—చెప్పకున్నవేసి! ఈరెండవరెవరికి?

మదనమాలిని—రెండును దమకే.

మాన—రెండును నాకే?

మదనమాలిని—ఔను.

మాన—కాదు, ఇవి మనయిర్వురకును జెరియొకటి. అగునా?

మదనమాలిని—(చిరునగవున మిన్నకుండును)

మాన—అంతే నీభావము. ఇదుగో! దీనినే నలంకరించుకొనుచున్నాను.
(అనుచునట్లుచేయఁబోగా)

మదనమాలిని—(చప్పునలేచి) నే నలంకరించదనిటిండు.

మాన—అట్లే కానిమ్ము. ఇదిగో! (అనుచు నొకటియ్యఁబోగా)

మదనమాలిని—(రెండును బట్టుకొనును)

మాన—రెండును దేనికి?

మదనమాలిని—పనియున్నది.

మాన—సరే (అనుచు రెంటినివదలును)

మదనమాలిని—(రెండు నాతనిమెడలోవేసి కూర్చొనును)

మాన—(తనమెడలోని దొక్కటిదీసి దానిమెడలోవైచి దాని ప్రక్క నుపవిష్టుండై దానిఁజూచుచు) ఆహా యిప్పుడింకను నెంతరాయు శేయకము న నుంటివి!

చం॥ కలువలుఁదమి మొగ్గలును • గల్గుసరోవరమందు హంసముం
బలె సిరిదాల్పు సృతపు • వక్షమునందలి కౌస్తుభంబలెన్
దలఁప వికాసితంబయిన • తామరపుష్పములోని కేసరం
బులవలె నెంతొయుందమిట • బొల్పయె నీయెడ నీవు జూడుమా.

మదనమాలిని—తనమెడలోనిహారమును జేతఁబట్టుకొని చూచుకొనుచు (మెల్లఁగ)మీాకు నిజముగ నాయీాకూర్పంతయుందముగనున్నదా?

మాన—(ఆలకించుట నభినయించి) యేమనుచుంటివి?

మదనమాలిని—(చిరునగవుసఁ బెదవిఁ గొరుకుకొనుచుఁ బెడమొగముఁ బెట్టును)

మాన—(దానిఁజూచితనలో) అంతలో దీనికిసిగ్గు, మఱలఁబల్కరించు కొనెద; (ప్రకాశముగ) ఏమీా! నీవనునది?

మదనమాలిని—(ఆతనివైపుఁజూచి మఱలనట్లే చిఱునగవుసఁ బెవిఁ గొఱుకుకొనుచుఁ బెడమొగముఁ బెట్టును)

మాన—(దానివీపుఁ జఱచుచు దాని గడ్డముఁ బట్టుకొని) మనోహారి! నీనుడునుడువులు నాకువినపడకనిన్నిట్లువ జేవ దేప్రశ్నించుటకాదు.

ఉ. క్షీరములుండి చక్కెరకు • చెంత నొకానొక గవ్వమైన తే
కారయువాని చందమున • యందముమీారిన నీదు సంగమం
బారయఁ గల్గినన్ హృదిని • హాయినిఁగూర్చెడు నీమృదుస్వనం
బారయుచుంటి నామనను • కట్టికొరంతిఁక తీర్ప వేడెదన్.

కనుక చెపుము! ఇందాక నీవేమంటివో యిప్పుడనలే మఱచితి. భిడియపడక చెప్పుము. (దానిముంగురులు సర్దుచు) ఊఁ చెప్పుము. (దానిశిరమును గడ్డముఁబట్టి) చెప్పవేమి?

మదనమాలిని—(గారాబముఁగ) ఏమి చెప్పమనెదరు?

ఉ॥ సిగ్గగుచున్నదేమియును • జెప్పఁగఁజాలను దేనికోసమో
యగ్గలమౌచు నాహృదయ • మందున యేదొ జనించుచుండె నా

యగ్గలమిందుకై చనున • టంచును సైతముఁ జెప్పరాని దై
సిగ్గుకుమూలమై చెలఁగుఁ • జెంతకుమీరిటు వచ్చువెంటనే.

మాన—(తనలో) ఆహా! యేమీ దీని నర్మగర్భోక్తి! ఇది ముగ్ధయా? ప్రౌఢయా? ఔను. ఇది వయోమాత్రముగ్ధయగు విద్యాప్రౌఢ. మఱియుఁ బ్రియసంగమోత్సిక్త సంరంభయగు నవయౌవనారంభ. ఎదుటి దిశఁజూచి నిగుడ్చి) ఆవచ్చునదెవ్వరు? ఓహో! అది నీవేడుక చెలికత్తియే, ఆపూఁబొదలచాటునుండి వచ్చుచున్నది. పూలపాన్పమో యమర్చివచ్చుచుండును. (మదనమాలిని జూచి ప్రకాశముగా) ప్రేయసీ! నీవు నిజముగా సిద్ధసంకల్పవు సుమా! నద సాఫల్యఫలసంఘటనాసంకల్పవన నీకుగాక మఱొకరికి జెల్లదు. అదిగో నీచెలివచ్చుచున్నది. దేనికివచ్చుచున్నదో గ్రహింతుము. (నేపథ్యంబున)

చెలి, రాజీ! (అనిపిలచును.)

మదనమాల—అదిగో! నాచెలి దేనికో పిల్చుచున్నది. సెలవిండు.

మాన—పొమ్ము.

మదనమాల—(నిష్క్రమించును)

చెలి—(ప్రవేశించి వినయముగ) ప్రభూ! రాజ్ఞి పిల్చుచున్నది.

మాన—(చిఱునగవున) ఎచ్చటనుండి?

చెలి—(చిఱునగవున) నాతోరండు.

మాన—సరేపద. (నిష్క్రమించుచుండఁగా నవనికజారును.)

ప్రదేశము-ఏకాంతలము.

మాన—(ప్రవేశించుచు)

చం॥ వయసనునట్టిదే పరమ • వస్తువు దానినిమించు వస్తువే
దియుగు గనంగ లేమనుచు • దిట్టతనంబునఁ జెప్పుమూరులన్
దయఁగననౌనె! యావయసు • దాపురమేయగునంత ష్టమే
దియఁగననౌనె! యెవ్వరిని • దీనులఁ జేయదె! కామవశ్యయై॥

చెలి—(ఒకవైపునఁ బోవుచుండును)

మాన—(దానిఁజూచి) ఎవరాపోవునది?

చెలి—(చేతులు జోడించుకొని వినయముగ) ప్రభూ! ఏమిసెలవు?

మాన—మీరాజ్ఞిపుడేమి చేయుచున్నది ?

చెలి—పురాణకాలక్షేపముఁ జేయఁబోవుచున్నది.

మాన—(ఆశ్చర్యముగ) ఎట్లు ! పురాణకాలక్షేపమా ?

చెలి—మీరులేనప్పు డెప్పుడేదో యిట్టికాలక్షేపమే చేయుచుండును.

మాన—ఈరోజు నెట్టికాలక్షేపము జరుఁగబోవుచున్నది.

చెలి—శ్రీ మద్రామాయణ మహాపురాణ కాలక్షేపము.

మాన—అట్లనా ?

చెలి—తమరు సైతము దయసేసిన బాగుండునని కుతూహలపడుచున్నాను. పిదప మీదయ. ఇకఁ నాకు సెలవిండు.

మాన—సరే పొమ్ము.

చెలి—(చిత్తము. నిష్క్రమించును)

మాన—(తనలో) నేనులేని సమయం బెప్పుడును నారాజ్ఞి వృధాకాలక్షేపము నొనర్పక పురాణకాలక్షేపముఁ జేయుచుండునా ? మంచిది. నాజన్మలో నాకు నిన్నటిదిన ముదా నంబున నారాజ్ఞి నాకొనగూర్చిన తనముగ్ధ శృంగారమే వర్ణనాతీతంబగు నానంద మొందించినది. ఇఁక నీ పురాణకాలక్షేపమున నెంత యమందానంద మొనఁగూడునో కందునుగాక అహా యేమి నాభాగ్యము !

ఉ॥ ఎందఱు లేఱు భూవరులిఁ • కెందఱు లేరు మహావిదు ల్భువిన్
సుందరు లెందఱుండరొకొ ! • చూడ మువారినియెల్ల ! యిప్పుడీ
చందముగాను సర్వవిధ • శాస్త్రపరిజ్ఞతఁగల్గి యెంతయో
యందము మీఱు నాగృహిణి • యట్టిది యేరికిలభ్యమయ్యెనే.

ఏమంటి ! ఛీఛీ ! యెంత మందమతి నగుచుంటి .

ఉ॥ అందమదేల స్త్రీలకిల • నారయ ! విద యమాత్రమేల ! యా
యందము విద యున్నిటుల • యందుర - నెలు వొందుఁగాక! యా
నందముఁ గూర్చఁజాలునొకొ • నాథులకెల్ల యవన్నిచూడఁగాఁ
జందముగాదు మానసము • సత్యసతీత ఁ జెంద కిమ్మహిన్.

ఉ॥ ఆ యెడ న్మదీయహృది • యందున యేదొకపై విలాసముం
బట్టి మహాద్భుతంబుగను • బామరువోలెను భొంగుచుంటినే

నెట్టిఘనుండ ! నాగృహిణి • యెట్టిదొ ! దానిసతీత్వమెట్టిదో !
గట్టిగ నారయన్వలెబె ! • కాంతలహృద్గతి నమ్మవచ్చునే —
న ` కమా ` ము చేయునదేము ` ది?

గీ॥ పరతీ చేష్ట నెప్పుడే • భంగినైన
నెట్టివాఁడైనను గ్రహియింప • గట్టిఁడౌను
సీయమందు నామాత్రంబు • విధముఁదెలియ
శక్యమే ! శక్యమైనచో • జగతిమనునె .

కాని యెటులైనను దీనిగుణమును బరీక్షించియే తీరవలె.

సీ॥ దేహమా మేలిమిం • దేలినబంగారు
వన్నెమీఱుచుఁగను • పండువయెడు
నవయువ సౌందర్య • మా కోమలంబునై
చక్కనై హృదిసంత • సంబునిడుఁ
జూడ్కియా వక్రమై • సూనశరోపమై
సన్యాసికైన హృ • త్సంగమిడెడుఁ
గంఠస్వరంబ దు • ష్కృతినపాషాణంబు
నకునైన మిక్కి • లానందమిడెడు
గీ॥ వైదుషీత్వంబ విబుధుల • ప్రతిభఁగనెడు
నిట్టి సర్వశుభాఁగ సం•ఘట్టమయెడు
నట్టి మదనమాలినిహృది • యమలమగుచు
నుండకుండిన లోపంబు • నిండుకాదె !

భటు—(ప్రవేశించి) ప్రభూ ! ఆనందశర్మగారు మీ దర్శనమునకు వేచియున్నారు.

మాన—(భటునిఁజూచి సంతసముగ) ఓహో ! సత్వరములోనఁ బ్రవేశ పెట్టుము .

భటు—చిత్తము. (నిష్క్రమించును)

మాన—(సంతసముగఁదనలో) ఆహా ! ఈయానందుని నామోచ్చారణ స్మరణశ్రవణాదులమాత్రముననే నాహృదయమెప్పుడు నతా ంద మయమగుచుండును. ఔరా !

గీ॥ యౌవనారంభ దశయందు • నైనయువిద
యందు సఖ్య త్వమెట్టిదో • యాదినుండి
యైన యా లవ్యమిత్రత్వ • మస్థిమెపుడు
మఱువరానిదెయగుఁ జెల్మి • మహిమయేమొ!

అదిగో! ఆనందుఁడు వచ్చుచున్నాఁడు. ఈతఁడు నాప్రాణసముఁడు. ఆమదనమాలిని నాప్రాణసమ. ఈతఁ డధిక వేదాంతి. యది యధిక విద్యావతి. ఈతని నిశ్చలత్వమెట్టిదో! దాని సతీత్వమెట్టిదో! ఈతఁడును సుందరాకారుఁడును సకలకళానిధి. అదియును సకల శృంగారవతి, చాతుర్యసీమ. ఈతఁడును యౌవనుఁడు, నదియు యౌవని. నేనో ఈ యిర్వురకును సర్వసముఁడ. ఆహా! నేనొక సూత్రధారుఁడనై వీరిర్వుర నొకచోఁ జేర్చి యొక పరీక్షానాటకము గల్పింతునా?

ఆనం—(ప్రవేశించుచు) మిత్రమా!

మాన—(త్రుళ్లిపాటున నానందునిజూచి ఓహో! ఆనందా! మంచి సమయమునకే వచ్చితివోయి!

ఆనం—(ఆశ్చర్యముగ) ఏమది?

మాన—ఇప్పు డంతఃపురమునఁ బురాణ కాలక్షేపము జరుగుచున్నదట.

ఆనం—ఆపురాణమేమి? ఆజరుపువారెవరు?

మాన—పురాణము రాక శ్రీమద్రామాయణ మహాపురాణము, జరుపునదియు రాయి. విందమురమ్ము.

(అనుచు నాతని చేయిఁ బట్టుకొనును)

ఆనం—అంతఃపురమునకు నేను దేనికి?

మాన—రావోయి! (అనుచు గుంజుకొనిపోవుచుండును.)

అంతలో నవనికజారును)

మఱల నవనిక లేవగా, మదనమాలినీ అంతఃపురము.

(రామాయణము ముందుంచుకొని మదనమాలినియు, వినుటనభిన యించుచుఁ జెలికత్తెయు రంగముననుందురు)

శ్లో॥ త్వత్సమీపే తాంరామ! కోవామాంధర్ష యేద్వనె
ఫలమూలాఽదిం యద్యత్త వభుక్త్వావశేషితం

తదేవామృతతుల్యంమే తేనతుష్టా రమామ్యహం
త్వయా సహచరంతా మి కుశాః కాశాశ్చకంటకాః॥

మదనమాలిని— (ఇట్లు చదువుచుండును)

(ఈపై శ్లోకముఁ జదువుమధ్యలో మానపాలానందులు ప్రవేశించి
వినుటనభినయించి నిలుచుండియుందురు)

మదనమాలిని—(వారినిజూచి గ్రంథమునుమూయుచు లేచును)
చెలియు వారినిజూచి లేచును)

మాన—(మదనమాలనితో) ఆఁ ఆఁ (గ్రంథమునుమాత్రము మూయకుము. (ఆనందునితో) రావోయి! (అనుచు నాతనిఁబట్టుకొని యచ్చటి శయ్యాదాపునఁ నాతనిఁజే \ తానందు నుపవిష్టుఁడగును)

ఆనం—(బెదరు నభినయించుచుండును)

మాన— ఆనందునిజూచి) దేని కనుమానించుచున్నావు! ఇటుఁగూర్చుండుము (అనుచు స్వయముగా నాతనిశయ పై గూ ండఁబెట్టును)

మదనమాలిని—చెలి- (గుసగుస లాడుకొనుచు దురు)

మాన —(వారిద్వరిచర్యగాంచి వారలతో ఏమాగుసగుసలు?

మదనమాలిని—చెలి- (త్రుళ్లిపాటున మి కుందురు)

మాన— (వారలతో) ఇప్పటికికథ యెంతవరకైనది?

మదనమాలిని— (మందస్మితముసేయుచు సిగ్గుతోఁజెలినిజూచును)

మాన—చెప్పరేమి?

చెలి—(మందస్మితముతో మెల్లగ) ప్రభూ! ఒకగ్రపాతికపాలైనది.

మదనమాలిని—(అపవారించి చెలితో) పాతికపాలేమిటె! నీముఖం!

చెలి—కథా భాగముఁజెప్పుచున్నానమ్మా!

మదనమాలిని—అట్లుగాదు. కథా సందర్భముఁజెపుము.

చెలి—(మానపాలుతో) ప్రభూ! ఇప్పుడు రామునరణ్యప్రయాణఘట్టము జరుఁగుచున్నది.

మాన—(విస్మితముగ) ఓహో! ఇప్పుడు దుఃఖరససంఘటిత ఘట్టముజరుగుచున్నదా! దుఃఖరసమేమిటే! మధ్యమధ్య నేమేమిరసములు మాఱుచున్నను మొత్తముమీద రామాయణమంతయు నానందమయమే, ఏమోయి మానందా? (అనుచునాతనిజూచును)

ఆనం__(సంతసముగ) ఔను.

మాన—(మదనమాలినిజూచి) ఓఁ ఇఁక నారంభింపుము.

మదనమాలిని__(చెలితో రహస్యముగ) ఆయానందపండితునిచే నీవ్పూటఁ గాలక్షేపము జరుపునట్లుకోరుము.

మాన—(మదనమాలినిజూచి ఇంకనేమిటా యాలోచన?

చెలి—(వినయముగ ప్రభూ ఆనాడానగర బాహ్యారామమున దర్శన మొసంగిన యీయానందపండితులు మఱల మాపుణ్యవశంబున నేటికిట్లో మీవెంటనిచ్చట కేతెంచి దర్శనమియ్యఁగ రి. అందుచే వీరిచేతనే యీపూట నీసత్కథాకాలక్షేపము జరిఁ నబాగుండు నని రాజ్ఞితనయాశయమును వెలిఁబుచ్చుచున్నది. పిదప మీదయ.

మాన—(కనులుమూసుకొనితనలో) ఓఁహూ. ఇదియునొకందుకు మంచిదే, (ఆనందునిజూచి ప్రకాశముగ) ఏమానందా?

ఆనం—(తనయంగీకారమును సూచించును)

మాన—(మదనమాలినిజూచి) రా ! వీరిచే ని సత్కథాకాలక్షేపము మఱొకప్పుడు జరుఁగవచ్చును. నీవుమాత్రమిఁక నాలస్యముఁజేయక నారంభింపుము.

మదనమాలిని—(మఱల మందస్మితమగుసిగ్గుతోఁ జెలినిజూచును)

చెలి—దేనికమ్మా? సిగ్గు! తరగాఁ గానిమ్మ.

మాన—ఓహోహో! రా దేనికిసిగ్గునీకిపుడు?

శా॥ నేనో! ప్రాణధవుండనీకు మఱివీ • నిఁజూడ నీతండునా
ప్రాణ నము నీచెలేయదియు నీ • ప్రాంతంబు నింకన్యులే
రైనా పొంచొనియుందురే చెపుమ ని • న్నాక్షేపముఁజేయు కై
రాణుల్ రాణవసించుచోట భయమే • లా! మేలాహా! లాహాహా!

గీ॥ రమణనొప్పారు రామాయ • ణమును కావ్య
రమవిలాసంబు రాసంబు • రంజితంబు
నగు విధంబు నీసమ్ముఖం • బందు విను ము
దంబునుంటిమి చెపుమిక • సంబరముగ!

ఆనం—(చిఱునగవున మానపాలుతో)మిత్రమా! రాజ్ఞి కన్న మున్నే నీబోధనాపురాణ మిట్లు ప్రబలమగుచున్న యింకా రా చెప్పుట

కవకాశమేది? (మదనమాలినిజూచి అమా! ఇంక సిగ్గుంజెంద. సత్వరము బురాణముచెప్పుటకానిమ్మ! నీ)ను నీమనసున నొం. విషయ మాలోచింపుము.

ఉ॥ చిన్నతనంబునుండిఁ గడుఁ • జిత్తమునెల్ల గురు ప్రకాండమున్
దెన్నికఁజేసి కష్టముల • నెన్నొసహించి వహించు విద్య సి
గ్గన్నది వీడి బైల్పఱచు • నప్పుడకాదొకో సా కంబగుఁ
బిన్నవెనీవు విద్యలకు • మిన్నవు నీకొక నీతి (శా త్తయే!

చెలి—(మదనమాలిని బుజముపైఁజేయివైచి) అమ్మా! ఇంకను సిగ్గెందు కుఁగానిమ్మమ్మా!

మదనమాలిని—(వారించి) సిగ్గుఁగాదు ఎగ్గుఁగాదు(అనుచు దలవాల్చును)

చెలి—(తలకొయి) మఱి దేనికి

మద మాలిని—దేనికో నీకేమితెలియు!

॥ ఘన ఘనాఘనాఽకాశనం • కాశ విద్య
తందు దివ్యోచందాన ము • హాజగాన
నిగమనిగమాంగ పఠనీయ • లగుఁబురుషుల
యెడను స్త్రీవిద్య తేజోవి • హీనకాఁదె !

అందుచేత నేను జంకుచుంటిః తెలిసినదా!

ఆనం—(సంతసముగ తనలో ఆహా! ఏమీ యుపమాన్మో మేయుము! మఱియు నిదొక యెత్తిపొడుపుమాట కానిమ్ము (ప్ర అమ్మా! ఒక్కమనవి!

మదనమాలిని—(ఆనందుని జూచును)

ఆనం—

గీ॥ ప్రౌఢతనమునెంత • వఱలినఁ బువిద్య
స్త్రీల విద్యయంత • చెలువుగాదు
దివ్యమైన శ్రీల • నవ్యవిద్యత్ప్రకా
శంబు డంబునొ ము • దంబొసంగు.

అందుచే నింక నీవాసందియమును వీడుము.

మదనమాలిని—ఆజ్ఞైనచో నేనింక ధన్యురాలను.

మాన—ఊఁ! ఇంకనైనను ప్రారంభింపుము.

మదనమాలిని—చెలీ! కూర్చుండుము (చెలికూర్చుండఁగాఁ దానుఁగూ
ర్చుండి రాగమాలాపించి)

శ్లో॥ త్వత్సమీపే తాంరామ! కోవామాంధర్ష యేద్వనె
ఫలమూలాఽదికంయద్య త్వభుక్త్వాశేషితం
తదేవామృతతుల్యంమే, తేనతుష్టా రమామ్యహం,
త్వయా సహచరంత్యామికుశాః కాశాశ్చకంటకాః,
(అట్లు చదువును)

ఆనం—(ఆలకించుచు సంతసముగ శిరఃకంపముఁజేయుచుండును)

మాన—(ఆలకించుచు సంతసముగఁ దనలో) ఆహా! ఇది సంగీతసాహిత్య
ములయందతి నిపుణయనుట విశేషోక్తిగాదు.

చెలి—(మదనమాలినితో) ఇఁక దీనియర్థముఁ జెపుము!

ఆనం—(వారించుచు) ఆఁగుము! రాజ్ఞి మఱల నొకతూఱి యాశ్లోకము
ను జదివి వినిపింపుము.

మదనమాలిని—చిత్తము (మఱల)

శ్లో॥ త్వత్సమీపే తాంరామ! కోవామాంధర్ష యేద్వనె
ఫలమూలాఽది ంయద్య త్త్వభుక్త్వాశేషితం
తదేవా తతు ంమే, తేనతుష్టా రమామ హం,
త్వయా హాచ ంత్యామికుశాః కాశాశ్చకం కాః.

ఆనం—(సంతసముగ) ఆహాహా! చాలబాగున్నది. ఇంకదాని భావమును
విశదపరపుము.

మాన—(ఆనందునిపైఁ జేయివైచి) ఆనందా! ఇంతయల్పసంతోషుఁడ
వేమోయి!

గీ॥ పాండితీభావమిల్లు, భా • వప్రకటన
మందుఁ గ్రాలుగా నీగాన • మందుచూడ
నేమియున్నది సూ? గాన • మింతయింత
బుడుతలకుసైత మలవడుఁ • బుడమినిపుడు.

ఆనం—ఐనచో నిప్పుడేమందువు?

మాన—భావప్రకటనమగుఁబిదప నిట్టిసంతసమనుభవించిన బాగుండును.

ఆనం—సరే కానిమ్ము. (మదనమాలినిజూచి) అమ్మా! ఇఁకఁ బ్రారం
పుము.

మదనమాలిని—చిత్తము. (చెలిబుజముపైఁ జేయివైచి) చెలీ !

(చెలినిజూచి) చెలీ! ఈరాము నరణ్యప్రయాణఘట్టమం దింత మున్నా సీతామహాదేవి తా శ్రీరామచంద్రప్రభుం డేమని చెప్పెనో వింటివా?

చెలి—విన్నాను.

మదనమాలిని— ఏమని?

చెలి—(సాలోచనముగ) ఏమనఁగా? ఆఁ. అవును. సీతకుచెప్పిన రాముని యభిప్రాయము గదా? నీవడుగునది?

మదన—ఔను.

చెలి—ఏమన్నది? ఓసీతా! నీవు సుకుమారవౌటచే ఘోరారణ్యంబు కేగు నాతో నీవు రాఁజనదు. నీరానన్న ప్రయత్న మింక నుడుగుము! అనియేకదా?

మదన—ఔనా? తర్వాత సీతాదేవి చెప్పుచున్నదివినుము. "త్వత్సమీపే తాం రామ!" హేరామా! నేను సుకుమారిననియు, మీరేగునదిఘోరారణ్యమనియు నేను మీవెంటవచ్చుచో సంద మిగులఁ గష్టములొందుదుననియు నన్నేల భయపెట్టఁజూచెదరు! "త్వత్సమీపే తాం రామా! కోవామాంధర్ష యేద్వనే" హే శ్రీరామచంద్రా! మీసన్నిధియుండఁగా నెట్టియరణ్యములందైన నెవరికేమిభయముకల్గు? మఱియు సరియగు నాహారపదార్థములు లభించవని శంకించెదనంటిరి. "ఫలమూలాదికం దత్త్వ భుక్త్వాఽవశేషితం, తదేవాఽమృతతుల్యం మే. తేనతుష్టా రమామ హం" (సుస్మితమభినయించుచు) ఆహాహా! వింటివా! "హే శ్రీరామచంద్రప్రభో! మహాసుకుమారులగు మీచేతనే యేకందమూలాదులు భుజింపఁబడుచున్నవో ఆమిగిలిన కంద—మూలాదులే నాకు మిగుల నమృతోపంబులై భోజ్యములగు నందుచేతనే యీప్రయాణమునకు నేను సంతోషించుచుంటి, మఱియుఁ గుశకాశకంటకాదులచే సంచరణసమయంబున కష్టము కల్గునంటిరి. అదెట్లుకల్గు? "త్వయాసహచరంత్యామి" నేను

మీ వెంటవచ్చునప్పుడు "కుశాః కాశాశ్చకంటకాః" ఆదర్భలు, ఆరె దుబ్బులు, ఆకంటకములు మొదలగునవి నన్నేమిచేయ గలవు "పుష్పాస్తరణతుల్యామే" చూచితిరా! నాకవన్నియుఁ బూలపాన్పువలెసౌఖ్యమీడఁగలవు భవిష్యంతినసంశయః" నాకారీతి సౌఖ్యము నే యిడఁగలవు. ఇందెంతమాత్రమును సంశయములేదు.

మాన—(సాక్షేపముగ) ఆహాహా! ఏమి భక్తి సమోయి భక్తిరసము

ఆనం—(విస్మితముగ) ఏమోయి! రాజ్ఞింతసుశ్రావ్యముగఁ జెప్పుచున్నను నీకేమియు నచ్చుటలేదుగా!

మాన—అదికాదోయి! సీతప్రస్తావము నాకు నచ్చుటలేదు.

ఆనం—ఎందుచే?

మాన—ఏదో కార్యా మేగు శ్రీరాముని సీత వెంబడించెదననుట

ఆనం—అందుఁ దప్పే న్నది?

గీ. అధిపుదనువందు సగభాగ • మాలుపాలు
నాలుతనువందు సగభాగ • మధిపుఁబాలుఁ
గాన యీతనువులరెండు • గా నొనర్చి
సంచరింపఁగఁ గూడదే • సమయమందు.

మాన—(మఱల నత్యాక్షేపముగ) ఈధర్మ మేశాస్త్రమందున్నదోయి

ఆనం—భార్యయర్ధాంగి యను భావ మేశాస్త్రమందుండునో ఆశాస్త్రమందు.

మాన—(మదనమాలినిజూచి) ఏమే! ఈవిషయమున నీయభిప్రాయ మేమి?

మదనమాల—(మందస్మితంబగు సిగ్గునఁ బెదవిఁ గొఱుకుకొనుచుఁ బెడ మొగముఁ బెట్టును)

మాన—అదిగో! ఆసిగ్గే విద్యావివాదంబున కూడదు.

గీ. సర్వవేద పురాణ శా • స్త్రంబులందు
నసంగ్రహ రసికత్వ • మధిగమించుఁ
బండితుల ముందు జంకకె • వ్వరైదెనఁ
దర్కమును జేయవలె దధిఁ • దరుచుభంగి.

ఈవిషయము తెలియదా? ఏమీపలుకవు?

మదనమాలిని- (మెల్లగ) తెలియును.

మాన—ఐనచో సీత ప్రస్తావమున నీయభిప్రాయమేమి ?

మదన—ఆయానంద పండితుల యభిప్రాయమె నాయభిప్రాయము.

మాన—నాయభిప్రాయము మాత్రమది కాదు.

ఆనం—(మానపాలునితో) నీయభిప్రాయమేమోయి ?

మాన—నాయభిప్రాయ మేమనెదవా ?

గీ. భార్యయర్ధాంగి యనుదాని • భావమెల్ల
సతియుఁ బతియును దమ హా ది • సంఘటించి
మెలఁగవలెనని గాని భూ • స్థ ని యొకరి
వెంబడొకరేగుటని గాదు • వెర్రివిధిగ.

మదనమాలిని—అట్లయిన నాయభిప్రాయము సైతము వెల్లడింపఁ దగునా !

మానస—నిస్సందేహముగ, విద్యావివాదమునగాని మఱి యేవిషయమందునగాని స్వాభిప్రాయ ప్రకటనముకంటె మఱొండు ప్రాజ్ఞులకు పాడిలేదు. ఇంక నీయభిప్రాయమేదో వెలిఁబుచ్చుము.

మదన—చిత్తము.

ఉ. కాంతకుఁగాకఁ గాంతుడును • గాంతునకట్టులె కాకఁ గాంతయుఁ
స్వాంతములందుఁ గష్టసుఖ • సంగతులొందఁగ రాదటంచుమీ
స్వాంతము సైతమొప్పెడిని • భాగయోఁగాని తదీయపక్షిణే,
స్వాంతములందునొండ సహ • చర్యత నిర్వహునొప్పకొప్పనే ?

మాన—అదిగో, దానినే! నేనొప్పను.

ఆనం—(మానపాలు స్పృశించి) దేనినోయి!

మాన—సతీ పతుల సహచర్యత్వమును.

ఆనం—ఎందుచే?

మాన—అది సతీధర్మమునకు విరుద్ధము.

ఆనం—విరుద్ధ మెట్లగు?

మాన—అట్లడుగుము చెప్పెద.

మ. పతి దేశాంతరమేగుచో నపుడు సత్ • భావంబుఁ జెన్నార సత్
సతియేయైన నహర్నిశంబు నతి ని • ష్ఠనభర్తృచింతా పరా

యిత చిత్తంబున యేకభుక్తితను దా • నింట న్జరింపన్వలెన్
బతిసాన్నిధ్యము గల్గుదాఁక సతికి • మార్గంబె సన్మార్గమా.

అంతియేగాని అసలు అంతఃపుర వాసార్హయగు రాజస్త్రీయై యుండి, భర్తయగు మాత్రమునే యాతనివెంబడించి బహిరంగ సంచారమున కుద్యమింపఁదగునా? అదేమనిన,

శా. లీలామానుషరూపులై ధరణిలో • శ్రీయు న్మహావిష్ణు వా
పౌలస్త్య వ్యధ జేయుకై చనిరనే • భావంబుఁ జూపెట్టుదే
మో! లోకుల్పరికింప నందుననునూ! • మొప్పౌనె! యీరీతి నీ
తాలోలేక్షణ మానుషీత్వము న భ • ర్తన్గాంచి శైలాండుటల్.

ఆనం—శైలొందునంతనే సీతమానుషీత్వమున కొందినలోపమేమి?

మాన—సతీధర్మ విరుద్ధమే.

ఆనం—సతీధర్మమందు భర్తృసహచర్యత్వము విరుద్ధమను నర్థమున్నదా?

మాన—అసలు కూడవచ్చెద ననునంతనే భార్యను వెంబడించుకొనిపోవు రాముడే పిచ్చివాఁడు.

ఆనం—ఇఁకసరే, మఱల రామునిఁ బరీక్షకోటి నెత్తుకొంటివా? (మదనమాలినిజూచి) అమ్మా! నీప్రసూత్రము తదుపరిశ్లోక మారంభింపుము.

మదనమాలిని—ఇక నారంభించున దేమి? ఒకవైపున రాముడే పిచ్చివాఁడనుచుండఁగా నీరామాయణమిఁక పిచ్చిరామాయణమే కదా! ఇట్టి పిచ్చిరామాయణ మేల చదువవలె?

మాన—రామాయణమును బిచ్చి రామాయణ మనేకాదు. నిరర్థక రామాయణమని సైతముఁ జెప్పనలసి వచ్చినది.

ఆనం—ఎందుచే?

మాన—ఒక గ్రంథకథా భాగమందలి నాయకీనాయకు లెప్పుడు త్తమ పాత్రతవహింపఁ బడరో అప్పుడే యది సర్వాంశములందును, వ్యర్థముగఁ బరిణమింపఁబడు,

ఆనం—ఈరామాయణ, (అర్ధోక్తిలో)

మాన—(వారించి) నేజెప్పినదంతయుఁ బూర్తికానిమ్ము! ఇఁకనట్టి నా

యకితయం దుత్తమ పాత్రత్వమనఁ బాతివ్రత్య మొకటే. అ
యేమో యిట్లున్నది.

ఆనం—ఇట్లున్నదనఁగా,

మాన—ఈ నిర్ణయమునకు మఱలవచ్చెదను. ముందు నాయాక్షేపణ
భాగమంతయుఁ బూర్తిగానిమ్ము. ఇంకనెన్నో విషయంబులనొప్ప
వలసిన పాత్రత్వము నాయకునిది, అట్టినాయకుండగు శ్రీరామ ని
లీల యెట్టిది?

సీ॥ తనకెట్టి యపకార • మును జేయకున్నట్టి
స్త్రీఁజంపె, విప్రుని • తేజమణఁచె
స్త్రీకిదత్తంబైన • చెదువరంబొకపాడి
యనుచెంచి కన్నల • వనటముంచె
నవకోమలాంగియా • యువతిని బహిరంగ
ముగ నటవులమధ్య • నొగడఁజేసె
రమణిగోల్పోవు మా • తనె జవాలుదుఃఖించి
యన్యాయ యత శత్రు • లణగజేసె

గీ. నిటులధర్మంబుఁ, బెద్దల • యెడలభక్తి
యుక్తమగుదీక్ష కన్నల • కొప్పునడక
నూత్మ్మబుద్ధియు స్థైర్యంబు • శూరతయును
లేనివేకావె! శ్రీరాము • లేఁనోలి?

ఉ॥ ఇట్టుల దేశదేశముల • నెంచఁ జకో కమునింద్యమైన వై
వట్టివయేన్వితర్కములఁ • బాల్కని రామకథా తేజముల్

ఆనం—(మందస్మితముగ) నీ యాక్షేపణములన్నియు లోకమువే కా
నీవికావుగదా! అట్లయిన యికనీయిష్టమువచ్చినట్లు కానిమ్ము!

మాన—నాయిష్టమొక్కటేగాదు.

— నమిారు నేనుడెము • నిర్భరలౌక్యపుభావశత్రులై
జెట్టతనాన వాదమును • జేయుఁడి! యిక్కథసామ్రాక్రియల.

ఆనం—సరే! అట్లెగానిమ్ము.

మాన—ఇందుఁ బూర్వపక్షభాగమగు నాక్షేపణకోటి నేనేయెత్తుకొనెద

తో త్తరకథానాయకత్వమున నొప్పు సీతయందుగల మొదటితప్పు భర్త్రనువర్తిత్వము, బహిరంగ సంచరణోద్దేశ్యము. ఇది సతీధర్మమైకూడనా! కూడదా! యనుటకు

శ్లో॥ స్మరోపమమపి ప్రాప్య వాంఛంతి పురుషాంతరమ్
నార్యస్సర్వాస్స్వభావేన నోచ్యంతేప్యమలాశయాః ॥

ఇత్యాదిస్మృత్యర్థములచే,

మ॥ తననాథుండతి శీల, భాగ్య, కుల, వి • ద్యా, దాన, సౌందర్య, యౌ
వన, ధైర్య, రభావ, బాహుబల, స • ద్వ్యాపార, సత్త్వాదులం
దున, భూప్రభుఁ గాంచుఁగాక, మదిన • న్యన్యోంద వాంఛించుచుం
డును నైజంబుగ, గానస్త్రీ, హృదిసిరియౌ • ట్లున్నమ్మరాదెప్పుడున్.

అందుచేత

గీ. అతివయొట్టిదైన • నంతఃపురంబున
నుండనొప్పునట్లు • లుండకున్న
నవ్యమైన యన్య • నైజంపుమనసుతోఁ
జూడనగును జూచి • చూరుకొనును.

ఇత్యాది సందర ములచేత సీత—(అర్ధోక్తిలో)

మదనమాలిని—(వారించి) ఇదిగో! సీతవిషయమట్లుంచి నామనవి రెం టాలకించెదరా?

మాన—ఏమది!

మదనమాలిని—గీ॥ అతివయొట్టిదైన • నంతఃపురంబున
నుండనొప్పునట్లు • లుండకున్న
నవ్యమైన యన్య • నైజంపుమనసుతోఁ
జూడనగును జూచి • చూరుకొనును.

అనియంటిరా?

మాన—ఔను.

మదనమాలిని—ఆయభిప్రాయములు రెండు నెప్పుడుఁగూడవు.

మాన—ఎందుచే?

మదనమాలిని—

చం॥ పరపురుషాభిలాష కుల • భామలకెందును గల్గదద్దియుం
దరుణు లకుంజనించినను • దప్పకజారుని గూడకుండరీ
ధరణిని జారకాముకుల • దార్ఢ్యమునొంపఁగడంగుచెల్ల యా
సురకరిబట్టికట్టుటయు • సూక సరోరుహాతంతుసంతతిన్.

[విమ. మద. మాన. చరిత్ర. ప్ర. సం.]

మాన—అట్లనా ?

మదనమాలిని —ఔను.

మ॥ పరలోకాదులకుం భయింపకుచు స • దా మూళిరోరత్నముల్
పరుఁగూడంగఁదలంపకుండెదరు పో! • ప్రఖ్యాతివోనంచు నీ
ధరణింగామిని జారుఁగూడఁగడఁగన్ • దామెంతవారైననూ?
పురుషుల్ వారలతప్పుఁ బట్టుగలరే! • పూఁబోండ్లు సంపాద్యలే !

[వినో. మద. మాన. చరిత్ర]

మాన—ఎట్లు! స్త్రీయందంత సాహసకృత్యమైనను నున్నదా ?

మదనమాలిని — ఓహో! ఏమో నూ నమును నాశ్చర్యపడుచున్నారే!

శ్లో॥ వినాయుం కేన మంత్రేణ తంత్రేణవినయేన చ
వంచయుం నరంనార్యః ప్రజ్ఞాధనమపి క్షణాత్.

[వినో, మద. మాన. చరిత్ర. ప్ర. సం.]

ఇత్యాద్యనేక ప్రయుక్తంబగు నార్యవాక్యంబులు మనము విను టలేదా ?

మాన—(విస్మితముగ) ఆహాహా ! మదనమాలినీ !

ఉ. నిక్కవమేవచించితివి • నిర్మలమానసవోట, నందుచే
నెక్కుడుమెచ్చుకొంటిమది • నెంతయు, కాని, త్వదీయజాతి బెం
పెక్కునను తావిమయ • వృత్తులఁజూడగనిన్ను మాత్ర మే
ఫక్కిగనమ్మనొకగిన • పద్ధతినేనికనుండ కిమ్మహిన్.

ఆనం—(వారించి మానపాలుని స్పృశించుచు) మిత్రమా! ఇదేమిటి?

మాన—ఏమున్నది ?

ఆనం—ఇంకేమున్నది! రామాయణములోఁ బిడుకలాటయును సా మ్ముఁ దార్కాణించుచుంటివి.

మాన—(కోపముగ నాతని విదళించి లేచుచు)నీ కేమి తెలియు నట్లుండుము.

ఉ. లలటన్న స్త్రీలె కదుఁ • బృథ్విని యిట్టి సమ స్త్రైనచోఁ
గాలవనోకొ- పూరుషుల? • కాయమునన్ రుధిరంబుఁ గల్గువాఁ
డే లివంచితుండ యెడో ! • యెంతయు రక్తము జచ్చిన వాఁ
డాలలినౌనుగాక యది • యంతయు నా యెడ సాగివచ్చునే ?

(మదనమాలిని జూచి) రా ! వినుచుంటివా? (మఱల నానందుతో)
ఆనందా !

ఉ. తప్పక దీనికిగ్రృహామె • స్థాయిగనుండెడు నటులింక నే
నెప్పగిదిన్ జరించెదనో • యేర్పడఁ జూడుమ యెంతమాత్రమీ
గొప్పలు సాగనిచ్చెదన ? • కోమలి దానిభవిన మెంత! సూ!
తప్పలె పూరుషుల్పువిని! • తన్వియొకర్తుకె గట్టదానో కో !

మదనమాలిని—(ఖిన్నహృదయయై తనలో)

ఉ॥ అయోః యిదేమికర్మ మొకో! • యటె యెదో యొకమాటమాట చే
నెయ్యా యో వచింపనిది • యేమి! మహోగ్ర తకొప్పి యిప్పు డా
నెయ్యవు కాని సైతమును • నీలివిదూర తఁజేరి దగాలుచున్
జయ్యన నెట్టివై చినను • జంపెడువాని విధానముండెకిన్.

ఉ. ఏనిక నేమి సేయగల • యెవ్విధి నియ్యధిపాగ్రహోగ్రతన్
మానువుదాన ! దేననఁను • మాత్ర మపాత్ర తనాని నానితో!
ఛోనోక కాని పోనిపనిఁ • బూనితో! నన్నిటు విన్నబుచ్చఁగా
దేనికొకో! విధీ! ననిఁక • దేనఁబ్రవర్తిలఁ జేసెదో కఁదా !

(అనుచు నిర్విణ్ణయై మానపాలుని జూఁచుచుండును)

మాన—(ఆనందునితో) మిత్రమా !

ఉ. జాలమి కేల ! నా కేదియొ • సంశయమయ్యాది నేటికిప్పుడీ
బాలవచోమృతామహిమఁ • బాసెను సర్వము నేటినుండి సూ!
యేలలి జాగ్రతన్మెలఁగు • చెట్టుల నేనిఁక నుండనొప్పునో
యాలలినుందునింక, యిసి! • యాడుఁదిపూరుషు మించుటోర్తునే!

రమ్ము. (అనుచు నానందుచేయిఁ బట్టుకొని గుంజుకపోఁబోవు
చుండును)

మదనమాల—(ఆత్రముగఁ జెలితో) ఇదేమే! (అనుచు వారలఁ జూచును

చెలి——ఏమోనమ్మా ! (అని పెడమొగముఁబెట్టుచు నొక ప్రక్కఁ బోవును)

మదనమాలిని——(బీభత్సహృదయమున తనలో) అయ్యో ! అయ్యో నిష్కారణ సంచిత మహోగ్ర కోపంబునఁ బోవుచున్నాఁడే యిఁ డేమిచేయనగు ? చివాలున నాతనికడ్డమగుచు మహావినయము హృదయేశ్వరా ! ఒక్కమనవి.

మాన——ఇంకనీమనవికి చనువొసంగను. శీఘ్రము నావలకుఁ జనుము.

ఆనం——(మానపాలుతో) ఇదిగో నామాటొక్కటి వినుము.

మాన——(ఆనందుపై పు దృష్టిమఱల్చును)

ఆనం——స్వరూప మాత్రాబలలగుమాత్రమునే స్త్రీలను నిర్లక్ష్యతఁజూడ జనదు. స్త్రీయనఁగా సర్వసమ యగుఁ బ్రకృతిస్వరూప, పం ముానుచో నెట్టి దిట్ట నట్టిట్టొనర్పఁగల శక్తిగలట్టి దాడుఁది. మించుచో నెంతవిరాగు ననురాగునొనర్చి సరాగమున మెలఁ గల్గ దాఁటది. ఇప్పుడైనను నీపద మాలి నీవిధముగ బేలగ బ్రొంచుచున్నప్పుడే యామె ప్రాన మంగీకరించి జాలి వహి వుము ? లేదా చెడెదవు. ఎన్నిభంగు ను జూచినను నీమదనమా లినీ మహారాజ్ఞి మహావిద్వత్పతివ్రతయని మాత్రము రూఢి నమ్ముము. నమ్మక నీచే జేయనగు నదేమియులేదు. సహధర్మి యందిట్టి యపనమ్మకముఁ గల్గువాఁడు నిరంతరమును విస్పష్టముగ దుర్వహ దుఃఖభాజనుండగుట నిక్కముఁ పెక్కేల ?

కం. స్త్రీయే సుఖమునుగూర్చును
స్త్రీయే దుఃఖంబునించు • స్త్రీయేయధిక
శ్రేయశ్శ్రేయంబులనిడు
స్త్రీయే సంసృతినిముంచు • దేల్చు న్మగుడన్.

ఈ విషయమెప్పటికిని మఱువకుము. నేనిదే పోవుచుంటి. విద నీయిష్టము. (అనుచు నిష్క్రమించును.)

మాన——(సాలోచనుఁడై యుండును)

మదనమాలిని——(అత్యంతవినయముగ) మనోహరా ! (అనుచు నాథ ముఖము నిరీక్షించుచుండును)

మాన— (ఆలోచనాంత తిరస్కారముగ) ఈ యానందుని మాటల కేమిలే? (ప్రక్కనున్న మదనమాలిజూచి)

శా॥ ఓసీ ! నీవింకచింతనొందకుము ! నీ • వాక్కర్తువే స్త్రీవా! యే
స్త్రీసామర్థ్యము దొడ్డదేయనుచు నీ • దివ్యామలంబౌమన
స్సే సాక్షంబుగజెప్పి యుండెనుగదా! • చింతిల్లనీ కేటికిన్?
నాసామర్థ్యము సెట్టిదో! కనుమిదో! • తస్వీ! యిదేపోయెదన్.

(అనుచు నిష్క్రమించును.)

[అంతలో నేపథ్యంబున కవాటబంధనధ్వనికల్గగా మదనమాలిని బెదరుతో నలుదిక్కులుఁ బరికించుచుండును.]

చెలి—(ఆత్రముగఁ బ్రవేశించుచు) అమ్మా !

శా॥ ఇంకేమున్నది?

మదనమాలిని—యేమిటేయది!

చెలి—కటా! • యింకేమిటే! నూవె! యీ
వంక ద్వారములెట్లు మూయఁబడెనో! •

మదనమాలిని—ద్వారంబులా!

చెలి—యానందు
శ్శంకన్నీ యెడనొంది నీపతియెయీ • మన్మాత్రమున్ జాలియే
వంకన్ లేకిటు జేసిపోయె మన మె • ప్పట్టింక బందీలమే॥
(అనుచు భీభత్సమునమున జేతులు పినుకుకొను చుండును)

మదనమాలిని—(భీభత్సముగ) ఆఁ! అంతపనే జరిగెనా! హా! నిష్కల్మ ష దయునయ్యును నిరంతర కారాగారోపమాంతః పుర్గాఁ గావల వచ్చెనా! విధీ! ఏమిది! సత్యశీలనగు నన్ను సమస్తరాజలోక ప్రచార నిందోపహతను గావించెదో! హా! హా! హా దైవమా! సాటివారలలో నగుబాట్లకు హేతువగు నాకీతప్పులేని శిక్ష నేలసంప్రాప్తింపఁజేసితివి!

చెలి—(వారించి) అమ్మా! స్వయంకృతాపరాధమునకు దైవమేమి చేయు?

మదనమాలిని—ఆఁ! ఏమి! స్వయంకృతాపరాధమా? (కోపముగ) ఛీ! నోరుమూయుము! ప్రస్తావసందర్భమున నిజము వక్కాణించుటపరాధమా?

చెలి—నీనిజమేమమ్మా? ఎట్టిపురుషునైనను వంచింపఁగలట్టి ప్రౌఢత మున్ననే నేనొండు సమ నని గాజులు గలగల లాడించుకొని బైటకురావలె. లేనిచో యథాశీతి ముడుచుకొని మూలఁ బ్రాలా ఉటయే స్త్రీప్రవృత్తి. అ చో నీవెందు నాజితేటుఁ బ్రౌఢ త్వము గల సమ వని బెట్ట ంవుఁ గట్టిండగుఁ బభుముందు నట్టువట్టి బిం ంవు టంకానఁ జిట్టాడితివి? అందునే కిట్టి శాస్త్రి నొనర్చినాఁడు.

మదనమాలిని—అందుకిదిశాస్త్రియా?

చెలి—ఔను. ఆతఁడు బలేపక్కాపనిఁ గావించినాఁడు.

మదనమాలిని—నేనంతకంటెఁ బక్కాపనే కావింపఁగల నెఱుంగుదువా!

చెలి—అట్టి తెలివితేటలే యుండుచో నింతవిచారమేల?

మదనమాలిని—నాకట్టి సామర్థ్య ములేకనే యిట్టు విచారించు చుంటి ననుకొంటివా!

చెలి—మఱి దేనికి?

మదనమాలిని—భర్తృవంచనాదోషం వెఱపొందుటచే!

చెలి—(సాక్షేపముగ) ఎల్లెట్టు భర్తృవంచనాదోషంపు వెఱపా? ఆవెఱ పెట్లున్నను నిపుడు చేయనగు నావంచనా విధానమేదో కొంచె మొఱిఁగింపఁగలవా?

మదనమాలిని—ఓసిపిచ్చిదానా! ప్రపంచమున నుత్తమమగుఁ బ్ర గల్గువారల కైవ్వటి కప్పుడే యొప్పిదమగునెత్తుకెత్తు సిద్ధము దోచుచుండును. చూచితివా!

సీ॥ ఏనాదునిర్మల • హృదయంబుఁ జెలువొంద
మదిఁదోఁచినంతబై • ల్బఱచియుంటి
నానాదునిర్మల • హృదయమే మలినమై
నటులఁదోఁచఁగఁ జేయు • దమలనోచు
నేనాదుకర్మ వ • శాన నానిష్కల్మ
షాయితవాక్కురో • షాత్తమయ్యో
నానాదుకర్మ వి • ధానమే కల్మషం
బైనట్లు తోఁపించు • దసతిఁగాక

గీ॥ యెట్టినాపతి నాయందు • నేమితలఁచె
న నాపతియే యుందు • నమరినట్లు
హృదయమందుఁ దలంచి వి • భ్రాంతుఁడయెను
నట్టులొనరింపఁగలదాన • నబలఁగాను.

చెలి—అనఁగా!

మదనమాలిని—(వినిపించుకొనక మానసపాలును ద్దేశించి) మనోహరా! నీయీకృతికి ప్రతికృతిఁజేయు సామర్థ్యము నాకు లేకపోలేదు. ఉన్నను ఎట్లుచేయుదు. నేమనిచేయుదు.

మ॥ పతియెబ్బంగి నకృత్యుఁడైనసతి • యైభాసిల్లు నద్దేమి ప
ద్ధతిగా నాతనికృత్యమంతయు నకృ • త్యంబంచు నెంచన్దగున్
సతియేయైన ధవుండు తన్నెటులనీ • మన్మాత్రమున్ ప్రేమవ
ర్జితుఁడై తిట్టినఁ గొట్టినన్ మరియెదేఁ • జేయ నృహింపన్వలెన్.

చం. అని యిటుధర శాస్త్రములు • నావురఘోషిలుచుండ నేవిధిన్
బనివడి నీదుకృత్యమును • భావ్యముగాని యకృత్యమంచు నె
నమునఁనెంచనౌ? మఱీక • మార్గము దెయ్యది నానుబంధము
క్తి గననౌటకిమ్మహిని? • దీనిభరించుట నెట్టులక్కటా?

(అనుచు విచారమునఁనుండును)

చెలి—(తనలో) ఈమె తొల్తతొల్తఁ బ్రభాతమేఘాడంబరమును బోలె యేమేమొ ప్రగల్భతలాడి తుట్టతుద కిప్పుడు తెలువేదియును గానక చింతిలుచున్నది. (ప్రకాశముగ) అమ్మా! మఱలనేమి కతంబునఁ జింతిలుచున్నావు?

మదనమాలిని—(దీనముగ) ఏమియును స్ఫురించుట లేదే!

చెలి—మఱి నీప్రగల్భతంతయు నారంభ సంరంభమే కాని అత్యంతమగు సంబంధసంరబ్ధముగాదను?

మదనమాలిని—(సవిచారసాలోచనములతో) చెలీ!

చం. విధికృత మెట్టులేననుభ • వింపకఁదప్పదు కాన బుద్ధిఁబె
న్నిధినగుదేని నాహృదయ • నీరజనిర్మలత హింపక
వ్విధిఁబతి నాయెడ న్దలఁచె • వేగము నవ్విధ సంచరింతు న
త్పథమిసుమంతయు న్విడక • భామలజాణ నాననొప్పచున్.

చెలి—అమ్మా! నీవేమో ప్రతిన విధంబుగఁ బలుకుచుంటి వే కాని నీ
భావ మదో బోధపడుట లేదు.

మదనమాలిని—నాభావ మింత మాత్రముననే నీకు బోధపడునా? ఇప్పుడు
నాహృదయమెట్టి కపటనాటక కథారచనోద్యుక్తమై
యెంత సంరంభముగ నెంత వింతగఁ జిత్ర విచిత్ర రంగంబులఁ
జిత్రించుచున్నదో నీవేమెఱుంగుదువు?

సీ॥ రతివాంఛఁ జెలరేగి • రతనొయ్యారతనీఁగి
దేనందు నానంద • మాననొప్పఁ
గులుకుతోఁ, జెలువుతో • వలులందు వలులొంది
దేనందు నానంద • మాననొప్పఁ
దనివోవఁ దనువోవు • ఘనతరాలింగ త
దేనందు నానంద • ననొప్పఁ
గొట్టానఁ గొట్టాడి • బిట్టానఁ జిట్టాడి
దేనందు నానంద • మాననొప్పు
గీ॥ న సర్వేహాకాంక సం • ఘట్టఘట్టి
తా సుఖ సంగ మావాప్తి • నమరుచుండు
జా ంబంధమున కన్న • జగతిమిన్న
మార్గమున్నదే, కామినీ • మణులకెందు॥

లి—(విస్మితముగ అమ్మా! నీమహాపవిత్ర హృదయసాగరంబున
నిట్టి యూ చనా త రంగంబు లభంగ భంగురంబులుగాఁ బొంగి
పొరలుచున్నవేమి? ఐనను నీకామార్గ మెట్లు లభ్యము?

మదనమాలిని—ఓసి పిచ్చిదానా!

సీ॥ ఏసర్వసుఖముల • కిలనాస్పదంబౌచు
నేవృత్తి రహిఁజెందు • నేరికైన
నేసర్వపుణ్యౌఘ • లీసమూహ్వాయ మొప్పి
యెది దివి ముఖ్యమౌ • నేరికైన
నేసర్వశ్రుతిసార • మై సౌఖ్యసాగరం
బై యే స్తుత్యమౌ • నేరికైన

నేసర్వవిధమనో • ల్లాసినీత్వతఁ జెందు
చేదిడు నానంద • మేరికైన

గీ॥ నట్టి వ్యభిచార జన్యమే • యవ్యయులగు
నవ్య శృంగార నాయకీ • నాయకులకు
శక్యమే నుతింపఁగ నదే • సంతతంబు
స్వీయ పతియందుఁ గనిసంత • సించుదాన॥

చెలి—(సాక్షేపముగ) ఓసి చాదస్తురాలా! నీయపతి యందిప్పుడు
కనుచున్న వ్యభిచారజన్యంబగు సంతసంబు న్నవేలుగాఁ గనదగు
నదేమున్నది?

మదనమాలిని—ఓసీ! నీవే చాదస్తురాండ్రలలో కెల్లఁ బ్రథమురాలవు.

చెలి—ఎట్లు?

మదనమాలిని—ఇంతవరకును నీకసలు వ్యభిచార శబ్దార్థమేదో తెలియదు

చెలి—నీవు చెప్పుము?

మదనమాలిని—స్వీయపతియందు జన్యమగు సంతసము ఆభార్యలగు
వారలకు శాస్త్రాచార ధర్మంబు కాని, వ్యభిచారజన్యంబు కాదు.
వ్యభిచారశబ్ద జన్యంబగు నర్థము అంతా. అట్టియ మన్యాభిసారికల
యందొప్పు, నేనుమాత్ర మట్లుగాక స్వీయాభిసారికనై నాపతితోఁ
మున కెట్టిలోటుఁ గలిగింపకనే తదమనుభవింప నిశ్చయిం
చితి.

చెలి—బాగనేయున్నదికాని యిది పొసఁగుటెట్లు?

మదనమాలిని—దీని విధాన ప్రకరణమంతయు నామనసు నందప్పుడె
విధించియుంచితి.

చెలి—ఏమని?

మదనమాలిని—నావర్తమాన వృత్తాంతమును నానిశ్చయంపు భావివిధా
నమును నేను నాచెల్లెలగు మదనవతికి, నాభర్త యెఱుకనే
యొకపువ్వు లదుక గర్భితలేఖ ముఖంబునఁ దెలియఁజేసెద
అందుమీద మదనవతి పురుషవేషధారిణియై యీవసుమాన
నగరముఁ బ్రవేశించి సత్రపువర్తనమున నానాథుని చెల్మిగాంచి
తదనుగ్రహంబున యీసౌధాంతర సామీప్య నిష్కుటంబు

నొక నివాస యోగ్యంబగు గృహముఁ దనకై నిర్మించుకొని
యందుండి భూగర్భిత రహస్యద్వార మొండు నిట కేర్పరచును.
పిదప నెట్టెట్టి చాతుర్యక్రియ లొప్పారుచుండునో, మున్ముందు
నీవే చూచి గ్రహింపఁగలవు.

చెలి—(సంభ్రమాశ్చర్యములతో) అమ్మ! అమ్మ! ఎంతగడుసుదాన
వమ్మ! నే నేమోయనుకొంటిఁ గాని యెంతలో నెంతయూహా
పోహములుఁ గలజాణవైతివి?

ఆ॥ మొదట మొదటనెంత • ముగుదుగా జెలఁగితో
యంతకన్న జాణ • వైతివిపుడు
బాలవైన విబుధ • జాలమందున నీదు
ప్రతిభయెల్ల మెప్పు • రాణగాంచు॥

మదనమాలిని—ఐనచో నాయూహ నీకుచాలగా నచ్చినదే కదటే?

చెలి— ఆతురముగ నచ్చినదిగాని. నీవసలు చలచిత్తవు. అందుచేత నీ
విప్పుడింతగా యూహించి చూపింప నిశ్చయించిన నీచాతుర
పోహణమంతయు సాక్రియఁజూపెట్టుదో లేదో యని సంశ
ముగ నున్నది. ఇదిగో నీహస్త మీహస్తమందుఁ జేర్చి నే నీకా
ర్యముఁ దప్ప కొనర్చెదనని ప్రామాణికమొన న గాని నీయిట్టి
కృతనిశ్చయమును నేను నమ్మఁజాల.

మదనమాలిని—(సుస్మితముగ) ఓసిపిచ్చిదానా! అట్లే ప్రామాణికమొన
ర్చెద నిదుగో పట్టుము. (అనుచు దానిచేతులోఁ దనచేయునిడి)

ఉ॥ ఎన్నివిధాలను న్నవహింత • రేంగిత రంగిత రంజితాన, నా
చిన్నియమంగుఁ జెల్లికిఁక • జిత్రత జిత్రితపుం బత్రచే
నున్న కథాంశమెల్లఁ గడు • నున్న నవీన విధానమెల్లయుఁ
గన్ననఁ జేర్చుదాన విని • కన్నలు మిన్నగనెన్న నన్నెదఁ॥

ఇదియెల్లను సత్యము. సత్యము. స॰ము.

(అనుసంలో నవనికజారును)

ఇది ద్వితీయాంకము.

— ✱ —

సతీశృంగారవతి.

తృతీయాంకము.

ప్రవేశము—మానపాలునికోర్టు.

[మానపాలుఁడును మంత్రియు నానందుఁడును శాస్త్రియు
నుచితపద్ధతి సభ నలంకరించియుందురు.]

మాన—(మంత్రినిజూచి) నీకీదినము గతదినసంబంధపు వ్యవహారశేష మేమి యునుండదా?

మంత్రి—ప్రభూ! ఎంతమాటయనుచుంటివి?

మాన—(విస్మయముగ) అదేమి?

మంత్రి—మహీపాలతిలకమా! నీకీవిస్మయమేల?

గీ॥ పరధన పరదారాసక్త • నిరతు లెవని
రాజ్యమున నుండురో య • రాజసభకు
వింతవింతలౌ తగవులం • తఁ బెరిఁగి
వచ్చుచుండు నెప్పుడుఁ దీఱు • పాటులేక.

అంతియేగాని మనరాజ్యమునందు వెవ్వియు నింతవరకును జరిఁగి యుండలేదు. కాలవైపరీత్యముగల్గుచో నింకముందేమో చెప్పఁజాలను.

శాస్త్రి—(వారించి) ఎన్ని కాలవైపరీత్యములు గల్గిన నిఁకముందేయేమి యీభూపాలుర చండశాసిత ధర్మపాలన మందట్టి విచార మనవసరము. ఆనందా! నీయభిప్రాయ మేమి? (అనునంతలో)

(రంగమున నొకపెట్టెతో దొంగ, భటుఁడుఁ ప్రవేశము)

భటు—(దొంగనునెట్టుచు) గాడ్దె! నోర్మూసుకొని ప్రభువుగారొద్దకుఁ బద! (దొంగనెత్తిపై పెట్టె క్రిందఁ బడఁగా వానిని కొట్టుచు) ముందుదీనె త్తినెత్తిన బెట్టుకో.

దొంగ—(పెట్టె నెత్తుకొనుచు) ఏమోయి మహాదర్పం జూపిస్తుండావే! నేనెట్లయిన నా రాజు పాదాల్మీదఁబడి తప్పించుకుంటా. అప్పుడేమిఁ చేస్తావోయ్?

భటు—ఇంక నీపీలోకాన్ని తప్పించుకోవాల్సిందే!

దొంగ—అంటె?

భటు—ఓ రెధవా! చచ్చి మన్ను కావడంరా!

దొంగ—మన్ను కావడం అంటె? నన్ను చంపి పూడ్చేస్తాడేంటి?

భటు—పూడ్చేయడూ! నిల్వా నురితీయిస్తాడు.

దొంగ—నిన్నా? నన్నా?

భటు—ఆ! (ఈడ్చి చెంపపై కొట్టుచు) అంత కొవ్వెక్కిందంట్రా!

దొంగ—((కిందఁబడిపోవుచు నుచ్చస్వరంబున) ఓరినీతాడుదెగ!

భటు—ఏదీ మళ్ళా నోరెత్తు? (అనుచు నొడినుండి కత్తిఁదీయుచుండును)

దొంగ—ఇదుగో మ కొట్టావంటే మర్యాద దక్కదు జాగ్రత!

భటు—ఏంచేస్తావోయి

దొంగ—ఏల్నోరికి చెప్తా.

భటు—ఏంచెప్తావ్?

దొంగ—నీభైప్యాని కేల్నోర్కే చెప్పాలా! నీగుడ్లు పీకించటానాకగు మాత్తాకు చెప్తే చాల్దూ!

నటు—(సాలోచనముగా) ఏందీమాట! ఏల్నోరంటె ఏల్నోర్సరె. నా గుడ్లు పీకించే యా గుమాస్తా యెవరు? (అనుచు దనలో నాలోచన మభినయించుచుండును)

దొంగ—(ఉలుకుపాటున తనలో) అరరే ఎంతపొరపాట్బడ్డి? ఆమణి మంతిగుమాస్తాగారెంతో బతిలిలాడి బతిలిలాడి ఎన్నో బుద్దులెప్పి యీపెట్టిస్తే సరె ఆయన్చెప్పినట్టె దొంగాల్నే ఎట్లా నటించాల్నో అట్లా యింతవర్కూ తప్పకుండా నటించా. బాగా నేవుంది. ఆఖర్కు ఈడకొచ్చేయాల్కి అగుమత్తానుండానే! (నోరుమూసుకొనుచు) ఇంకానయం. గాచారం మంచిది. ఆయేల్నోరి పేరింకా గ్యాపకం రాలె. వచ్చినట్టయితే కొంపమునేట్టుగా ఆయన్పేరూ బైటపెట్టేవాణ్ణే. ఎప్పుడేడ్చిన దొంగతన

ఈదొంగతనం. ఏందో కాలకర్మవశాన కడుపులోకి గంజిలేక తిరిగేవాణ్ణి. అట్లాగె తిరక్క ఈఅడ్డం వైనవాళ్ళచేతుల్లో తన్నులింటాని కొవ్వుకొన్న దొంగతనంగాని ఏంవుందిమఱి. ఒకాల నిజంగా చెయ్యాలనుకుంటేమాత్రం దానిలోవుండే మామ్మరాస్త్యాలందర్కీ తెలిసేడుస్తె? దాన్దుంపతెగ లే పాడుదొంగతనం. ఈకానేపెట్లాగో వోర్చుకుంటినా నాదైద్రం అంతా తీరిందన్న మాటే. ఆగుమాత్తా చెప్పిందబద్దాం తుందా? పోతేమాత్రంనాకేం, ఆమణేమంతచేటి కాళ్లమీాద నేపడతా. ఆఁ మర్చేపొయ్యా ఆమణిమంతచేటిగారికి•డి కొస్తారని ఆగుమాత్తాగారే చెప్పారుగా ఇంకేం.

భటు—(చప్పరించుచు) ఊఁ హూఁ ఈయెధవలకు సంఘూలు లేవు. పాడు లేవు. ఉంటేమాత్రం గుమాస్తా యెందుకు? ఇదంతా టలాయించటానికి•త్నం. అంతే, (ప్ర) ఓరీ నాగుడు ఉత్తరమిచ్చే గుమాత్తా యెవరో చెప్తావా? పళ్లూడదన్న మం... దన్న బోవును)

దొంగ—బాబూ! దణ్ణంబెడ్తా తన్నకు తన్న...

భటు—మఱి తిన్నంగాఁ జెప్పు.

దొంగ—(తిరస్కారముగా) ఏందోయి నీకు ...

భటు—(జనాంతికముగ) అయింది: (వానితో) ఓ ... ఖాపెట్టు

దొంగ—నేనెత్తుకో లేను.

భటు—నేనెత్తెనఁ బట్టుకో!

దొంగ—ఎవఁడు మోస్తాఁడు?

భటు—ఆఁ అయిందే! ఇఖ నిన్ను నమ్మరాదు, ఇయ్యిగో పట్టు. (అనుచరునొడినుండి సంకెళ్లు దీయును)

దొంగ—(ఆశ్చర ముగ) అదేంది?

భటు—ఏందో లె ట్టు. (వాని చేతులకుఁ దగిలించును)

దొంగ—సంకె ంటే ఇవేనట య్యా!

భటు—(పెట్టెను వానినడుముకు బిగించి) ఆఁ ఇవే లేయిఖవడ.

దొంగ—మత్తై తే దొంగనుబట్టుకోడంతో టే తగిలించాలంటారుగా.

ఆంధ్ర ... నిలయము
నాంపల్లి, హైదరాబాద్

భటు—నాకూ దొరక్క దొరక్క నేఁటి కాలానొక దొంగదొరికితే కొత్త బిచ్చగాడిప్రొద్దైంది, పద! పద! (వానినెట్టు నంతలోఁ బ్రభు సన్నిధిఁ జేరుదురు)

ఆనం—(శాస్త్రినిజూచుచు) శాస్త్రులుగారూ! అటుచూడండు!

శాస్త్రి—(దొంగనుజూచి) ఇదేమి?

మంత్రి—(భటునిజూచి) ఓరీ! వీఁడెవఁడు! యీపెట్టెయేమి?

భటు—(తలవొగ్గుచు) మహీపాలవరేణ్యులకు జోహారు. వీఁడొక దొంగండి.

మంత్రి—వీనినెక్కడ పట్టుకుంటివి?

భటు—పట్ణంబైట గుట్టలచాటు నొఖపెద్ద గొయ్యి దీసి ఆగోతిలో ఈడీ పెట్టెను బూడ్చుతూ ఉంటె చప్పునాడఁ బట్టుకుం .

మంత్రి—నీవదెట్లు న్పెట్టఁగల్గితివి ?

భటు—అప్పుడు నాకాడ పారాతిర్గేవంతు.

మంత్రి—అంతమాత్రము నే గుట్టలచాటునుండు వాని నెట్లు గన్పెట్టఁగ తివి ?

భటు—ఈడాగుట్టలచాటునుంచి తనపనేర్రైనా సూస్తారని కాంవాలా అప్పుడప్పుడు బైటకువచ్చి తొంగితొంగి సూస్తూ ము. లోపల కెళ్ళ మొదలెట్టాడు. ఆదిచూచి ఆఁహాఁ ఇదేందో ందర్భంగా వుందే అని చప్పునఁబోయి పట్టుకుంటి.

రంగ—(పైనఁజూచుచుఁ గాలాడించుచు కూనరాగములు తీయుచుం డును.

మంత్రి—ఁ డా తొంగిచూచునప్పుడు నిన్నుచూడలేదా ?

భటు—మాచేకాంవాలా, చప్పప్పున యీపెట్టాగోతిలోఁ బడేసి గంద్ర గోళంగా మట్టితోస్తూన్నాఁడు. అంతలోనే నేనమాంతంగాఁబోయి గబాని పట్టుకుంటి.

మంత్రి—వీఁడీ పెటెనట్లు పూడ్చుటకుఁగల కారణమేమో మొదట నెమ్మదిగా నడి తివా?

భటు—అడిగితేయేం. యెంతడిగినా సమాధానంచెప్పక నన్నువదలించు

కొని వెళ్ళాలని యెంతో పెనుగులాడటం మొదలెట్టాడు. ఇంతకు బండాముండాకొడుకును గన్కపట్టిన పట్టువదలకుండా తిన్నంగా యీడ్చుకొచ్చా).

మాన—(వారించి మంత్రితో) ఇఁకచాలును దొంగను విచారింపుము.

మంత్రి—చిత్తము (భటునితో) ఓరీ! దొంగ నిటునభిముఖుఁ జేయుము.

భటు—చిత్తము. (దొంగనుజూచి) ఓయబ్బో! వీఁడు సంగీతాలు దీస్తున్నాడండోయి.

మాన—సంగీతాలు! (గద్దింపుగ దొంగతో) ఏయి ఇటుతిన్నఁగజూచి యడుగుదానికి సమాధానముఁ జెప్పుము.

దొంగ—(త్రుళ్ళిపాటున దిక్కులుచూచుచు) వోందిది?

మంత్రి—(దొంగతో) ఓరీ! ఈభటుఁడు చెప్పుచున్నదంతయు వినియుంటివా?

దొంగ—ఏల్నోరికి దండాలండీ!

మంత్రి—నీ దండాలటుంచి నేనడుఁగుదానికి ముందు సమాధానముఁ జెప్పుము.

దొంగ—ఏం సమాధానమో సెలవి ండి.

మంత్రి—ఆసొత్తు నీచే నపహరింపఁబడె దని మాభటుఁడు చెప్పుచున్నాఁడు. అందు కంగీకరించెదవా?

దొంగ—(తనలో) వంవిటో యీపాడుమాటలు నాకు తొంద్రగా అర్ధమేకావు. (అనుచుఁ దలగోకుకొనుచుండును.)

మంత్రి—తొందరగాఁ జెపుము.

దొంగ—(నలో) ఇదెక్కడి తొందరోయి పాడుతొంద్ర

మంత్రి—ఏమిరా? ఒప్పుకుంటివా ?

దొంగ—(తనలో) ఇదేదదో మాయపీడ తొందరొచ్చిందె (ప్ర) ఏల్నోరల్లా తొందర్చేస్తా రెల్లాంకి. ఏల్నోర్మందెల్లా చెప్పాల్నో ఎ చెప్పాల్నో ఆపద్దావతంతా మర్చేపోయ్యానా? మళ్ళా గ్యాపం తెచ్చుకోని చెప్పాల్నా మరొద్దండీ?

మాన—(వారించి మంత్రితో) ఇఁక వీనిప్రశ్నించుట కట్టిపెట్టి ఆ పెట్టెయందుఁగల సొత్తు ఎవరికిసంబంధించినదో విమర్శింపుము.

మంత్రి—చిత్తము (భటునిజూచి) ఓరీ! ఆపెట్టె నిటుదెచ్చివిడఁగొట్టుము

భటు—చిత్తము. (అట్లు చేయును)

మంత్రి—(లేచిపెట్టెను మిాపించిచూచి) మహీపాల వరేణ్యా! ఇవే యొక రాజరమణునింటఁగల రత్నములని తోఁచుచున్నది.

మాన—(విస్మితముగ లేచి సమిాపించుచు) అట్లనా!

మంత్రి—(యొకరత్నముఁదీసి మానపాలునకిచ్చుచు) ఇటుచూడుఁడు!

మాన—(అందుకొని పరిశీలించుచు సంతసముగ) ఆహాహా! ఎంత విలుగల రత్నంబులివ్వి?

మంత్రి—(పరిశీలించుచు నందుఁగలచీటిఁజూచి) "రత్నవర్తకమణిమంత' (అని చదువుచుండును)

శాస్త్రి—(మంత్రినిజూచి) కొంపఁదీసి రత్నవర్తకమణిమంత యనున్నారేమండోయి?

మంత్రి—అట్టిపేరుతోఁ బ్రతియొక్కదానికి చీట్లంటింపఁబడి యున్నవి.

శాస్త్రి—(ఆనందుఁజూచి) ఆనందా! ఇఁకఁ గొంప మునిగిందన్నమాటే

ఆనం—(వారించుచు) త్వరపడకు.

శాస్త్రి—(క్రమక్రమకోపాభివృద్ధుఁడగుచు) ఏమిత్వరపడకు?
ఆమహానుభావుని రత్నములపహరించిన యీదొంగను మెత్తఁగాఁ జితకపొడవక వీరుగాఁబట్టి యింకా మొదలకూరుకున్నారు
లేచి రౌద్రమున పండ్లు పటపటలాడఁగా దొంగపైఁబడుచు
రీ ఛండాలుఁడా నిన్ను పిండిపిండిగా నలగఁబొడిచినను బ్బా
మున్నదా?

దొంగ—(భయమున నేలఁగొత్తి) ఈయెవ్వరోబాబో? (అనుచు బాఱిపోఁబోఁగా భటుఁడు పట్టుకొనును)

ఆనం—(చప్పున లేచి శాస్త్రిని వారించుచు ఇదేమిటయ్యా? ఇట నింతమందియుండఁగా నీకొకని యింతకోపమేల?

శాస్త్రి—(ఆనందు విదళించుకొనుచు) ఓరీ! విశ్వాసఘాతకుఁడా! నిన్న గాక మొన్ననేకదా నీవేమో వేదాంతార్థములు బాగుగా

ము జెప్పెడివాడవని యీముప్పేటల రత్నహారము నీమొగానఁ బెట్టి నది! ఇంతలోనే మఱచితివా?

ఆనం—మఱువలేదు లేరమ్ము! (ఆతనిచేయిఁబట్టుకొని మెల్లఁగా నాసనముపైఁ జేరును.)

మాన—(మంత్రినిజూచి) ఈయుపహరింపఁబడిన సొత్తుగలవారు వీరలచక్కని యెఱుకనేయున్నట్లు స్పష్టమగుచున్నదినుమా? (అనుచు నాసీనుఁడగును)

మంత్రి—ఔను. (అనుచు నాసీనుఁడై యానందుఁజూచి) ఆర్యా! ఈచోరాపహృతముగుఱించి శాస్త్రిగారికి తత్తఱపాటేల?

ఆనం—అమాత్యశేఖరా! మీరారత్నవర్తకమణిమంతుఁగూర్చి యిదివరలో వినియుందురో లేదోకాని యిప్పటికి రమారమి యైదారు మాసములనుండి మనపట్టణమున రత్నవ్యాపారము సేయుచు బీదసాదులఁ గనికరించుచుండు టచే మణిమణిమంతుఁడు మిగుల భాగ్యవంతుఁడనియు, ధర్మలుఁడనియుఁ బుణ్యాత్ముఁడనియు మఱియుఁ బలుతెఱంగులఁ బ్రఖ్యాతిఁగాంచుచున్నాఁడు. ఈతనికింకను నన దేశంబుల వ్యాపార లంబులున్నవట. ఉండినను.

శా॥ విద్వత్పూజక రత్నవర్తక మహా • విద్యుద శః ప్రాభవో
ద్విద్వద్వర్యత సర్వభూతసమ సం • ప్రేమార్ద్ర చిత్తోన్నతిన్
విద్వన్మండల మాచునొప్పెడు భవ • త్పృథ్వందు నేచేరి స
ద్విద్వద్వర్యులఁ గౌరవించు కతనన్ • విద్వాంస బంధుండయో॥

అందుచే నాతనికష్టమే మాకష్టముగాఁ బరిగణింపఁబడుచున్నది.

మంత్రి—(శిరము కంపించుచు) ఓహో!

మాన—(మంత్రిఁజూచి) ఇఁక నాలస్యము సేయక ఆమణిమంతుసభకు రా నాజ్ఞాపత్రముఁ బంపుము.

మంత్రి—చిత్తము. (ఆనందుఁజూచి) ఆతనినివాసమెచ్చట?

ఆనం—మీయాజ్ఞాపత్ర మొకభటునకిడి పంపుడు. మనభటులలో సైత మాతని నివాసము నాతనియుదంతము నెఱుంగని వారుండరు

మంత్రి—(భటునిజూచి) ఏమిరా? నీవాతని నివాసమెఱుంగుదువా?

భటు—ఎఱుంగుదును, ఈప్రక్క మూఁడోవీధిలోనే యాతనినివాసః

మంత్రి—సరె. ఈయాజ్ఞాపత్రమాతనికిడి సభకు శీఘ్రముగ నాతని ప్రవేశ పెట్టుము. (అనుచు నాజ్ఞాపత్రమొసంగును)

భటు—చిత్తము. (ఆజ్ఞాపత్రమందు గొని నిష్క్రమించును)

మాన—(మంత్రినిజూచి) ఎప్పుడాతనిదర్శింతునా? యని హృదయము మిగులఁ ద్వరపడుచున్నదిసుమా?

మంత్రి—ఈచోరావృత్తముఁగుఱించి యాతనిచే నెట్టి విన్నపపత్రము మనయొద్దకు రాకుండుటచూడఁగా నాకు మిక్కిలాశ్చర్యమగుచున్నది.

శాస్త్రి—మీకాశ్చర్య మగుచున్నదేమోకాని మాకేమియు లేదు.

మంత్రి—ఎందుచే?

శాస్త్రి—ఇట్టి ముష్టిరత్నము లా భూలోక కుబేరునకు ఆకలిముగ కర్ణునకు ఒకలెక్కా?

(అంతలో భటునితో మణిమంతుఁడు ప్రవేశము)

దొంగ—(మణిమంతునిజూచి యత్యానందమునఁ దనలో) అమ్మయో రానేవచ్చినాడమ్మా! (ప్ర) ఏమండోయి! ఈ ంతా నంచంపు తింటున్నారు. ఎల్లోరికి దండాలుదండాలు రచ్ఛించండి రచ్ఛించండి. (మణిమంతుని పాదములపైఁబడును)

మణి—(భటునిజూచి) ఇతఁడేనా చోరుఁడు?

భటు—చిత్తమండి

మణి—(దొంగతో) ఓరీ! నీకువచ్చిన భయమేమియు లేదు. అవలకుఁ బొమ్ము.

మాన—(ఆనందముతో) ఆవచ్చువాఁడే మణిమంతుఁడనువాడు కాబోలు!

ఆనం—(శిరఃకంపముఁ జేయుచుండఁగా)

శాస్త్రి—(ఆత్రముగ) ఔనౌను.

మాన—(జనాంతికముగ ఆహా! ఏమాతని శాంతరసవచనములు?

మంత్రి—(భటునిజూచి) ఏరేనా మణిమంతశ్రేష్ఠియనువారు.

భటు—ఔ నీమహానుభావులేనండి.

మణి—(మహావినయముగ) సభాసదులందఱకును వందనములు. (అనుచుఁదలయొగ్గును)

మాన—(సంతసముగఁ దనలో) ఆహా! ఏమా వినయ రసప్రదర్శనము!

చ॥ ధనికునియందుఁ బండితుని • దాపు మహాబలవంతుపొంత స
ద్వినయము స్వర్ణసౌధమున • దింపిన రత్నపుఁదోరణంబలెన్
ఘనమగు సత్ప్రకాశమునఁ • గ్రాలుననంగను వీనియందె నేఁ
గనవయె సర్వరీతులను • క్ష్మాలి వీనికి వీఁడెయీడగున్.

మంత్రి—మణిమంతశ్రేష్ఠీ! నీ వాయాసన మలంకరింపుము.

మణి—చిత్తము. (అనుచు నాసీనుఁడగును)

మంత్రి—(మణిమంతుఁ జూచి) రత్నవర్తక మణిమంతుఁడనని నీవేనా?

మణి—అట్లనే పిల్చుచుందురు.

మంత్రి—నీ వీ నగరమున రత్నవ్యాపారము సేయుచుంటివా?

మణి—చిత్తము.

మంత్రి—ఎంత విలువవఱకు?

మణి—ఏదో ప్రస్తుతమిచ్చటఁ గొంతవఱకే.

మంత్రి—ఆకొంతకే పరిమితియెంత?

మణి—కొంతయే యేమిలెండు? ఇచ్చటను నేఁబది వేలకోట్ల రూప్యముల విలువకు తక్కువలేక నే వ్యాపారము జఱుగుచున్నది. కానిందు అంతవఱకు నష్టము రాకుండా చక్కగా జఱుగుచున్నమీఁద చూడ వచ్చునని ప్రస్తుత మంతటితో విరమించుకొంటి.

మంత్రి—(ఆశ్చర్యముగ మానపాలుఁ జూచి) చూచితిరా! ఈతఁడెంత విలువవఱకు వ్యాపారము సేయుచు సామాన్యునివలె నటించుచున్నాఁడు. ఇదంతయు నిజమా! అనృతమా? యని సైతము సందియముఁ గల్గుచున్నది.

మాన—(వారించి)

మ॥ అవునోయీ! యితనొక్క మోముఁ గనెసూ? • యార్యముప్పొంగఁగా
రవలుం జెక్కిన డిబ్బొమ్మ? యనఁగా • రాణించు స్త్రీచిహ్నముల్
నవలో? నవ్యపు ందరీయగు మరు • న్నారీమణీయొక్క శ్వ
శ్రువా? యంచాసిరిసత్కళ్లొప్పె నితఁడె • ట్లున్నాని సామాన్యుఁడే?

మంత్రి—ఔను. ఇతఁడింత విలువవఱకు వ్యాపారము సేయుట నిశ్చయమే కావచ్చును. కాని ఇంత విలువవఱకు వ్యాపారము సేయు నితండు

తగిన పరివారముతోఁ గూడుకొని జాగ్రతతో మెలంగక మనరాజ్యమునకెన్నఁడు లేని యపకీర్తిఁ దెచ్చుటకుఁ గారణమగుచున్నాఁడు. అందుచే శిక్షాస్మృతి చట్టముననుసరించి యితండు శిక్షకుఁ బాత్రుఁడును ఇప్పటినుండి మనసహాయముపడసి మనకుఁ గప్పముఁ గ వలసినవాఁడునై యుండును.

మాన— శిక్షాస్మృతి చట్టమెట్లున్నను మనము వినికనుచున్న యీతని సన్నడవడికనుబట్టి చూడఁగా శిక్షకేమాత్రముఁ బాత్రుఁడుకాఁడు.

మంత్రి—(మణిమంతుని జూచి) నీవీపట్నములో నింకనెన్నిదినంబులుందువు?

మణి—అడుఁగుచుంటిరి కాన చెప్పుచున్నాను వినుండు. నాకిచట వ్యాపారము చక్కగా జఱుగుచునందు మిక్కిలిలాభమే కన్పట్టుచున్నది. వర్తకమర్మ మొకరితోఁ జెప్పరానిదైయైనను

చం. మనుజుఁడు ప్రాణరక్షణపుఁ • బట్టుననొండె మఱెట్టిపట్టునన్
నినువుగఁ బొంకులాడినను • నిష్కృతియుండు ధరామరప్రభూ
జనములయందు సాధువుల • సన్నిధి కొండియు దేవళంబులం
దున నసృతంబులాడు ఖలు • దుర్భరనారకముక్తి యున్నదే!

అందుచే నిక్కమే వక్కాణించుచుంటి వ్యాపారవిషయ మూలాగునుండగా నాకిచ్చటనుండు దినంబులన్నియు బండితగోష్ఠిచే నిండు సంతోషపూరితంబులగుచున్నవి. ఇంతకన్న నాకు కావలసినదేమున్నది.

గీ॥ అఖిల శాస్త్రపురాణేతి • హాసయుక్త
మైన పండితగోష్ఠిక • న్యంబుడంబు
మీఱి సంతసంబి నున్నె • మేదినందు
నెట్టి మనుజనకైన నె • ప్పట్టునైన.

ఐనను చోరాపహృతముగాని, ఇంకనెట్టి సంకటముగాని తటస్థించకుండునట్లు నామూలధనమును అందుతో నాధర్మపత్నిని నివాసముంచుటకు సర్వజనాభేద్యంబగు బభ్రువుగారి కోటయందేమూలనైనను గొంత ప్రదేశముఁజూపుడు నచ్చట నొకగృహము నిర్మించుకొని యెన్నిదినంబులైనను నిర్భయముగాఁ గాపురముందు. నీకార్యమంతయుఁ బభ్రువుగారి యాదారమునందు మాదంపతుల యదృష్టమందు నున్నది.

మంత్రి— స. ఈవిషయముఁ బభ్రువుగారే యోచించి చెప్పవలె.

మాన—(మంత్రినిజూచి) ఈయనఘుచారిత్రుఁడు తన ధనదారాసంరక్షణామై మనయందుఁ గోరుచున్నాఁడుగాన నాచే నంగీకరింపఁబడినది.

శాస్త్రి—శుభమస్తు.

ఆనం—(తనలో) ఈవ్యక్తి విషయమంతయు నేమో యనుమానాస్పదముగా నున్నది. ఎన్నివిధములఁ జూచినను విజయదత్తుని కుమార్తెల కళలితనియందుట్టిపడుచున్నవి. ఎంతవఱకు నీతని నిజనివాసమెవ్వరుఁ బ్రశ్నింపరు. ఇదేమిపారవశ్యతయో బోధపడదు. అందఱుఁ బారవశ్యమునే మునిఁగి తేలుచున్నారు. కానిమ్ము! ఇపుడు నాకు వచ్చిన యాతురతయేమి?

మంత్రి—(మణిమంతుఁజూచి) వర్తకశిఖామణీ! ప్రభ్వంగీకారమాటచే నీవీయావరణమందుఁగల యీశాన్యభాగమందలి ప్రదేశములో గృహము నిర్మించుకొని యుండవచ్చుఁగాని నీవ్యాపారమునకును దీనికినిగలిపి యెక్కుడుగాఁ గప్పముఁ గట్టవలసినవాడ వగుదువు.

మణి—మీయిష్టము ననుసరించి యెంతకైనను బద్ధుండను.

మంత్రి—(భటునిజూచి) ఓరీ! నీవాదొంగ నొకవారము దినములవఱకుఁ గొ్రునఁదించి యుంచుము.

దొంగ—ఆతురముగ) మణిమంతచెట్టిగారూ! రక్షించండి రక్షించండి!

మణి—(భువుఁజూచి) స్వామీ! వాఁడుశరణాగతుఁడౌటచే శిక్షించి ప్రయోజనములేదు. విడఁచిపుచ్చుఁడు. (దొంగనుజేరి) ఓరీ! నీవెప్పుడిట్టిపనులుచేయక ఇదుగో ఈరత్నమమ్ముకొని బ్రతుకుముపొమ్ము.

దొంగ—చిత్తం చిత్తం. (అనుచు నాతఁడి నరత్నముఁ గైకొనును)

మాన—(దొంగనుజూచి) పో! యింకనెన్నఁడు నిట్టిపనులుసేయకుము. (నేపథ్యంబున ఘంటానాదము ధ్వనించగా నాలకించి) అదుగో గంటయైనది. (సభికులఁగలయఁజూచి) మనమీపూట నింతటితో సభవిరమించుదము. (అనుచు లేచును)

మంత్రి
ఆనం (ఏకగ్రీవముగ) చిత్తము.
శాస్త్రి (అనుచునందఱు లేచుచుండఁగా నవనికజాఱును)
మణి

అవనిక లేవఁగా

ప్రదేశము. మదనమాలినీ యంతఃపురము.

మదనమాలిని యాసీనయై గ్రంథమొకదాని నవలోకించుచుండును. చెలి. శయనించియుండును. అంతలో భూగర్భమున చప్పుడగుచుండును.

మదనమాలిని — (చప్పుడునాలకించుచు విస్మయముగ) ఏమిది? చెలీ!

(అంతలో మఱింతచప్పుడు కాఁగా ఆతురముగలేచి చెలినిసమీపించి దానిని తట్టుచు)

శా॥ ఏమే యిచ్చట గబ్గబంచు నిలకంపింపం దొడంగెం జెలీ!
యేమే వైళమ లెమ్ము లెమ్మటను నాకేమో భయంబౌచునుం
డేమే యెంతకు లేవవేమి! యయయో? యింకేల నే జాగునీ
కేమైనన్మది మొద్దువాఱెనొ కొఁచీ యింకైననుఁ లేవవే!

(అనుచుఁ దాని చేయిఁ బట్టుకొని లేపఁదీసి నిలువఁబెట్టును)

చెలి — (కనులునులుముకొనుచు) ఏమిటమ్మా?

మదనమాలిని — యీచప్పుడేమో యాలకించుము?

చెలి — (ఆలకించి యతిభయంబున తత్తరపడి) అమ్మా? ఈయదురు డేమిటమ్మా? (చేతులు పిసుకుఁకొనుచు) ఇదేమో భూకంపము వలెనున్నదమ్మా?

(అనునంతలో భూగర్భమునుండి పైనున్న తివాసీ యెత్తుకొనుచు మణిమంతుఁడు బైటకువచ్చుచుండును)

మదనమాలిని — (తివాసిపైకి లేచుచుండుటచూచి యాతురముగ) చెలీ పాన్పుక్రిందనున్న నాపిడిబాకుఁ ద్వరగా నిటిమ్ము.

చెలి — (భయవినయములతో) దేనికమ్మా?

మదనమాలిని — ఇం దేమో భూతము వెడలుచున్నది. త్వరగాఁ దీసుక రమ్ము! ఒక్కపోట్టున దీనిఁజీల్చివైచెద.

చెలి — (త్వరగాఁ దెచ్చియిచ్చును)

మదనమా ని — (ఆబాకునందుకొనునంతలో)

మణి — (మునుఁగుగానున్న తివాసీతీసి నిలువఁబడునంతలో)

మదనమాలిని — ఆఁ ఆగుము.

మణి — (తుళ్ళిపడును)

మదనమాలిని—ఎవరునీవు?

మణి—(మదనమాలినిఁజూచి చిఱునగవున) సోదరీ! ఈయుత్తరమును జూచుకొనుము. (ఒకయుత్తరము నివ్వఁబోవును)

మదనమాలిని—(ఆశ్చర్యముగ) ఇదేమి? వీఁడెవఁడో నన్నుసోదరీయని సంబోధించుచున్నాఁడే? చెలీ! ఆయుత్తరమేమో యందుకొనుము.

చెలి—నాకుభయముగుచున్నదమ్మా?

మణి—చెలీ! భయంపడకుము. (మదనమాలినిజూచి) సోదరీ! ఏమీ వి భమము?

మదన:— వెవరవు?

మణి—ఇచ్చటకీ విధిముగా నెవరినిరా నాజ్ఞాపించితివి?

మదన—(యోచించియాశ్చర్యముగ) మదనవతివా?

మణి—మఱెవ్వరనియీావి భ్రమము?

మదన—నీవు నిజముగ నాసోదరివగు మదనవతివే!

మణి—నిజమునకు మాత్రము మదనవతినే కాని ఇపుడు మాత్రము మణిమంతుఁడను నామాంతరముఁ గల్గ ప్రచ్ఛన్నరత్నవర్తకుఁడను.

మదన—రత్నవర్తకుఁడవా? మణిమంతుఁడనువాఁడవా? సరే? యిచ్చటకెట్లురాగలిగితివి?

మణి—నీవీ యుత్తరంబున నేమని యెట్లువ్రాసితివో. అట్లుగా నన్నివిధంబుల సఫలీకృతనై రాఁగల్గితిని.

మదన—నీయీయాగమమున కెట్లు జననీజనకుల నొప్పించితివి?

మణి—నీవీ యుత్తరమున తెలియపరచినంత సులభముగా నొప్పించ వీలుగాకపోయినను నానిశ్చితా మున నొప్పించి రాఁగల్గితి.

మదన—నీనిశ్చితా మేమి?

మణి—నీ పాణిగ్రహీతయే యిందుమూలకముగా నాపాణిగ్రహీత కావలెనని.

మదన—అట్లుపై నాలుగారాదని బోధింపలేదా?

మణి—ఎన్ని బోధించిన నేమి?

గీ॥ వధువుచే నెవ్వఁడిలను బ్ర • ప్రథమమందు
భావమందువరింపగాఁ • బడునోయతఁడె

తనను పరిణయంబాడుచో • ధన్యగాని
యితరమైన తద్వ్యధువు దు • ర్భ్రాదయగాదె?

మదన—ఔనుగాక. అందుకు జననీ జనకులొప్పవలదా?

మణి—నా నిశ్చయమంతయు విస్పష్టపఱచియుండఁగా వారలొప్పకేమి చేయుదురు.?

మదన—నీ నిశ్చయమంతయు నేమనివిస్పష్టపఱచియుంటివి?

మణి—సరె! అదియుఁ జెప్పెద వినుము.

శా॥ నాయందెంతయుఁ బ్రేమలేక నను నం • తంతన్ బడం ద్రోయుచున్
నాయానందమయుండు రోసివిడనీ! • నాసోదరీయు న్గనున్
నాయాబాల్యపు మైత్రివీడి చననీ • నానాధుఁ డామానపా
లాయుష్మంతుఁడె లేనిచో నపుడె స • న్యాసంబె నాపాలగున్.

మదన—నీవు నిశ్చయముగ నానాధునే వరించి యుంటివా?

మణి—నిశ్చయముగ నీకొఱకే వరించియుంటి.

మదన—(ఆశ్చర్యముగ) నాకొఱకా?

మణి—ఔను.

మదన—నిశ్చయము.

మణి—నిశ్చయము. మూడుసారులకును. వేయుసారులకును. నీయాజ్ఞానుసారముగ నీ యభిలాషము నెఱవేర్చుకై నీనాధువరించితి అట్లు వరింపకున్నచో నా మార్గము జననీజనకుల యొప్పుదలమీఁద లభ్యమగునట్లు కన్పించలేదు. ఎట్లో యిప్పటికన్నియు లభ్యమైనవి. ఇఁక నావరణభావ మట్లుంచి భావికృత్యమేదో బోధింపుము. నీవు నాకుఁ దోఁబుట్టువును, వయోజ్యేష్ఠవును వదంపడి మహారాజ్ఞి వగుటచే నిదే నా నమస్కారము సన్న కెయముగఁ గొనుము! (అనుచు మదనమాలిని పాదములపైఁ బడును)

మదన—(మహాసంతోషమున గ్రుచ్చియెత్తుచు) ఆహాహా!

ఉ. సోదరి సోదరీయనెడు • సోదరభావముఁ గల్గినట్టి దే
సోదరియుం బ్రపంచమున • శోధిఁ జూచినఁ గానుపించునే?
సోదరభావమంతయును • సొంపుగఁ గల్గిన యట్టి నిక్కమా
సోదరివీవెనాకు భళి • సోదరి! నిన్మదిమెచ్చితెంతయున్.

(బుజ్జగించుచు) అమ్మా! మన హృదయము లెప్పుడిట్లే యుండవలెను.

గీ. ఒక్కతల్లి కడుపునఁ బోఁగి • యొక్కతల్లి
మెసవు నాహారసారంబు • మెసవి ధరణి
నొక్కచో జన్మమంది పెం • పెక్కునంత
నేవరికెవరంచు నన్యంబు • నెంచదగునె?

ఆరీతినుండక నీవుచేసినదంతయు నా కత్యానందమైనది. అమ్మా!

ఉ. సేమమె? తల్లిదండ్రులకు • సేమమె దాదులకెల్లయర్ ? జెలుల్
సేమము నొందియుండుదురె? చిత్రము లందొక యప్పుడైన నా
సేమము ముచ్చటించెదరె • చెప్పుము? హంసశుకాది పక్షులా
రామమునందు మోదమున • రాజిలునే? శుభమే సమస్తముర్.

మణి—(వారించి) సోదరీ! అంతయు శుభమే. ఇఁక నా విచారమువీడి భావికృత్యమేదో బోధింపుము. నా హృదయమందుకై త్వరపడుచున్నది.

మదన—అమ్మా! నీ యీరాక కెంతయో సంతసమేయైనది కాని నీ వచ్చు నిశ్చయము నాకెఱుకసేయకయే వచ్చితివేల? నీవు రాఁబోవు ముందు నాకొక లేఖవ్రాయుమని యీలేఖ ముఖంబుననీకుఁ దెలియపఱచితినా లేదా?

మణి—తెలియపఱచినను నేనీకార్యారంభసంరంభంబున నదియెల్లయు మఱచితి. నాయీస్వల్ప నేరము సైరింపఁదగు.

మదన—సైరించు టెట్లున్నను నీవాలాగు నొనర్చుచో నీప్రయత్న మిఁక నుడుంగమని మఱలఁ దెలియఁజేసి యుండెడిదిదా. ఆలాగు నొనర్పమి యిప్రుడీకార్య మెంతముప్పునకు హేతుభూత మగుచున్నదో కంటివా?

మణి—నాకిందున ముప్పేమియుఁ గన్పించుటలేదు.

మదన—ఓసి పిచ్చిదానా!

సీ॥ జననియు జనకుఁడు • మనవారలొటచే
గణితరత్నాదు • లందినావు
సాహసౌదార్య ములే • స్వకస్మృతులొటచేఁ
బ్రజలందు సత్కీర్తిఁ • బడసినావు

జనవశీకరణంబు • ఘనమైన జమాటచే
క్షితిపాలు వశవర్తి • జేసినావు
పనివారలెల్లను • ధనవశులౌటచే
భూగర్భమునఁ ద్రోవఁ • బొడిచినావు
గీ॥ కాని నీవిట సేయురా • కలకునోండె
పోకలకునోండె శక మే • పుడమి నేరి
కంటఁ బడకుండఁ జయింపఁ • గలుగువెల్ల?
చెవులుగోడకున్నట్లుఁ గం • డ్లవనికుండు.

మణి—(వినుఁగుగ) ఐనచో నిప్పుడీ పనున దేమి?

మదన—వేతేమున్నది! నీయీరాకపోక లెవరికెఱుకపడకమున్నె శీఘ్రముగ నింటికేగుము.

మణి—

చం. సరిసరి! బాగుబాగు! చెలి! • సంగతినంతయు విన్నునంటివా?
సరసపుఁ బల్కులో? యివి ని • జంబుగ భీరుతనంపుఁ బల్కులో?
యరయుఁగ శక మ— డినె? • యాహహా! సోదరి! యెంతఘోర మీ
వరయఁగ నింత...ంబిటి • వైన యిదేమిటి తెల్పచెప్పవే?॥

మదనమాలిని—

శా. ఏమో! యిప్పటి కామనస్సటులనా • యూహఁ గల్పించె ని
ద్దీమాంబుఁ దలంప నెల్లయుఁగదుర్ • హేతుంబమైతోఁచె, నా
కేమే లోపము నిక్కముగ్గనఁగఁ బ్రా • ణేశుండెదో యీజగ
తామాన్యాంశమునెంచి నన్నిటుల బం • ధనేసె నంతేకదే?
ఉ॥ నేఁనచేయునీ? మనకు • చెందినలోపముదేమి నాథుఁడెం
తో సరియైన ప్రేమమున • నొప్పినచాలదె? యిట్టులే మహా
భానురలీల నొప్పెడిని • భావముగాదిఁకనల్లయిప్పుడా
చేసిన యూహలేమియును • చెల్వ్యగనీవికనింటి కేగుమా?

మణి—(ఖిన్నవదనమున దుఃఖము సూచించుచు

మ. అదుగో! సారెకునింటికేగుమని ప • ల్కెడంగ సంభావ్యమే
యెది నాకిల్లోకచోట నన్యముగ! నీ • వేచెప్పు? లేకున్న నీ

యదియిూయిల్లనిచూపుగీ చూచెదను నే • నంతేకఁదే? యిందు నీ
వెదియున్నెరిఁగొనకున్న కన్నులెడనే • నేమంటినో కంటివే?

మదన—(మణిమంతునొద్దకుచేరి బుగించుచు) పిచ్చిదానా! నాయంత
సోదరినీకుండఁగా నీ కంతయు సర మేలగీ నీవందుకై యిసుమం
తయు వంతఁజెందకుము ? కొంచెమాశయ్యపైఁ గూర్చొని భావి
కార మూలోచించుకొందము రమ్ము? (అనుచు మణిమం
తుత శ పై నాసీనయై చెలిఁజూచి) నీవును భావికార్యమును
గుఱించి ప్రస్తుతాచరణీయమేదియో యోచించుచుండుము.

చెలి—సద్యస్కాల ఫలావాప్త్యంశపుటూహాపోహములకెల్లయు నీవే
సమర్థవు. నావల్ల నదియుఁగాదు. అంతలో విరక్తిఁజూపుటయు
నాచేతఁగాదు. నీవే యోచించుము?

మణి—(మందహాసము సేయుచు) చె ! ఉండుండి బలేమాటవేసినావే?

మదన—(మందహాసముచేసి సాలోచనయై తనలో) ఏమియోచించుటకు
నేమున్నది.

మ. పతిచే నాకిప్పుడెంతమాత్రమును లో • పంబెందు రాకున్న, మ
త్పతియిూ చేసిన కృత మేయిఁకను సం • భావ్యంబటంచందఱుగ్
బతులీకృత మెు చేయరా? సతులెడగ్ • బంతంబుగాఁగట్టి? యీ
గతిగానే- గ్రృశింపరే సతులికగ్ • గాంతారవాసంబలెగ్.

అందుచే నెక్కుడు గౌరవంబున కాస్పదంబుఁ బరపురుష వీక్షణా
మహాదోషంబున కనాస్పదంబునై యుత్తమోత్తమమగు నంతఃపురవాసము
స్త్రీలకుండిన నుండుఁగాక. లేనిచో లేకపోవుఁగాక! నిరంతర భార్యామనో
పరిశీలనా ప్రవర్తకు సంసారవిధి విధానంబులెల్ల మాని పరస్ప మన
స్స్పర్ధాదులచే నైహికసుఖాదులఁ జక్కగ ననుభవించనేరక లేనిపోని
యిట్టికట్టడితనంబుల కొడిఁగట్టుచు దుఃఖభాజనులగుఁ బురుషులీమహాప్ర
పంచంబున నెందఱోయుందురు. మఱియుఁ దమయం దిసుమంత యపోహ
మారోపించుమాత్రమునే పురుషుల నంతటితో రోసి వారియసహ్యము
నకుఁ బాత్రలై వారిపెట్టిదంపు టిట్టికట్టడితనంబుల కోర్వనేరమి వారినెదు
రాడుచు లోకనిందయు మహాదుఃఖముఁ బొందుచు నుభయవంశాపకీర్తి

నిలయులై సర్వసౌఖ్య ప్రదాపక సంసారవినాశినులై స్త్రీలు సైతము నీమహా ప్రపంచంబునఁ దప్ప నెందఱో యుందురు. అట్టి స్త్రీ పురుషులకందఱకు నవిచ్ఛిన్న సౌఖ్యాస్పదంబగు సంసారసుఖ మనుభవించుట కీమదనమాలినీ మానపాలుర చరిత్రమే మార్గదర్శియౌనట్లు నొక కపటనాటకమాడుచు స్త్రీ సామర్థ్యమిటిదని వెల్లడించెదఁగాక, ప్రతి స్త్రీ పురుషులకు నానంద దాయినగుదుఁగా. (ప్ర) చెలీ!

చెలి—(తనలో) అదుగో మఱలనేమో క్రొత్తపన్నుగడయే పన్నినట్లున్నది. (దగ్గఱకుచేరుచుఁ బ్రకాశముగ) అమ్మా! ఏమిసెలవు?

మదన—మాయిర్వుర ప్రతిరూపములు క్షణమాత్రమున నీచాతుర్యమంతయు వెల్లడియగునట్లొక చిత్రఫలకముపై చిత్రించుము.

చెలి—చిత్తము.

మదన—చిత్రమనుచు నికనిట్లు నిలుచుండుటకూడదు. ఇప్పుడే యీకార్యము పూర్తికావలె.

చెలి—సరే. (అనుచుఁ దగుపరికరములు సిద్ధముచేయుచుండును)

మదన—(మణిమంతుఁజూచి) ఇఁక నీవులే . (అనుచు మణిమంతు చేయిఁబట్టుకొని యీవలకువచ్చి) ఇదిగో యిప్పుడది మనయిట్టి ప్రతిరూపములఁ జిత్రించుతఱి పు నన్నొకముగ్ధ మోహనాంగిగా భావించి యొక మహాకాముక పురుషునివలె నాయందు మోహాంతరదృష్టులఁ బ్రసరింపఁజేయుచుండవలె.

చెలి—(సంసిద్ధయై) అమ్మా! మీారిక సిద్ధముగనుండుఁడు.

మదన—ఇదిగో సిద్ధమగుచున్నాము సోదరీ! సిద్ధముగనుంటివా?

మణి—నీవుండురీతి నీవుండుము.

మదన—నాయుండుటెంతసేపు ఇదిగో! (అనుచు లతయగు నొయ్యారిగా నిలువఁబడును.)

చెలి—(మందహాసము సేయుచు) వాహ్వా!

మణి—(మదనమాలినికి కుడిప్రక్కనుండి వెనుకగా దానియెడమ బుజముపై నొకచేయియు దానికటిలముపై నొకచేయియునుంచి దాని ముఖముఁ బ్రేమంపుదృష్టిని చూచుచుండును.)

చెలి—(వారల ప్రతిరూపములఁ జిత్రించినట్లభినయించి వారలతో) నా పని పూర్తియైనది. యింక మీయిష్టము. (అనుచు నావలకుఁ బోయి కూర్చొని పఠమును దిద్దుచుండును)

మదన—(మణిమంతుతో) అమ్మాయీ! ఇప్పుడిచ్చటకు నాథుఁడువచ్చు సమయమగుచున్నది. ఇంకెంతమాత్ర మాలస్యముగాకుండ శీఘ్రముగ నీ నివాసమునకు నీవేగుము. నీవెనువెంటనే యీచెలినంపుచున్నాను పొమ్ము. ఇఁకనెందుకు నాకపటనాటక మెంతవఱకు సాగనున్నదో అంతవఱకు నిశ్చయముగ సాగనిచ్చెద. నీవందుకై యేమాత్రముఁ జింతింపఁబనిలేదు.

శా॥ ఏనో యీకపటంపు నాటకములో • నెచ్చోట కథానాయికన్
నానాథుండును నట్టినాయకుఁడగున్ •
(తాఁజేయుపని సైతముమాని తన్నుఁజూచు చెలినిజూచి సుస్మితముగ)
నైరాశ్యత్వముఁ జేఁగఁబో।
కేనీవిందలి ముఖ్యపాత్రమవె మణిమంతుఁజూచి)
నూ • వేనీవు నిష్ఠిట్లనే
యై, నాయీపని పూర్తియాపిదపఁ బెం • డ్లాడీవునన్నొప్పలేదా.

(అంతలో నేపథ్యంబున దూరముగ ఘంటానాదముః ధ్వనించును)

మదన—(ఆలకించి) అదిగో గంటయైనది. ఇఁకనాథుడు సభవిడి యిప్పు వచ్చును. సోదరీ! ఇఁకనీవు శీఘ్రముగఁబొమ్ము.

మణి— తత్తఱపాటుతో భూగర్భమునుండి నిష్క్రమించును)

చెలి—(మదనమాలినొద్దకుచేరి) రాజ్ఞీ! దిద్దుపాటుసైతము పూర్తియైన విచూడుము. (అనుచుఁబఠముఁజూపించును)

మదన—(చూచి) బలే! బాగున్నదికాని. ఈ లము శుభ్రపఱచి యీరీతి వాసీని యథా తినుంచుము. ఊఁత్వ గా.

చెలి—(అట్లుచేయఁబిదప)

మదన—ఇదిగో! ఇఁకనీవుమా పెండ్లికాలంబున మాభార్యాభర్తల నిర్వురి ప్రతిరూపములుఁగలిపి చిత్రింపఁబడిన యీచిత్రపఠము దెమ్ము. దేనికని వృథాప్రశ్నములిడక నీకనుండి నేనెప్పుడేమి యీనతిచ్చు

చుందునో అప్పటికప్పుడేయది యచ్చుగులమీద జఱుగుచుండ వలెఁగాని యెంతమాత్రము నాలస్యముకారాదు.

చెలి—చిత్తము. (అనుచు నాపత్రముదెచ్చి యివ్వఁబోగా)

మదన—ఇదిగో దీనిసైతము నీయొద్దనుంచుకొని, యిదుగో అనుచు దన చేతిలోనుండు పత్రముసైతము దానిచేతికొసంగి దానిచెవిలో నేమోరహస్యములు చెప్పుచు మానపాలుఁడు వచ్చునట్టికిడి యాలకించి కోపముగ) అటుగో? వారుసైతము వచ్చుచున్నారు. పొమ్ము. దూరముగఁబొమ్ము. (అనుచు దానినావలకు గెంటు చుండును)

మాన—(ప్రవేశించుచు నాశ్చర్యముగ) ఇదేమి?

మదన—(ఉలుకుపాటున వెనుకుమఱలి యాతనికభిముఖయై) మనోహరా! వందనము.

మాన—మనోహరీ! దేనికై నీచెలిని కోపించుచుంటివి.

మదన—(ఖిన్నవదనయై తనలో) హాపరమేశ్వరా! ఇప్పుడీమనోహరు ప్రశ్నమునకుఁ బ్రత్యుత్తరమేమొసంగుదు? కృత్రిమకోపము వహించి దానినట్లా నావలకుగెంటితి. ఇఁకకృత్రిమభాషణమెట్లాడనేరాడు? విధీ! నిరంతరసత్యవచోనిరతయు నహర్నిశపతిస్మరణాలంకృతహృదయపంకజయు. నగునే మదనమాలినీ యను దానినే మహాపండితసందోహభూయిష్ఠంబు భరతఖండంబున సత వచోశీలగ జనింపజేసితివో, ఆమదనమాలిని యాపండిత సందోహము సహా పడునట్లు నాభరతఖండంబుననే, ఆసత్యవచోశీలత్వమే తనభర్తృదుటనే దూఱముగ వోనాడి యిపుడసత్యమాడగడంగినది. మఱల జంకుచున్నది. జంకుచుండియు, మఱల నసత్యమాడుటకే కృతనిశ్చయురాలగుచున్నది. ఇట్టి యీమదనమాలినీ దుష్కృత్యాచరణము లోకహితార్థమైనను మహాపవిత్రమైనదగుఁగాక.

మాన—మనోహరీ! నాయీస్వల్పపుఁబ్రశ్నమునకే సదుత్తరమీయ సందేహించెదవేల?

మదన—సందేహింపఁదగినదైనది సందేహించుచుంటి.

మాన— ఏమది?
మదన—ఏమైనను మీరావిషయముఁ దర్కింపకుఁడు.
మాన—తర్కింపనీయక నే చెప్పరాదా?
మదన—నామనవొకటంగీకరించిన చెప్పఁదగు.
మాన—ఏమామనవి?
మదన—నేనా చెప్పఁబోవు విషయమందెప్పు డె నైర్మల్యమును దమరు తమహృదయమునఁ జేరనీయనని ప్రామాణిక మొనర్పవలె.
మాన—ఎవరు?
మదన—తమరు.
మాన—(కించిత్కోపమున) ఏమీ? నీకొకవిషయమందు నేనుప్రామాణిక మొనర్పవలెనా? (చెలినిజూచి) ఏమే: ఏమీ? సమాచారము!
చెలి—(మదనమాలినిఁజూచి భయమభినయించు చుండును)
మాన—(ఆశ్చర్యముగ) ఏమీ! విస్మయములు?
మదన—మనోహరా! కోపింపకుము! ఏమైనను సర్వసవిస్తారముఁదెల్పెద.
మాన—తెల్పుము.
మదన—(తనలో సవిచారముగ) ఇప్పుడేసత్యముగ నసత మాడవలసిన సమయము; ఏమి చేయుదు? నాకునోరాడుటలేదు. దైవమా!

ఉ॥ దేనికొ? యింతగాను కడుఁ • దీవ్రభయంబొనగూర్చితో నస
త్యానికిఁగాదె కాలమిది • యందఱు సత్యమెపల్కుచుండిరే!
పోని యసత భావ మన • భూరిభయంబె వహించునట్లున
న్దేనికొ చేసి వుసరె • దేనికినన్గ్రహబంధఁ జేయుటల్.

లేక పరీక్షా మిట్లుచేయుచుంటివా కానిమ్ము? నాయొనర్చి చూపఁబోవు నీస్త్రీమార్ధ్యము. స్వప్రయోజన కత్యముగాదు. లోకహితార్థమగు సుప్రయోజన కృత్యము. ఇట్టికృత్యమందెట్టి నీవరీతులకు లొంగను.

మాన—ప్రేయసీ!
మదన—(మానపాలుఁజూచును)
మాన—చెప్పెదనని మఱల దేనికీ సంశయము?

మదన—(తనలో ఏమని చెప్పుదును? అసత్యమాడుటకు నోరాడుట లేదు.
(చెలినిజూచి) చెలీ! నీవే చెప్పుము. భయ మేమియు లేదు చెప్పు
(మానపాలుఁజూచి) మనోహరా! ఇటనాసీనులుగండు?

మాన—(ఆసీనుఁడగును)

మదన—(చెలినిజూచి) ఆకథయంతయు నేనును సవిస్తారముగ విన లేదు
చెప్పుము. (అనుచు మానపాలుని వెనుక చేరును.)

చెలి—(తనలో ఈమెనాతో ముచ్చటించు నప్పుడున్నంత ధైర్య ము
నిప్పుడు లేదు. కానిమ్ము నేనే యీపనినంతయుఁ జక్క ము
పూర్తి చేసెద. (అనుచు మదనమాలినొద్దకు చేరి వినయము గ
అమ్మా! ఇప్పుడైను శ్రద్ధగ వినుము!

చం॥ ఇది మీ యిర్వురి చిత్రరూప ఫలకం • బిద్దాని నట్లుంచు? నీ
కెదియు భేదముగాక సర్వవిధులం • దీవే యిదానంగ భ్రాం
తిదమై యెవ్వతో వైశ్యకామినట యీ • దీనందుఁ దద్వైశ్యు
గదియం జేరెదు న మగ్ధ లెన్నై • క్రొల్చుండెఁ జిత్రంబు నా

మాన—ఆవైశ్యుఁడెవరు? ఆవైశ్య కామినెవరు?

చెలి—(లజ్జాభయములు సూచించుచు మిన్నకుండును)

మదన—అడుగుదానికి సమాధానముఁ జెప్పవేమే?

చెలి—చెప్పుచున్నానమ్మా! ఆవైశ్యుఁడొకరత్నవర్తకుఁడఁట. మణిము
త్తుఁడనువాడట. ప్రభువుగా యనుగ్రహముపడసి మనకోట
యందే యొక గృహము నిర్మించుకొన్నాడఁట.

మాన—ఆసమాచారమంత నీకెట్లు తెలిసినది.

చెలి—నాచెలికత్తె యొకతె చెప్పినది.

మాన—మఱొక చెలికత్తె యిచ్చట కెట్లు రాగల్గె?

చెలి—ఎట్లు రాఁగల్గు? ఆగవాక్షమునుండి యావణిజుల యుదంతము
తయుఁ జెప్పి నాపరము నిచ్చినది.

మాన—దానికీపర మెట్లు లభించినది?

చెలి—అప్పుడప్పుడదామణిమంతుని భార్యయగు దాని యంతఃపురము
కేగుచుండెడిదట. అప్పుడామెను చూచునప్పుడెల్లయు రాజ్ఞి
యని భ్రమపడుచు గృహబంధయగు రాజ్ఞికై టకు రావీలు లేదు

గదాయని సమాధానపడుచు నిదొక చిత్రమని యామెను ప్రాధేయపడి రా చిత్రపఠము సైతముఁ దెచ్చి చూపెదనని యామెకు వాగ్దత్తమొసంగి యామె నొప్పించి యామె భర్తతోఁ గూడుకున్న యీ చిత్రపఠము తప్ప వేరొండు లేదని యామె యీపఠమునిడఁగా. దీనిగైకొని యత్యాతురముగ నీగవాక్షము నుండి నాకీయుదంతమంతయుఁ జెప్పియిచ్చిపోయినది.

మాన—(తనలో) ఇది చెప్పినదంతయు సత్యముగనే కన్పట్టుచున్నది.
(ప్ర) ఏదాపఠము ? ఆరెండు నిటు తెమ్ము.

చెలి—(అడుఁగులు తడబడునట్లు వచ్చియిచ్చి ప్రక్కకు తొలఁగును)

మాన—(ఆపఠములరెంటిఁ బరికించుచు) ఇది నిజముగా మణిమంతుఁ బఠము. ఇదో నాది. ఇది నారాజ్ఞి. ఇది? వీనిభార్య యా ?
ఏమీ యీచిత్రము ! రాజ్ఞీ ! చూచితివా ?

గీ॥ రూపమొండె వేషంబొండె • రూఢిమెరసి
భేద విరహితమై నీకు • వేరుగాక
చెలువుఁగాంచుచు నున్నదీ • చిన్నదిందు
నింతకన్న నాశ్చర్య మెం • దేనిఁ గలదె॥
చూడుము. (అనుచుఁ బఠములఁ జూపఁబోవును.)

మదన— వారించి నేను చూడను.

మాన— ందుచే ?

మదన—ఎందుచేతనో చూడఁ దలంపకే మొదటినుండియు నెంతో కుతూహలపడుచున్న నాచెలిని సైతము నిరసించుచుంటి.

మాన—(సాలోచనముగ) ఓహో ! అదియా కారణము ? రాజ్ఞీ !
యిది పరపురుష సంబంధమనియేనానీసంశయము ?

మదన—(చిఱునగవున) గుణగ్రహణ పారీణులగుఁ దమకు తెలియ సంశ మేముండు ?

మదన—(మందస్మితము సేయుచు సాక్షేపముగ) ఓసి పిచ్చిదానా ! ఇంత మాత్రమునకే నీసతీత్వమునకు భంగమేమి ?

గీ॥ సతులు సైతము దమరతీ • సదనములను
కృష్ణలీలాది పఠము లీ • క్షించుచుంద్రు

నీవుసైత మట్లొ నీల • నీరదాంగు
జెయిదములన్నిఁ జూడవే • చెంగలించి॥

మదన—మనోహరా ! మీరట్లు నుడివిన నే నేమిచెప్పఁగల ?

గీ॥ సతులకెల్లను స్వపతి పీ • ఠుణమునొండె
స్వాశమనో దైవ రూప పీ • ఠుణమునొండె
ఘనసుధీధరా మరసు పీ • ఠుణమునొండె
యొప్పు నితరమందదిగొప్ప • తప్పుగాదె॥

మాన—రా —ఆ॥ తప్పునొప్పునెంచఁ • దనస్వాము యందొప్పు
స్వపతియందునొప్పఁ • బడునె చెపుమ !
మానహానియొండె • ప్రాణహానియునొండె
స్వపతియాజ్ఞమీఱఁ • జనదుసతికి॥

మదన—ఓహో ! యాజ్ఞయనుచున్నారా ? మీరు దీనిచూడుమనుట యాజ్ఞార్థకమేయగుచో నింతఁదనుక మిన్నకుందునా ? యిటిండు

మాన—ఇదిగో ! చూడవే పిచ్చిదానా ! (అనుచుపటములిచ్చుచు)

ఆ॥ ఇ చిత్ర మెప్పు • డీవు నే నెకాదు
పృథ్వినెట్టివారు • వినియుఁగాని
కనియుఁగాని యుండ • రనియె చెప్పఁగవచ్చు
నింతకన్న చిత్ర • మెందుకలదు ?

మదన—(పటములఁబరిశీలించుచు) నిజముగఁ జిత్రముగనేయున్నది. కాని చెలీ ! దీనిపేరేమి ? నాపేరేనా ?

చెలి—(చిఱునగవున) పేరుమాత్రము నీపేరుగాదులే, శృంగారవతట.

మదన—(ఆశ్చర్య ముగ ఏమీ ? శృంగారవతియా ?

చెలి—ఔనట.

మదన—ఏమీలోకవిపర్యాసము ?

మాన—ఇందులోకవిపర్యాసమేమున్నది. ?

మదన—లేకేమున్నది? ఒక్క వైశ్యకులాంగన కింతటి సౌందర్యము నింతటి నామధేయమునా?

మాన—(మందహాసము సేయుచు సాక్షేపముగ) లేక నీవొక్కదానవే యీప్రపంచమున కంతయు నుట్టిపడివచ్చితివనుకుంటివా?

మదన—ఇంతకుముందు మీరట్లేయనుకొంటిరని నాభావము.

మాన—ఇదిగో నీవు సందువచ్చిన యెత్తిపొడుపుమాటలు సంధించుటకే యత్నించుచుందువుగాని (అర్థోక్తిలో)

మదన—(వారించి) అదిగో నామాట యెత్తిపొడుపు మాటనుచున్నారు. ఎట్టి మాటైన నిందబద్ధ మేమున్నది?

చం॥ వనధిని నీటిబెట్టయును • బక్షులసఖ్యమునందుఁ జెట్టయున్
దనుజులయందు శాంతమును • దాపసులందున గోపభావమున్
గణికలయందుఁ బ్రేమయును • గాంతలవ్యగ్రతి నిశ్చితామున్
బనివడికల్గినన్ నిమిష • మాత్రమునే యవియెల్ల వీడెడున్.

కాని,

చం॥ ధరపదనైన యాయదనుఁ • దప్పకనాటిన విత్తనం బలెన్
బురుషుడు పూర్ణయౌవనముఁ • బొందిన యప్పుడు వానిమోహపుం
దెరువగుదృష్టులందునొక • దివ్యపు జవ్వని కానిపించుచో
నరయఁగ నెం కావలయు • నంతయుఁ గాకది రిత్తవోవునే?

మాన—(సుస్మితముగ) ఆహా ప్రేయసీ! నీయుపమానోపమేయముల కొంతయు నెప్పుడు సంతసమే కలుగుచుండుఁగాని,

ఉ॥ యౌవనుఁడైన, నెక్కుడు ధ • నాఢ్యుఁడునైన, మహాబలుండునై
నా, వరసద్వివేకమున • నారయ శోభిలుచుండు పూరుషుం
డేవిధినైన నె యిన • నేకడుచక్కనిదౌచు నేమహా
యౌవని కానిపించినను • నాత్మదలంప డితఃపరంబుగన్.

అందుచే నీవావిషయమున నసంశయాత్మవై యుండుము. నేఁ బోయివచ్చెదను. (అనుచు లేచును)

మదన—ఏమో మీదయ కాని అప్పుడే పోయెదరా?

మాన—ఔను నాకావలతొందరపని యున్నది. అందుచే నిప్పుడే పోవలయు కాని ఆవర మెవ్వరిదో వారిది వారికి శీఘ్రముగా బంపి వేయుము.

మదన—మనపరము సైతము వారుకోరియున్నారేమో?

మాన—(నిష్క్రమించుచు) అదియుఁబంపుము. (అనుచు నిష్క్రమించును)

మదన—(ఆతఁడు పోయెనా లేదాయని కొంచెమాతఁడు పోవుమార్గము బరికించి కవాటబంధధ్వనికాఁగా ధైర్యముగ నీవలకువచ్చి) చెలీ! ఏదెట్లున్నను బొంకు బొంకుటలో బలే మొనగత్తెతనమునే బొంకితివే.

చెలి—సత్యశీలవగు నీవు జంకి నేను జంకిన కార్యసాఫల్యమెట్లగు?

మదన—శృంగారవతియని సమయస్ఫూర్తిగ చక్కని పేరిడితివి. నీకట్టి పేరెట్లు తోఁచినదే?

చెలి—మీసహవాసబలమే అట్లు తోఁచఁజేసినది.

మదన—మంచిది. కాని, నీవిప్పుడే యీభూగర్భమునుండి నిష్క్రమించి ప్రచ్ఛన్నముగ నాథుని వెన్నంటి యెప్పటిసమాచార మప్పుడు నాకు తెలియఁ జేయుచుండుము.

చెలి—చిత్తము.

మదన—మఱొకసంగతి.

చెలి—ఏమది?

మదన—ఈయుదంత మంతయు మదనవతికి సైతముఁజెప్పుము. పొమ్ము శీఘ్రముగఁ బొమ్ము.

చెలి—ఇదిగో యిప్పుడే పోవుచున్నాను. (అనుచు భూగర్భమునుండి నిష్క్రమించుచుండగా

మదన—ఈదారమెంత రమ యముగ నున్నది. (అనుచు భూగర్భద్వారము ంగిచూచుచుండగా)

(అవనికజారును.)

(వెలుపల)

మాన—(ప్రవేశించుచు) ఎవరిచట?

భటు—(ప్రవేశించి) ప్రభూ! ఏమి సెలవు?

మాన—నాయాజ్ఞయని మంత్రిశేఖరు నిచ్చట శీఘ్రముగఁ బిల్పుకరము.

భటు—చి ము. (నిష్క్రమించును)

మాన—(తనలో) మణిమంతు రత్నాపహరణ దినము మొదలుఁ బ్రచ్ఛన్నముగ నగరమందు వర్తింపవలెనను బుద్ధియిదివరకే వాడని

యున్నది. దానికి తగినట్లు మణిమంతుఁ బత్నియు మత్పత్నియు రూపురేఖావిలాసాదుల భేద విరహితులౌట, మిగుల నాశ్చర్యముగ నున్నది. ఈ విషయమందుఁ బ్రత్యక్ష స్వరూపదర్శనమున సంశయ నివృత్తిఁ జేసుకో బుద్ధియు వొడముచున్నది.

(మంత్రిరాకడజూచి) ఓహో! వచ్చితివా! మంచిదిరమ్ము.

మంత్రి —(ప్రవేశించి) నన్నిప్పు డిచ్చటకుఁ బిల్పించుటేల?

మాన —మంత్రిసత్తమా! ఏలయని ప్రశ్నించెదవేమి?

శా॥ రాజ్యంబేలు నరేంద్రుఁ డప్పుడు దా • బ్రచ్ఛన్నరూపంబుతో
రాజ్యంబందుఁ జరించుచుం జనులచ • ర్యల్చూచి యెవ్వారలో
పూజ్యుల్ దుష్టులు నెవ్వరో యనుచు స • ద్బుద్ధిన్విచారింపనో
"రాజా ంతేనరకంధ్రువం" బనెడు సం • ప్రాచీనలోకోక్తిమై.

మంత్రి — ‹గాక. మనసురక్షితరాజ్యమం దట్టి విచారమనవసరము.

మాన —వాకడు మాట్లాడకుము. మొన్ననేకదా మణిమంతు రత్నాపహారణము జరిగినది. ఇక నేనావిషయమునందు ప్రసక్తుడనై యుండెద నేవచ్చుదనుక రాజ్యముఁజక్క జూచుచుండుము. పొమ్ము. ఇదినాయాజ్ఞగా భావింపుము.

మంత్రి —చిత్తము (అనుచునిష్క్రమించుచుండగా మానపాలుడు నొక వైపుగ నిష్క్రమించును.)

ఇది తృతీయాంకము.

శ్రీరస్తు.

సతీ శృంగారవతి.

చతుర్థాంకము

ప్రదేశము:—బహిరంగము.

[మానపాలుఁడు ప్రచ్ఛన్న బ్రాహ్మణ వేషమున ప్రవేశము]

మాన—(ప్రవేశించుచు) (తనలో) ఇప్పుడు నేధరింపఁదగిన వేషమునే ధరించితి. కాని ప్రకృత మెచ్చటనుండి పరిశోధనమున కారంభింపఁదగు ?

సీ॥ సర్వవర్ణంబుల • జనులును స్వాకులవృ
త్తుల నుందురో లేదొ! • తేల్చఁగనుదొ?
అస్మదీయోద్యోగు • లందఱుం దమరిరీ
తుల నుందురో లేదొ! • తేల్చఁగనుదొ ?
జారచోర్యాది దు • ష్కరణులుఁ దత్కృతిఁ
దోలఁ యుందురో లేదొ! • తేల్చఁగనుఁదొ ?
సతిపతు లనురాగ • యుతులౌచు ధర్మరీ
తులనుందురో లేదొ! • తేల్చఁగనుదొ ?
గీ॥ ఏదియును గాక మణిమంతు • నింటికేగి
దానినే తేల్చఁగాంచుదో? • దానికేమి!
యెప్పుడో చూడనగు నిప్పు • డేను గోట
లోని భటుల జాగ్రతఁగనఁ • బూనువాఁడ.

ఇదియే నా ప్రకృతారంభోచితకృత్యము.

(అనుచు నిష్క్రమించును.)

(అవనిక లేవగా)

మదనమాలిని—(ఆసీనయై యేదో గ్రంథ మవలోకించుచుండును.)

మణి—(భూగర్భము నుండి ప్రవేశించుచు) సోదరీ!

మదనమాలిని—(త్రుళ్ళిపాటున వెనుకకు మఱలి) ఏమి విశేషము?

మణి—సీ॥ నాయకుం డేలొకొ మంత్రి • కీయమేయ
రాజ్యభరమెల్ల నిడి తా • స్వరాజ్యమందు
నెల్లెడలను రహస్యంబు • లెఱుఁగఁగోరు
నిశ్చయముఁ జేసుకొనెనట • నేఁటిదినము.

మదనమాలిని—(ఆశ్చర్యముగ) అట్లనా?

చెలి—(అంతలో భూగర్భమునుండి బైలువెడలి ఆతురముగ) అమ్మగారూ!

మదనమాలిని—
మణి— (చెలివైపునకు మఱలుదురు)

చెలి—ఒక బ్రా ఁడిపుడు ప్రభువుగారి యంగుళీయక మానవాలుగఁ జూ చు రాజాజ్ఞయని భటుల నందఱ నెట్లో తప్పించుకొనుచు (మణిమంతుని జూపుచు) ఈ భర్తృదారిక యుద్యానవనంబునఁ బ్రవేశించుచున్నాఁడు. నే నాతని దూరమునుండి పరీక్షించి చూడఁగాఁ దప్పక నా వ్యక్తి ముఖవిలాసాదు లేమి? వాగ్వైఖరియేమి? ఇది యది యననేమి సమస్తవిషయంబులును మన మహీపాలునకే పోలియున్నవి. మఱియు నట్టి యంతఃపురోద్యానంబులఁ బ్రవేశించు నంతటి సాహసము శ్రీవారికే తప్ప మఱెవరికుండు?

మదనమాలిని—(శిరముఁ బంకించుచు) నిశ్చయము. సరే మనమందరము నిప్పుడే వెళ్ళి చూచెదమురండు. (అనుచు లేచి భూగర్భమున నిష్క్రమించుచుండఁగా వరుసగ వారు నట్లే నిష్క్రమించుచుందురు.) (అవనికజారును)

(అవనిక లేవఁగా)

[ఉద్యానవనమునఁ బ్రచ్ఛన్న వేషుఁడగు మానపాలుఁడు ప్రవేశించుచు]

మాన—(తనలో) ఆహా !

మ॥ ఇదె కాంచోలును మంత్రిపుంగవుఁడు నాఁ • డేర్పాటుఁగావించి న
ట్టిదియా నా మణిమంతుఁజోటు? భళి! యే • తేవర్ణ్నకాశించుచు
న్నది? వాహ్వా! ఇది వానిదై నవనమై • నవ్యాకృతినొందె నూ?
అదిరా! ఏమిర! నీదు చాతురి! భళీ! • అర్యం శివం ణీ.

(దిక్కులు పరికించుచు సంతసముగ) ఆహాహా ! మిరా మణి
మంతా! వైశ్యుడవైనను నీవీ వనమునందు నేర్పాటుఁ గావించిన నవీనవ
తు లతి శ్లాఖ్యంబులు గదా? ఏదెట్లున్నను జౌరా? ఈ వేదికలఁగా
చుచో నాకు మిగుల ముచ్చటగుచున్నది.

గీ॥ స్వచ్ఛ నవరత్న ఖచిత సం • ఛన్నమౌచు
రమ్యమై నవ లీల స • రసులనెల్లఁ
జేయిద ముడివించి యానంద • మయులఁజేయు
నిందుఁ గల యీ వేదిక • లెందుఁగలవు ?

కొంచెమువటి కీ రమణీయమగు వేదికపై నుపవిష్టుండ నయ్యెదఁగాక.
(అట నొక వేదికపై నుపవిష్టుఁడై దిక్కులు పరికించుచుఁ బశ్చిమదిశా కా
శమువంకఁ జూచి) ఓహో! అప్పుడే ప్రొద్దుగ్రుంకుచున్నట్లున్న దేమి?

గీ॥ వరుసగా నిందు నుద్యాన • వనములెల్ల
వనములందలి కాపరు • లునికినెల్లఁ
జూచుచును వచ్చునంతనే • సూరుఁ డస్త
మించనుండె నేకతమునో • యెఱు పడదు.

(సాలోచనముగ) ఎఱుకపడుట కేమున్నది? ప్రచ్ఛన్న వేషుఁడ నగు
నాకిది యెంతయో యుపయుక్తము. ఇఁక నే నిచ్చటనుండి నగరంబుఁ
బ్రవేశించి యెంత స్వేచ్ఛవహించి విహరించినను నా యునికి నెట్టివారైన
గ్రహింపఁగలరా? కాని యింకను సూర్యుఁ డస్తంగతుఁడు కాలేదు.

సీ॥ రక్తవర్ణప్రభా • రాజితుండై యప
రాద్రిఁ జేరెడు సూర్యుఁ • డచటయుండెఁ
గిలకిలారావ సం • కలితమై గూండ్లఁజే
రెడు ఖేచరాళి పై • కెగయుచుండె

వికసిత సుమగంధ • మేద్యమై దిశలఁజే
రెడు గాలి యల్లన • నిచటయుండెఁ
గొనలఁ గెంజిగురులొం • దినపోచు మొగ్గలఁ
విప్పించు మల్లె లా • విధమునుండె

॥ తె॥ ఓరి! యిటి తరుణ • మం దెట్టివారైన
నిచట నొంటరై మ • నింపఁగలరె!
సతికి పతియుఁ బతికి • సతి జోడుగాకున్న
మదనశరముబారిఁ • పడుటె కాక.

ఆహా! యీసమయ మెంత యమందానందమయమై చెలువొందు మండె? (అనుచుఁ గనులు మూసుకొని సుఖస్పర్శ నభినయించుచుండును)

[చాటునఁ గొలఁది విశేషాలంకారముతో శృంగారవతి నే పథ్యంబున మదనమాలిని యను నీచదాసీ నేపథ్యంబునఁ జెలియుఁ బ్రవేశించి యీ ... క్తిని నిరీక్షించుచుందురు]

మదనమాలిని—(చెలితో హాస్యముగ) ఇంక నెంతమాత్రము సంశయము లేదు. తప్పక యీవ క్తి మన ప్రభువే కాని (అనుచు దానిని యొద్దకు చేర్చుకొని దా చెవిలో నేమో చెప్పి) ఇఁకఁ బొమ్ము! (అనుచు దానిని ముందునకు గెంటి తానావలకుఁ బోవును)

చెలి—(రంగమున ప్రవేశించుచు మానపాలుని జూచి కనుబొమలు ముడివైచి) ఈయనోరూ?

మాన—(కనులు దెఱచి దానిఁజూచి) ఎవరు నీవు ?

చెలి—నీ వోరువయ్యా!

మాన—నేను బ్రాహ్మణునిగాఁ గన్పించుటలేదా ?

చెలి—ఎల్లాకన్పించిన మాకేమి ?

మాన—ఏమిలేవిదే యెవరని దేనికి ప్రశ్నించితివి ?

చెలి—అవన్ని తర్వాతజూతాం ముందీవనందాటి బైటకు బదండి.

మాన—దేనికి ?

చెలి—ఈ వనం వోరిదనుకున్నారు ?

మాన—ఎవరిది ?

చెలి—ఇది మా సుంగారవతీ దేవిగారి ఉద్యానవనం తెలిసిందా ?

మాన—ఐననేమి ?

చెలి—ఏమీలేదు ముందుకై టకు నడవండి ? నిన్నిచ్చటకెవ్వరు రమ్మన్నారు ? ఇల్లావచ్చుటకు నీ కోరు త్వర్వచ్చిరి ?

(నే పథ్యంబున)

చె !

చెలి—(ఉలుకుపాటువ) ఓయి !

(నే పథ్యంబున)

ఎచ్చట ?

చెలి—చూడమ్మా ? ఈయనోరో బాంబఁడంట మన వనంలోకొచ్చి కూర్చున్నాఁడు.

(నే పథ్యంబున)

బాంబఁడెవరే ?

చెలి—ఏంవోనమ్మా ?

నే పథ్యంబున)

ఇదిగో ? నే వచ్చి విచారించెదఁగాని నీవిటురా ?

చె —దేనికి ?

(నే పథ్యంబున)

ఈ మల్లెలు చక్కఁగా వికసించినవి కోయుదువుగాని రమ్మ ?

చెలి—అల్లాగా ?

(నే పథ్యంబున)

త్వరగా రమ్ము ?

చెలి—ఇదిగో ! వస్తున్నా (అనుచు నిష్క్రమించును)

మాన—(ఆశ్చర్యముగఁ దనలో) ఏమీ భ్రమ ?

గీ॥ వేషమువనొండె భాషించు • విధమునొండె
తప్ప రూపరేఖాదుల • నొప్పిదముగ
మదనమాలిని నెచ్చెలి • భంగినొచుఁ
గాలుచుండె నీ చెలి యేమి • కారణంబొ ?

మఱియు దీనిభాషణ మొకవిధము గ నకటా వికటముగనున్నది. ఇట్లుండుటకుఁ గతంబేమో బా త్తిగనే స్ఫురించుటలేదు. కారా ?

గీ॥ నాదు దేవికి పుణేషమంత • నామధేయము
దేవియొక్క తే యెనయుని • తెలియుంబడియెం
గాని దాని నెచ్చెలికి నా • కర్త ప్రతిగ
దీని నెచ్చెలి కలదంచుం • దెలియదయ్యె.

ఏదెట్లున్నను ఈ శృంగారవతిని మాత్రమిప్పుడె చూచుట తట మగు నట్లున్నది. కానిమ్ము! "పసలో పని" యను సామ్యముగ మగుడ దీని దర్శించుం బ్రయత్నము సేయకయే అప్రయత్నముగ నా తలంచిన కార్య భాగమంతయు వరుసగ సఫలీకృతమగునను శుభసూచకంబుగ నా శృంగారవతియే ముందుగ దానే నన్నుదర్శించుటకు రా నున్నది. ఇదొకందుకు మంచిదే. అదిగో వచ్చుచున్నట్లులికిడి యగుచున్నది. (మిక్కిలి సంతస మభినయించి) ఆ హా హా?

గీ॥ వెదకంబోయిన తీవి యె • పదములందుం
జుట్టుకొనినట్లుగా మేలు • చొప్పడంగ
నేది మదినెంచి దేని పీ • క్షింపనుంటి
నదియె యప్రయత్నముగ • న దియెనుండె.

(సాలోచనముగ గనులుమూసి) మనుచుంటి? "అదియె యప్రయత్నముగ నన్నదియనుండె" అని యంటినా? శివా శివా? మాతృసమానభావ భావిత పరదారుండనగు నా యిట్టి భాషాజన్యదోషంబు శమించుంగాత.

మదనమాలిని—(విశేష భూషణాద లంకార భూషితయై మానపాలు సమీపించుచు సగర్వముగ) వరునీవు?

మాన—(ఉలుకుపాటున దాసిం జూచుచుండును)

మదనమాలిని—అదేమట్లుచూచెదవు?

మాన—(నిట్టూర్పున శిరముం గంపించి) ఏమియులేదు నీ పేరేమి? శృంగారవతియా?

మదనమాలిని—(తనలో) నేను మదనమాలినీ యను నామధేయముం గలదాన నాటచేంగించిద్యేంబుగం జెలువొందు సౌందర్యమాలి యను నామాంతరమునం బ్రవర్తిల నెంచితింగాని నా నెచ్చెలికి శృంగారవతియను నామాంతరమిడినది. కానిమ్ము? ఇది

యెల్లయు విధివిధాన వైచిత్ర్యము పదంపడి నిదియు నొక విశేష చాతురా లంకృతగ నేయొప్పారుచున్నది. అందుచే నింకనుండియు నిట్లే వ హరింపఁ బడెదఁగాక.

మాన—ఏమి నీపేరుఁ జెప్పుటకింత దనుక సంశయమేల ?

మదనమాలిని—(తనలో) ఇప్పుడొకచిత్రముఁ గాంచెద (ప్ర) స్వామీ ! మీకు నా పేరు శృంగారవతియని యెవరుచెప్పి యుందురా ? యని యోచించుచుంటి,

మాన—ఎవరుచెప్పిన నేమి ? నీ పేరదియే కఁదా ?

మదనమాలిని—కాదు.

మాన—మఱి యే పేరున వ్యవహరింపఁబడుచుంటివి ?

మదనమాలిని—(తనలో) మదనమాలిని యను దివ్యనామముఁగల నేను కుత్సితనామమున వ్యవహరింపఁబడ దలంచునపుడు నాయందిది యదియన నేమి? యెన్ని నామములైనను వ్యవహరింపఁబడఁదగు.

మాన—ఏమా యాలోచనము ?

మదనమాలిని—ఏమియు లేదు నాయందు సౌందర మాలిని యను పేరు చెందియుండగా రూపరేఖావయో విలాసా సర్వవిధకళలయందు నన్నుఁబోలి పట్టమహిషి యగు మదనమాలినీదేవి యొప్పుచున్న దని యొక యంతఃపుర పరిచారిక నాకు నిశ్చయముగఁ దెల్పి నా నామధేయముఁ గూర్చి ప్రశ్నింపఁగా నా నిజ నామధేయముఁ జెప్పుటకు సిగ్గిలియో విలాసా మో మఱిదేనికో శృంగారవతి నని చెప్పియుంటి. అంతమాత్ర మునే నా నిజ నామధేయము కప్పఁబడి శృంగారవతియను నామమింత ప్రసిద్ధికెక్కుటకుఁ గత మేమా ? యని యోచించుచుంటి లేక మీకా పరిచారికయే చెప్పినదా ? (ప్రక్కకు మఱలి చిఱునగవున తనలో) దీనికేమి చెప్పనో ?

మాన—ఔను

మదనమాలిని—(తనలో) ఊఁ హూఁ (ప్ర) సరె ! ఎందుకుగా మీకది చెప్పవలసివచ్చినది.

మాన—(తనలో) ఇప్పుడేమి సమాధానముఁ జెప్పుదు? కానిమ్ము? సత్యమే వచించెద భయమేమి?

మదనమాలిని—ఏమి చెప్పరు?

మాన—అంత త్వరపడుదువేల? నాయభిలషించు మీఁదనే యదిచెప్పినది. కాని దానికేమి యవసరము?

మదనమాలిని—దాని కవసరము లేకున్న పోనిండు! నాపేరునుగురించి అభిలషించునంత యవసరము మీకేల కలుఁగవలె?

మాన—(తనలో) ఇప్పుడేమి సమాధానమున్నది? ఇది మంచిచిక్కు పెట్టుచున్నదే? నిజము వచించుచో నాప్రచ్ఛన్నమునకు భంగము. మఱొకవిధముగా వచించుచో నాసత్యభాషా శీలత్వమునకు భంగము. ఔరా! ఇది నన్నెంతలో నిరుత్తరుఁ జేయఁజాలినది? ఎంతజాణ! (దాని పరికీలించి చూచి) అఁ

గీ॥ ఏమి యాచూడ్కి? చూడ్కిలో • నెంత సొగసు?
సొగసులో నెంతగర్వంబు? • చూడఁ జూడ
గౌరవం బెంతయుఁదు? శృం • గారభావ
సూచనంబందు నెంతగాఁ • జొప్పడౌర!

మదనమాలిని—(మందస్మితముగ) ఏమిస్వామీ?

గీ॥ అడుఁగుదాని ప్రత్యుత్తరం బిడరు పోని?
యేల నన్నిగాదిగ వీ • క్షించుచుంట?
విప్రులంచు నే మీముందు • వెలయునంత
వెఱ్ఱిబాపఁడా? యిదియేమి • వృత్తియయ్య.

మాన—(తనలో) ఆఁ ఏమీ దీని వాచాగాంభీర్యము? నిజముగా నారాజ్ఞకిది సర్వవిధముల నెనయౌ ననుట యొల్లయునది ప్రమాదభాషణము. రూపరేఖావయో విలాసాదులందెనయైననౌను గాక. తక్కుఁగల విషయంబు లందెంతయో భేదంబుగలదు. కంఠస్వరంబుసైతము మొక్కటైన కానిమ్ము. ఈయొయ్యారము నీకేవి. యీనిర్లజ్జత యీనిర్భయ గంభీరభాషణము. మొదలగునవి యిసుమంతయు నారాజ్ఞయందుఁ గలవా?

చం. చనువున నేన చేరినను • జాలఁగఁ గోపము నేనచూపినన్
ప్రణయమునందు నేదొయొక • పద్ధతిచేఁ జెలువొందు కోపమున్
దనుఁగని యల్గునప్పుడును • దానధిక ప్రమదంబుఁ గల్గియుం
డిన నెపుడేని యీలలిని • శీవిగ నాసతి సంచరించునే?

అందులో పరపురుషుండ నగు నాయెదటనా ? యిట్టి నడవడిక!

మదనమాలిని—స్వామీ ? మీయాలోచనమేమో ? నాక మగుట లేదు. ఆ ఇంకా విషయము బోనిండు ? ఇప్పటికే మీరట కే తెంచి నిండు తడవైనది. ఇఁక మీరట నుండ రాదు. శీఘ్రముగఁ బొండు .

మాన—ఏమనుచుంటివి ?

మదనమాలిని— శీఘ్రముగఁ బొండనుచుంటి

మాన—నీయాజ్ఞకు నేను లోఁబడవలెనా ?

మదనమాలిని—ఏల లోఁబడ రాదు?

మాన—నీకట్టి యధికారమున్నదా ?

మదనమాలిని—ఉన్నది. ఈవనము నాదౌటచే నాకే యధికారము న్నది.

మాన—ప్రభువుగారి యావరణమందుండు వనము నీదగుటెట్లు ?

మదనమాలిని—ఇది మాదంపతులకై విభజింపఁబడుటచే?

మాన—అట్లయిన నీకీ వనమునందే కదా యధికారము ?

మదనమాలిని—నాకింతవరకే చాలును.

మాన—చాలకున్నను నీకింతవరకే. తెలియునా?

మదనమాలిని—ఔగాక. నాతో మీకీ వివాద మేల ?

మాన—నన్ను శీఘ్రముగఁ బొమ్మని యాజ్ఞాపించుటచే.

మదనమాలిని—నాయధికారమును నేఁజెల్లించుకొనఁగూడదా ?

మాన—నాయందుమాత్రము కూడదు.

మదనమాలిని—ఎందుచే.

మాన—నాకీసమస్తమునకును సర్వాధికారమున్నది.

మదనమాలిని—మీరు ప్రభువులా ?

మాన—ప్రభువే నాకిట్టి యధికారము స్వయముగ నొసంగినాఁడు. అం దుననే నేసి వనపాలకుల నందఱ నొప్పించి రాఁగల్గితి.

మదనమాలిని—అందుకు గుఱుతేమి ?

మాన—మానపాల మహీపాలుని నామాంకితమగు సంగుళీయకమే గుఱుతు.

మదనమాలిని—అదేది.

మాన—ఇదిగో ? (అనుచుఁ దన వ్రేలు జూపును)

మదనమాలిని—(దాని పరిశీలించిచూచుచు మోకాళ్ళపైఁగూర్చుని వినయముగ) ఆహాహా ! స్వామీ ? ఈ దీనురాలిమనవి నొక్కటి జిత్తగించుదురా ?

మాన—(దానిచర్యనెల్లఁ జూచుచు సంతసముగఁ దనలో) ఆహా ?

గీ॥ దీని యందెంత సాహసో • దీప్తికలదో
అంత సరసత్వ భావంబు • నలరియుండె
ఆరె యేమిరా ! దీని ధైర్యంబువినయ
సంపదయును సౌందర్యంబుఁ • జతురతయును.

మదనమాలిని—స్వామీ! యేమో యోచన నభినయించి నామనవిని బాత్తిగ చిత్తగించుటలేదు.

మాన—నీమనవేమి ?

మదనమాలిని—

శా॥ స్వామీ ? మిమ్ములఁజూడ నాహృదికెదో • సంతోషముం సంశయం
బేమో విభ్రమమేమొ లజ్జ మఱియిం • కేమో మహాభక్తి యిం
కేమో మీరొనరించు కార్యమును దర్శింపంగ గోపంబునుం
బ్రామున్ గారణమేమొ? మీరలు నిజ • బహ్మాంశసంభూతులే?

మాన—శా॥ ఏమీ ? నీహృదినిట్టి ంశయభవం బేహేతు చేఁగల్గెడిన్?

మదనమాలిని. స్వామీ? యాప్రభునంగుళీయకమదేసంహేతుభూతంబునై యీమీ వ్రేల సమస్తభంగులఁ బ్రకాశింపన్ దోడంగెన్ కనన్

మాన. భామా ? యాప్రభుదత్తమయ్యె ని చెప్పన్లేదె నేఁదొల్తనే.

మదనమాలిని.—

ఉ॥ ఐనను వారియంగుళము • నందిదిరొప్పిదమూట సిద్ధమే

కాని తదన్యమానవని • కాయమునం దిదియేరికైనను౯
మానుగ నిట్టు లొప్పెడినె • మానవనాథుఁడ వీవె కాక యా
మానవనాథు సత్కళలె • బాగుగ మీయెడ నొప్పుచుండెడి౯.
ఇంకను సంశయం బేల? ప్రభూ!

ఉ॥ ఏలభవాదృశుల్ యిటుల • నెంతయు ఛద్మపువేళ ధారులై
యీ లలినేగుదెంచు టొకొ! • యేర్పడఁ జెప్పెడు దీనను౯ భవ
ల్లాలితమిత్రుఁ బత్నిని వి • లాసమనస్క భవద్విలాసము౯
లాలసఁ గల్గిచూడమది • లాగెడు దాన నిజంబు భూవరా!

మాన—(ఆశ్చర్యముగ దనలో) ఏమీ చిత్రము?

గీ॥ ఎట్లు గ్రహియించె నన్ను ము • న్నె మెఱుంగు
నెంత ప్రౌఢరా యీకాంతు • బంతి జగతి
నంతియేగాక నాయందు • నధిక మోహ
చిత్తయైనట్లు చూపెట్టు • చేష్టనొవ్వ.

మదనమాలిని—స్వామీ!

గీ॥ చల్ల కేతెంచి ముంత దాఁ • చంగ నేల
యనెడు లోకోక్తి నెపుడైన, వినరొ కాని
యిపుడు పచ్ఛన్నులై మీర • లిచటకిట్టు
లేగుదెంచ న కారణం • బేమొ చెపుడు.

మాన—(తనలో) ఆహాహా! ఏమీ! దీని సంభాషణమంతయు నొకవిపరీ
తా మునే సూచించుచున్నది.

మదనమాలిని—(దిగ్గున లేచి దిక్కులు తిలకించి) ఇదేమి యింత మంద
మతినైతి. స్వామీ!

చ॥ సరసులటంచు మీయెడల • సక్తిఁ దలంపక నందు మీఁ దమి
రయఁగ నామనోధవుని • యాత్మహితాధికులంచు డోఁచగా
జ పితి నింతకాలమిక • సాగదు వేగమె పొందు నేను మీ
సరసని దే విధంబు నెక • సక్కెములాడగ బాడిగాదిక౯.
లెండు? లేవరేమి?

మాన—(కించిత్కోపముతో బరిహాసముగ) ఎట్లు?

మదనమాలిని — నిండుతడవగుచున్నది. (త్వరముగ లేచి పోందు.

మానన — నేనేల లేచిపోవలె.

మదనమాలిని — (మెల్లగ) స్వామీ! ఎవరైన చూచుటకు దురూహాల కవకాశముండు.

మానన — (సాక్షేపముగ) ఆహాహా! ఎంతబాగున్నది. నీకట్టిభయమేయున్న నీవే నీయింటికి చనుము.

మదనమాలిని — మీరిచటనుండగనే వెళ్లుటకు నాకు కాళ్ళాడుటలేదు. పోయెదరా లేదా?

మానన — భళి యీనుడువింకను సొగసుగనున్నది. ఇదిగో

మ॥ తరుణీ! యెంతటి టక్కులాడి తనమున్ • దాల్చున్న నాకేమి నీ
పరుషం బెంత భవిష్యమెంత. నను నీ • వాయాజ్ఞలోఁబర్చుకో
తెరువుం జూచెదు చాలు చాలికను నీ • దివో పలబ్ధి న్మహో
నరసతంబె కసంగనయ్యె నిదెకా • సాధ్వీమ. వృత్తిలన్

మదనమా ని — ఏమీ! నాసాధ్వీత్వము నే యాక్షేపించెదరా?

మానన — లేకున్న నాతో నీకీ వివాదమేల?

మదనమాలిని — ఔనౌను. నిజముగా నాదియే బుద్ధిలోపము.

చం॥ పరిమళమాత్రహృద్య తను • బాల్చును చూతఫలంబుమూడ్కను
దరతరరూపమాత్రము • దాల్చును తావకపై విలాసమున్
బొరపడి సద్విలాసమని • పొంగుచు నంతకు నంతమిమ్ము లన్
సరసులటంచు నెంచితిని • సారకశూన్యులటంచు నెంచన్.

మానన — తనలో) ఇది నిజముగ న్ను మోహించినదా! లేనిచో నీ
వైఖ మి? కానిమ్ము. దీని స్పష్టార్థ మొకవిధంబుగ విస్పష్టపరచు
కొందుంగాక. (ప్ర)

మ॥ రమణీ! నన్నికనాడ బోకిటుల నీ • ప్రస్తావమందొప్పు న
ర్థము నాకేమియు బోధగాకిటుల మం • దప్రజ్ఞనై యుంటి నిం
కమదిన్ స్థైర్యము నొందియుందు నిట బా • గాసీవు నాసీనవై
స్థిమితంబొప్పగ దేని నేనడుగు సం • దేహింప కేమాత్రమున్.
రమ్ముకూర్చొనుము.

(అనుచు దా గూర్చున్న వేదికపై లముజూపును.)

మదనమాల—(ఈషత్సూచిక మందస్మిత వదనముతో) ఏమీ నన్ను సైతము మీరు సన్యాసినిగమ్మనెదరా! ఎంతబాగు.

చం॥ లలితధరణీరుహంబుగని • లాలసుడయ్యెడి పాంథుకైవసీ
లలి దమరక్లైనా యెడను • లాలసులైన విధంబుదోఁచెడిఁ
బలువిషవహ్నిజాలములఁ • బక్కున గ్రక్కుచు దాన సర్పముం
బలె బహు జాగ్రత స్థలిగి • మత్పతి నన్నును బొంచియుండెడే.

మాన—(సాక్షేపముగ) ఆహాహా! నీకు నిజముగ నీపతిభయమున్నదా?

మదనమాలిని—పతిభయము మెండుగనే యున్నది.

మాన—ఇంకేమైన నున్నదా?

మదనమాలిని—ఉన్నది.

మాన—అదేమి?

మదనమాలిని—లోకభయము.

మాన—నాయందలి కామమో?

మదనమాలిని—దాని మీరే గ్రహించుకొనుడు?

మాన—(నిట్టూర్పు నిగుడ్చి) సరే ఇపుడేమి నిశ్చయించుకొంటివి?

మదనమాలిని—మీరిటనెంత శీఘ్రముగ నిష్క్రమించిన యంత మేలని.

మాన— నీకిపుడిదియే మేలనితోచినదా?

మదనమాలిని—ఔను.

మాన—ఐనచో నెట్లు?

మదనమాలిని—ఏమి?

మాన—నాయందు నీ కిను మిక్కిలి కామమున్నట్లు విస్పష్టమగుచుండ ని నీకామమేమి చేసుకొందువు?

మదనమాలిని—ఇంకనుండి బంధించుకొనుదు?

మాన—అదినీకుశక్యమే?

మదనమాలిని—కాకున్న చేయునదేమి?

మాన—(తనలో) ఇంకను దీనిహృద్గతి బరీక్షించియే పోయెదఁగాక.
(ప్ర) పిచ్చిదానా! పుటినబుద్ధి మంచిగాని చెడుగాని దాని ననుసరించుటయే మానవ ధర్మరహస్యము. అదియే నీతి. దాని మీరుటచో లేశమైన సుఖమున్నదా?

గీ॥ ఆత్మబుద్ధిస్సుఖంబను • న మాటిగి
యుండవో యేమొ • నేఁ జెప్పుచుంటి వినుము
యెదిమనంబున కిష్టమై • యొసగఁబడునో
యదియె సరసౌఖ్యప్రద • మై రహించు.

మదనమాలిని—ఆహాహా! ఇట్టి యధర్మకార్యాచరణంబునకును నీతి శాస్త్రమే కారికయా? ఎంత బాగున్నది స్వామీ?

మాధవ—పిచ్చిదానా! సర్వధర్మములకును నీతిశాస్త్రమే కారికయై విరాజిల్లుచున్నది. అందులోనిది ముఖ్యమగు గ్రామ్యధర్మము. ఈగ్రామ్యధర్మము పిపీలికాది బ్రహ్మ పర్యంతము నత్యాదరణీయమను విషయ మెఱుంగవా?

మదనమాలిని—ఏమేమి? గ్రామ్యధర మంతటి గొప్పధర్మమా?

శా॥ ఓ బాపండ? యిదేమిధర్మమి యే • యొప్పైన కార్యంబు హా!
యీబుద్ధిన్ద్విజ రియింప వీలెటులు? నూ! • యేనొక్క యిల్లాలుగా
నే! బంధింపఁడె యట్టిచీల్పఁడె! • ప్రియుండే దీనిఁ గన్పట్టు చో
"స్త్రీబుద్ధిః ప్రళయాంతకం" బనుట యే • సిద్ధించ దేనా యొడన్.

మాధవ—ప్రియుండనఁగా భర్తయని యానీయర్థము?

మదనమాలిని—ఔను.

మాధవ—నేనో?

మదనమాలిని—ఇప్పుడు మీరును బ్రియులే

మాధవ—అట్టిచో నాప్రియుండె యుండఁగకుండ నీనూతన ప్రియునందుఁ గల యీ ప్రియమును బ్రదర్శించుకొను వీలు లేదా?

మదనమాలిని—ఉన్ననూ ఆస్వేచ్ఛ కలుఁగదు.

మాధవ—ఆస్వేచ్ఛ యేమి?

మదనమాలిని—అది నిర్భయప్రియపదర్శనము.

మాధవ—అటులైన నాయందు యుండుదా?

మదనమాలిని—దేనికి?

మాధవ—అట్లైనీ ప్రియము నిర్భయముగఁ బ్రదర్శించుకొన నిచ్చాద.

మదనమాలిని. మీకట్టిసామర్థ్యముండిన నుండుఁగాక. నేనుమాత్రమగ్ని సాక్షికముగ వివాహమాడినవాని నన్యాయము సేయఁజాల.

మాన—ఐనచో నీజనించిన ప్రియమేమి కావలె?
మదనమాలిని—దీనిని యెట్లో సమర్థించుకొనవలె.
మాన—ఎట్లు సమర్థించుకొందువు?
మదనమాలిని—నేఁ జెప్పునది లోకవిషయము.
మాన—నీకా సామర్థ్యములేదా?
మదనమాలిని—ఏకముగ నం దేస్త్రీ తన ప్రియమును బ్రదర్శించుకొను సామర్థ్యము లేక యుండు?
మాన—నాకు లోకవిషయ మనవసరము.
మదనమాలిని—లోకవిరుద్ధముగ నెవ్వరు జనింపరు.
మాన—నీవిషయమేమి?
మదనమాలిని—నేను నట్టిదాననే.
మాన—ఐనచో మాయిర్వురను సమర్థించుకొనఁగలవా?
మదనమాలిని—(జనాంతికముగ, మందస్మిత వదనయై) నీవు నిజముగ వెఱ్ఱిబాపనివలె నున్నావు.

చం. వెలఁదుల కెల్ల వేదములు • వేదములోక్కటికాక శాస్త్రముల్
కలసిసతిత్వమంచునొక • కట్టడిఁ జేసెనుగాని లేనిచో
వెలఁదులు రోజురోజుఁబడి • వేలకు మించిన పూరుషావళుల్
కలసిరమింపఁజూచినను • గాదనియందురె! కామ్యధామలై.

మాన—(శిరముఁ గంపించి) ఐనచో నిప్పుడేమి నిశ్చయించుకుంటివి?
మదనమాలిని—ఏమి నిశ్చయించుకొనుటకును సతీధర్మమే బాధించుచున్నది.
మాన—(సంతోసముతో లేచుచు) మంచిది. నీవింతకుమున్నేరీతి వర్ణించినను, నిన్నా సతీధర్మమావహించుట నాకిప్పుడెను మిక్కిలిసంతోషమైనది. కాని, దేనికో సతీధర్మము బాధించుచున్నదను విచారమును సూచించితివి. ఆవిచారముకూడదు. ఆసతిధర్మము నిన్ను బాధించునదికాదు.

గీ॥ స్త్రీల కెల్లప్పుడును నీ? స • తీత్వమనఁగ
నేమిగానెంచితో! న • నిముడు సర్వ

పుణ్యఫలములం బడపడి • ముక్తిపథము
భవ్యమారోగ్యసదశః • ప్రాభవములు.

అందుచే నీకదే శ్రేయఃప్రదమని భావింపుము? దానినే యనువర్తించి సద్వర్తనవగుము? ఇంతకంటె నేఁజెప్పదగు విశేషములేదు. నేనిదే పోవుచుంటి. (అనుచు నిష్క్రమింపఁబోఁగా)

మదనమాలిని—అదిగో యేమో శ్రీరంగసీతులాడి పోఁబోవుచున్నారు. నా సంపూర్ణ మనోహరుఁడవగు నన్నిటులఁబోనిచ్చి నేనిట మనఁగలనా? అదిగో! పోనేపోవుచున్నారు. కాని యెంతమాత్రముఁ బోనీయను.

(అనుచు నాకస్మికము నాతనిపైఁబడి కౌగిలించునంతలో అవనిక దిగును.)

(అవనిక లేవగా. శయ్యాగృహము)

(మానపాలుఁడు బ్రాహ్మణవేషమునే ఆశయ్యయం దాసీనుఁడై యుండును)

మాన—(సంతోషాశ్చర్యములతో తనలో) ఔరా! ఏమీచిత్రము?

ఉ. పౌరులమంచిచెడ్డలను • వారని బాళిరహించు బుద్ధినై
యూరయఁబూనిరానిచట • నారె? యిదేమిటి నోద మీవణే
కాసరసపత్రనేత్ర నను • గౌఁగిలిఁ జేర్చినయంత ని · లే
తారసిలంగనయ్యెనహా! • దైవమనోగతి నెన్నశక్యమే?

మదనమాలిని—(అంతలో వెనుకగాఁ బ్రవేశించి యాతనికనులుమూయును)

మాన—(ఉలుకుపాటునదాని హస్తములు స్పృశించి తనలో) ఇదిగో కామాంధకారమను వస్తువు ప్రత్యక్షాకారనిర్దిష్టమై చివుకుకన నాకనులఁ గప్పుచున్నది. (రెండుచేతులతో దవుడుకొనుచు) ఓహో! ఒక్కటేకాదు. ఇవిరెండు. ఈరెండుఁ గరములా? మోహనాకార నవపల్లవాకరములా? ఇందేమున్నది? అగమ్యగోచరమై వెనుకనేమో స్పర్శమాత్ర విషయానందము విరాజిల్లుచున్నది. అదేదో నియించి వర్ణించుకొనుటకు నోరాడుట లేదు.

(ప కాశముగ దేవీ! ఇంక నేనీ శృంగారము భరింపలేను. వదలు
ము. ముందీ కనులపైఁ గరములు వదలుము.

గీ॥ స్పర్శమాతంబు నేయొడల్ • జలదరింపఁ
జేష్టలుడిఁ నీసేవయుఁ • జేయునంటి.
నట్టి నన్నేలనింకఁగా • మాంధకార
మందుమునుఁగంగ నిబ్బంగి • నొందుదీవు.

వదలుము. వదలుము. (అనుచుఁ దానెతీయఁబోఁగా)

మదనమాలిని—(ఇంకను అదిమిపెట్టి) నేనెవరనో తెలుసుకొనఁజాలిన
గాని వదలను.

మాన—ఓసి పిచ్చిదానా?

గీ॥ గంధవహుని స్పర్శను భుజం • గంబదెట్లు
తెలుసుకొనఁజాలునో యట్లె • దివ్యపుష్ప
గంధవహవైన నిన్ను నేఁ • గరము నీ భు
జంగునై యేల తెలుసుకోఁ • జాలఁ జెపుమ ?

(అంతలో నేపథ్యంబున మణిమంతుఁడు)

ఏమే ?

మదనమాలిని—(తుళ్ళిపడి చేతులు విడఁదీయును)

మాన—(విస్మయమున మెల్లగ) ఎవరాపిల్చునది ?

మదనమాలిని—(మెల్లఁగ) నా పాణిగృహీత.

మాన—వ్యాపార లమువీడి యిపుడు దేనికివచ్చెను ?

మదనమాలిని— మో ?

(నేపథ్యంబున)

ఏమే ! ఏమిచేయుచున్నావు తలుపుఁదీయుము ?

మాన—(భీభత్సముతో సంజ్ఞాసూచకముగ) ఇపుడెట్లు ?

మదనమాలిని—(మానపాలుని బట్టుకుని మంచము ఒద్దఁ బ్రవేశపె
గాళినఁ గప్పుచుండును)

(మఱల నేపథ్యంబున నెలుగెత్తి)

ఏమే తలుపుఁ దీయవేమి ?

మదనమాలిని—ఇదిగో ? వచ్చుచున్నాను. (అనుచుఁ జప్పున నావలకు బోయి మణిమంతునింటఁ బ్రవేశించుచు నాతని ముఖము నిరీక్షించి) నేఁడేలకో విచారముగ నున్నారు గతంబేమి ?

మణి—(దాని బుజముపై చేయివైచి) ప్రేయసీ యేమిచేయుదును ?

చం॥ జనకునియొద్దనుండి కడుఁ ♦ జయ్యన నిన్నునున్నుఁ గూడ ర
మ్మని యొక యుత్తరంబిపుడు ♦ మార్గణతుల్యత వచ్చెనే కతం
బునో తెలియంగరా దదట ♦ పోనియుమిప్పుడె పైనమాడు మై
నను నిపుడొక్క సంగతిఁగ ♦ నంగను మిక్కిలి చింతకగ్గెదుఁగా.

మదనమాలిని—ఉత్తరముకంటె యంతచింత్యమగు నాసంగతి యేమై యుండు.

మణి—ఏమై యుండిన లాభమేమి ?

గీ॥ సర్వవిధములఁ దన ప్రాపు ♦ సంఘటించి
చెల్మియొనరించి నా దగుఁ ♦ గల్మిఁ బ్రోచు
మానపాల మహీపాలు ♦ నాసతిఁగొన
కేటులఁ బోవుదు ననుచుఁ జిం ♦ తించుచుంటి.

మదనమాలిని—శ్రీ వారి యానతిఁ గొని పోవుట కభ్యంతరమేమి ?

మాన—శ్రీ వారు ప్రచ్ఛన్నులై యీ నగరమున నెచ్చటనో వర్తించుచుండిరఁట. ఇప్పటికి పదిదినములైనను జాడతెలియుట లేదు. ఇంక నందుకై విచారించి ఫలము లేదు. జనకాజ్ఞమీరరాదు. ఇప్పు ప్రయాణము కావలె.

మదనమాలిని—(నాశ్చర్యముగ) ఇప్పుడే.

మాన—ఔను.

మదనమాలిని—మఱి ప్రొద్దేది ?

మణి—లేకున్నను బ్రయాణముకావల నదే.

మదనమాలిని—ఈ రాత్రమంతయుఁ బ్రయాణముఁ జేయుటకే నిశ్చయించుకుంటిరా ?

మణి—లేదు. ఈ రాత్రమ తయు నీ న రబాహ్యారామమునఁ గడపి రేపకడ బయలువెడలి పోవుదము ?

మదనమాలిని—సరే మీయిష్టము.

మణి—యింక నాలస్యముకూడదు నేనిప్పుడే పోయి సర్వసిద్ధమై వచ్చెద నీవును జాగొనర్పక సంసిద్ధవై యుండుము ? (అని చని నిష్క్రమించును)

మదనమాలిని—(వెంటనంటి తలుపు బిగించివచ్చి మంచపుగోళిని నత్తి మానపాలునితో) మనోహరా ?

మాన—మెల్లఁగ నీ భర్తను బంపితివా ?

మదనమాలిని—పంపి మఱలఁ దల్పుఁ బిగించివచ్చితి.

మాన—(నిట్టూర్పున బైటకుఁ జేరుచుఁ దనలో) ఔరౌరా !

ఉ॥ దేన మహాసుఖంబు జగతిం రహిఁజెందునో సర్వభంగులం
దానఁజెలంగఁ గష్టమును దద్విధినింకను సంశయంబె ? యె
ద్దానిని రత్నపుంగనుల తావని యెన్నికసేయుచుందుమో
దానినె సత్తగుల్లలకుఁ దావని చెప్పకయైనఁ దప్పునే ?

శా॥ ఔరా ! యన్యకులాంగనారతిని యెయ్యానందమొప్పు న్సుధా
వారాశింబడి యోలలాడుటయె వాహ్వారే ? యటంచెందఱో
దూరాలోచనచేయ మిన్నడెదరీ దుస్సాధ దుర్మార్గ దు
ర్వార ప్రాభవహీనమాన తలనే భామార గాంచనో.

ఉ॥ ఛీ యెవఁడైనఁ గాముకఁడై చెందిన స్త్రీయధనంబు సర్వముం
బాయని రోగముందవిలి పక్కనఁజావని స్వేచ్ఛకల్గు వే
శ్యాయుత భోగమే యతని కారయభోగ్యముకాని యన గృ
హ్యాయుతమైన దాని రతి యంతటి నింద్యముదేన నున్నదే ?

సీ॥ ఈమూల నెవరు లే రామూల నెవరు లే
రని నిశ్చయించి ముద్దాడ భయము
వీరు విన్నను నేమి వారు విన్నను నేమి
యని స్థైర్యమున ముచ్చటాడ భయము
నెవరు పొంచుండిన నెవరెయెదురైన
నేమని బిగి కౌఁగిలిడఁగ భయము
ధైర్యంబుకలదని దర్పంబుకలదని
యెబ్భంగి స్వేచ్ఛ వర్తింపభయము

గీ॥ నన్ని విధముల గడగడ • లాడుచుండి
భయముఁ జెందంగవలె నన్య • భామరతిని
దైవమా! యిందు సుఖమెంత • దనుకనున్న
వలదు పగవానికిఁ బర • భామపొందు.

సు॥ అదిగో! మత్ప్రతివచ్చుచుండె నన న • త్యంతాను కంపంబుపై
యెదియోపాయాలను ముండగాఁ జటుకుమం • చే సౌఖ్య వారాశిలో
మది యోలాడెడుఁ బట్టునైన నది త • ప్పన్జేసి డాఁగన్వలెన్
హృదయావేదన కల్గుఁగా నెవఁడుఁ గా • నేత్రొమ్మవరుండై నఁగాఁ.

ఛీ ఛీ యీ పరభామారతియంతటి నింద్యవృత్తి యెందునుం గన్పించదు.

మదనమాలిని—(వినయముగ స్వామీ! మీరేమో విచారము సూచించుచున్నారు. మీయాచారవిషయము నాకు గ్రాహ్యమైనది కాని యేమిచేయుదు? క్షమించుఁడు?

మాన—ఐనచో నేఁడే మీప్రయాణము నిశ్చయముగా?

మదనమాలిని—మీరును వినుచునే యుంటిరికఁదా? ఏమిచేయుదు!

గీ॥ జారుఁడెపుడు స్వామి • సముఁడనియెఱుఁగుదు
జారుపొందు సౌఖ్య • సాగరంబ
టంచు నెఱుఁగుదైన • నవనిలో మగనాండ్ర
నస్వతంత్రలట్లు • నల్వవ్రాసె

మాన—రమణి! నీవు నాకు విశేషించి చెప్పనక్కరలేదు. నీవిషయము నేను బాగుగ నెఱుంగుదు.

ఉ॥ ముద్దవుకావునీవు కడు • ముద్దుగఁగేళినిఁ దార్చుప్రౌఢవుగా
బద్దుగ నుండుదానవు ని • బద్ధిగ నుదవు నుద్దులాడివై
యొద్దనె యుండుదానవు స • ముద్గ ఁ జేరిన దానవట్టి నీ
యొద్దను నేనుఁబొందు సుఖ • మొప్పక దుర్విధి దవుఁగఁజేసెడిన్.

అందుకు నీవేమి చేయుదువు. కాని నీయందొ ందుకు నాకు మిక్కి లాశ్చర్యము కల్గుచున్నది.

మదనమాలిని—అదేమి?

ంగారవ

ం మాంకము.

వ ...... ష్పాలిని యంతఃపురము)

...... ఆసౌందర్యమాలిని యొసర్చు

...... ముగా దాసి శృంగారదేవియుని

...... గా

...... న ...... త్యంత

...... దైర ...... నేమ్మదు

...... ద్వా ...... వ్రాతం

...... ష్టి ...... దాని హాయలు

...... ంటు

...... దాని యు క్తి

...... వ

...... విని తానుర క్తి

...... వ్వాటచూటు ......ముగందు

...... నిపించు

...... రాక

...... అదువాడ?

...... చుంటివి?

గీ॥ వహ్ని సాక్షిగ గైకొనఁ బడిన దేవి
యదియె ...ంబుగఁ జెంత నలరుఁగాని
యొకని పా..గ హీంతి వే.. రొకని చెంత
నెటుల నుస్థిర... నుండు...

ఎంతటి జాణయేని మఱి ... ...యేని యిం
కెంతటి వశ్యమైన వయసు నేర్పడు సర...
లింతనరాక దీర్చెడు న దేనియు ...
కాంతరతంబు ను రతిఁ గాంచుట యెట్లగు న... తుషుల్.

(కొంచెము మూ కుంచి) అరరె! యెంతపో...డి ... పరదారాసంగ
మహాపాతకమనిరదా ...
...యు నిట్టిదుష్కృత మున ...
ర్గంబుఁగల్పనా? అ... యో...
యో. వానిమహల్కుష... మః ర
... దగ్ధమయ్యె. అకటా! నా తి యే
మూల నాతె. ఛీ ఛీ ... నాచ...
నవి. తుచ్ఛమును ...
బొనరించిన కలుషాత్ముని
... లేదు లేదు. పరదారా... ంగ...
ప్రాయశ్చిత్తమెందును లేదు...
కావేళించుచున్న ... అ
కటకటా! వానిని న... ...
గార్చిచ్చు...
బనందుఁ ...
పథూయి ...
దేలేసి ...
నవులు ...
వందును ...
ముచ్చ...
బమతము ...

ద్వైతమతమెంతమాత్రము నాకు నచ్చుటలేదు. ఆహాహా! ఆయద్వైత మెంత యది తీయానందసంధాయకము. దాని యందంతయు నొక్కటే, ఫలము నొక్కటే, పాపపుణ్యము లనలేలేవు. కష్టసుఖము లంతకు మున్నే లేవు. అయ్యో! లేకపోవు లేమి! కృత్యములందు పాపపుణ్యనిర్ణయము లేకున్నను అనుభవమునందు కష్టసుఖములు ప్రపంచంబునకు గన్పట్టక పోవు. అందుననే ప్రకృతికంతకును ద్వైతమతమే సిద్ధమగుమతము. దీనికి కృత్యమును అనుభవమును ప్రమాణము. ఔరా! నిజముగ.

గీ॥ పాపమనునది యొందుసం • భవము దాని
యందుఁ బ్రతివని కానంద • మతిశయిల్లు
దేనియందు నాశమో • దానియందు
సంభ్రమనివాస్యముగ నొందు • శలభముగతి.

ఇది ప్రకృతిసిద్ధమగు ప్రవృత్తి. ఇట్టి జ్ఞానము ఒసఁగియు నాహా!

ఉ॥ ఎప్పుగిదేవిరాగమున • నెందున నొప్పితిఁ దో ల్గతో ల్గతో
నప్పగిదంత రాగమున • నందున నివ్వుడు నిందు నే చునే
నొప్పగనయె "లోకమను • ను తన ద్గన శా ల స హా!
యెప్పటికేది ంభవము • యొద్ద దెఱుంగుసమగ్ధ సిమ్మహీ
ఛీ? ఒకనీవిషయమున చింతించుటదోషమ్ము

గీ॥ టిక ఖచితమైనట్టి ద • ర్పణమునందు
బ్రకృతి సర్వంబు నెబ్భంగి • ప్రతిఫలించు
నటుల నిర్మలంబగు హృద • యంబునందు
సర్వకర్మఫలంబులు ంఘటించు.

నా హృదయము పైతమట్టిదాటచే నేమైనదో మైనది. ఇంక నే నావిషయంబు లన్నిటిమఱచి నా దేవియగు మదనమాలిని యేమి చేయుచున్నదో యరసెదగాక. (అనుచు నాలుగడుగులువైచి యాగి) నాకెంతకును లోనికేతెంచుటకు గాళులాడుట లేదే.

మ॥ అపరాధం బొనరించినట్టి మనుజుం • డత్యంత భీతిన్ ధరా
ధిపు సాన్నిధ్యముఁ జేర సంశయులు రీ • తిన్ నాకిదేమోయొకో
విపరీతంబుగ జంకునొందనయె నా • వేరొందు సాంగత్య దో

నవు మాహాత్మ్యమె యేమొకాక మఱియీ • సంకోచమింకేటికా?

నిజముగ నేనెంతదుష్టుఁడ?

(మత్తకోకిల.)

పాపమీరమణీమణిన్ గ్రహ • బంధఁ జేసితిఁ గట్టి! యే
పాపమెఱుఁగని బేల యీసతి • భర్తృమాన సవర్తియై
నీపయోజవిశాలనేత్ర యిఁక • నేంగితాంగన సంగతిన్
బాపమంచుఁ దలంప కేదరిఁ • బాసితిన్ దశరాత్రముల్.

ఔరౌర!

ఉ॥ ఏదినమందుఁ బదేపదిగ • నెన్నియొ సారులు వచ్చి దీని ప్రే
మాదరణామృతద్రవము • లానక యున్న తపించుచుండు నే
యీదశరాత్రములంతనెటు • లీదినొ మద్వియోగాంబుధిన్ గటా!
యీదినమ్మిన దీనిమొద • నెంతయొ ప్రేమరసంబుఁ గుప్పుదున్.

(అనుచు లోనఁ బ్రవేశించి మదనమాలిని యెందును లేకుండమి మహా శ్చర్యమున) ఏదీ? ఈయంతఃపురమున నెందును గన్పించదే! ప్రేయసీ! కొంచెము విదానించి) ఏమీనిశ్శబ్దము? (మఱలకొంచెము నిదానించి ఆఁ ఏమీ చిత్రము? (చక్కఁగఁ బరిశీలించుచు) ప్రేయసీ! (ప్రేయసీ! (మరల కొంచెముని దానించి) ఏమీయద్భుతము? ఇదేమైనదియు బోధపడుటలేదే?

చం॥ పదిదినసంబులో దనుక • మద్వరదర్శనమందకుండమిన్
మదివిసిఁగంత సేయుచుఁ • బాసెనో? పాయక యున్న నన్నుతాఁ
జెడఁటిలఁ జేయ డాఁగెనో? ని • మ్మనమునన్నెడఁ బాయలేని యీ
సదమల మానసింకమది • స్థైర్యతఁ జెందుచు డాఁగఁగల్గునే?

డాఁగిన నింకెచ్చోటడాఁగు ? (సాలోచనముగ) మీమాయ? అరె! యీ చలికత్తెయు నేమయ్యె? ఇదేమైన నెట్టి పన్నుగడయో యై యుండునా? (కనులుమూసుకొనుచు) ఏమి పన్నుగడయై యుండు? హృదయమా! వృథాతర్కములఁ బొల్పనక యీ మహాసమస్యామేమో చక్కఁగఁ ద్వరగా గ్రహింపుము? (అనుచు నట్లే దీర్ఘాలోచనమున గ్రిందఁబడుసట్లుండును.)

మదనమాలిని — (భూగర్భమునుండి ప్రవేశించి మానపాలుని జూచుచు) ఓహో! ఇప్పుడు మహావిభ్రమ మనస్సముద్రంబున మునుంగుచున్నాఁడు? అదిగో! యేమో దీర్ఘాలోచనముతో, నిట్టూర్పులు బోలుచున్నాఁడు. అక్కో క్రిందఁబడునాయేమి? (చేతులు పిసుకుకొనుచు) ఎట్లు? ఇపుడేమిచేయుదు? (అనుచుఁ జప్పున శయ్యాదాపునకేగుచుండును)

మాన — (దీనస్వరంబున) హృదయమా? ఏమియు స్ఫురించుట లేదా! లేదా? ఏక — తమును స్ఫురించుట లేదా? హా! (అనుచుఁ గ్రిందఁ బడఁబోవునంతలో)

మదనమాలిని — (సప్పునశయ్యపైని తల్పమును గైకొనివచ్చి యాతఁడు పడఁబోవు లమునందుఁ బఱచుచుండును)

మాన — (అంతలో నాతల్పముపైఁ బడును)

మదనమాలిని — (బెదరున యీవలకువచ్చి), మఱల నాతనిదరిఁ జేరుచు (దనలో) ఔరా? నిజముగనే నిప్పుడీ పనిచే యుకున్నచో నామూలముగ, నాయానాధునకెంత మోసము వాటిల్లసిది? (అతని పరికించి చూచుచు) నాథా?

ఉ. నీనిజమైననాయెడలి • నిక్కపుఁబ్రేమరసార్ద్ర మానసం
బేనిమిషంబునందయిన • నెట్టివ ధంగ గ్రహియించ నట్టిరో
మానవనాథ? యమల • హా సమందున నాయకార్యసం
ధానరహస్యవంచనము • తాఁకనిదార్ఢ్యతఁ గోలుపుచ్చెఁగా?

(జనాంతికముగ) నిజముగ నానాధునకింతవంతఁ బొందించినది నా వంచకత్వమే? ఛీ! ఛీ! యెంత దుష్పధను? (అతనిమోముఁగాంచి యులుకుపాటున) అయ్యో యిదేమి? నామనోహరుని దేహమంతంతటను సేదబిందు ప్రవాహంబు పొంగిపొరలుచున్నదే, నాథా? నీహృదయంబునకెంత విచార వా యామంబుఁగూర్చి తినోకఁదా? (కన్నులుమూసుకొనుచు) దైవమా! నా పాపమును శమింపఁజేసెదవుగాక, (మఱలకనులుమూయుచు నాథా? నీకెంత విచారము గల్పించితి! (అనుచుదనపైట చెఱఁగుల వానికి మెల్లఁగ విసరుచు మహావిచారముగ)

శా॥ ఏమో యిక్కథలోకులందఱిక సం । ఖ్యేయార్థమై సత్యని
త్యామోదాయతమైననీతి కదుల । భ్యంబౌనటంచెంచితే.
ఛీ! దుశ్చారిత్రమిూగతిం బరిణమిం । చెఁగాదె యిప్పట్టు. నిం
కేమో! ముందెటులుండఁ బోనొ! విధి నా । కెట్లుండెనో! నాయెడన్.

(అంతలో మానపాలుఁడు నిట్టూర్పు డఁగా నులికిపడి యీవలకు వచ్చివానిఁ జూచుచు) ఇఁక తొందఱలేదు, అదిగో మొదటమొదటఁ దాండవంబాడిన స్వేదబిందుతండంబంతయు శమించినది. మైమఱపు వదలుచున్నది. ముఖము సూక్ష్మనిశ్వాస జనితంబగుచున్నది. నారచించు నీ కపటనాటకమందు నాయకీనాయక పాత్రత్వరసంబు భంగంబగునను కొంటిఁగాని, మఱియు నిందునిది యొందుమెఱుఁగునే యిసినది. అదిగో! కనులు మూయుచుఁ దెఱచుచునున్నాఁడు. ఇంక నాయుద్యమంబున నే నుండెనఁగాక, (చాటున కేగి ప్రకాశముగ)

శ్లో॥ భర్తా యద పి కామశాస్త్ర నిపుణో విద్వాన్కులీనో యువా
దాతా కర్ణ మపి ప్రసిద్ధవిభవ శ్శృంగారదీక్షాగురుః.
స్వప్రాణాధిక కల్పితా ప్రియతమా స్నేహేన సంవర్ధితా
తం కాంతం పశువద్విధాయ తరుణీ జారం పతిం వాంఛతి,

మాన—(ఆలకించుట నభినయించి లేచుచు విస్మితముగ) ఆఁ, ఎచ్చటనో నా దేవికంఠస్వరము వినవచ్చుచున్నదే? (దిగువనున్న పఱుపు జూచి) ఇదేమి? ఈతల్పమెచ్చటిది? దీనినిట నెవరుంచిరి? ఇస్సీ! ఎంతమంద ప్రజ్ఞుఁడ? నా రాజ్ఞి యీయంతఃపురముననే యెచ్చటనో డాఁగి యీ చప్రలాపము సేయుచున్నది. అది తెలుసుకొనలేక యెంతలో దానికాస్యాస్పదుఁడనైతి. దిక్కులు పరికించుచు మఱల నెచ్చటనో డాఁగినది. ఇంక నేఁ దెలుసుకొనలేకుందునా తెలుసుకొనెదఁగాక. (అనుచు నొకవైపు నన్వేషించుచుండఁగా)

మదనమాలిని—(వెనుకఁగ ప్రవేశించి) ఇఁక నిచ్చట నీతల్పముండరాదు. (అనుచు దాని నెత్తుకొని జాగ్రతగ శయ్యాతలమందుఁ బఱచి మఱొకవైపున డాఁగును)

మాన—(అంతట నన్వేషించుచు నచట తల్పము లేకుండుటజూచి మఱింత విస్మితుఁడై) అరె? ఇంతలో నీతల్పమేమయ్యె? (శయ్యవంక

దృష్టిమఱల్చి) అప్పుడే ఆశయ్యాయుంచె పరమర్చిరి! ఇదంతచూడఁగ నాకేమో మతి విభ్రమము వాటిల్లినట్లున్నది. ఇంతకుమున్న విననైన శబ్దస్వరూపమెవరికెంత స్వరమో అదియును విస్పముగ స్ఫురించుటలేదు. ఆస్వరము. నారాజ్ఞ దేయగునా కాదాయని మఱల సందేహము గల్గుచున్నది. దృష్టాదృష్టమైన యిచటి తల్పమే మహామాయము కాఁగా. శ్రవణాదష్టమైన శ మేమని నిర్ణయింపనగు? కాని ఆశబ్దానుమాత మిప్పుడు కొంచెము కొంచెముగ స్ఫురణకు వచ్చు న్నది. మది? "జారంపతింవాంఛతి" అనఁగా? జారుఁడగుఁ బతిని గోరుచున్నది ఎవరు? "తరుణీ" ఓహో! సరె! ఎప్పుడు? ఎందుచే? అందుకు సమాధానము లేదు. కాని, దీనికి పూర్వపదము "తంకాంతం పశునద్విధాయ" అని వినవచ్చె. అనఁగా? "తంకాంతం" అతనిగని, పశుగని; అప్రమనవసరము. ఇంతకుఁ దరుణముగలయాఁడది యెట్టి నిప్రయోఁనను, తనమగఁడగువానిఁ బశుప్రాయునిఁ జేసికొంకుచుగ కోరుచున్నదని ముఖ్యమగు భావము. ఈ వాక్యంబులు పురుషులెడ స్త్రీల కశ్లీలంబులు. అట్టిచో సిసి నా రాజ్ఞనోట నెటులు వెలువడు? అది యసంబద్ధము. చూడంజూడ నిది యంతయు నా మనోగతియే. ఇది నిశ్చితామే కాని వ్యర్థమనోగతి కాదు. వశీకృత్తి సమావేశమునకుఁ బూర్వమా యుద్యానవనంబున నీచవాగ్గుంభితయగుచు నన్ను సమీపించిన నక్తియే నా దేవి నచ్చెట. ఆవశీకృత్తియని భావింపఁబడునదే మ. త్ని. ఇఁక నిందు సంశయము లేదు. కనులు మూసుకొనుచు) పాపము శమించుఁ గాక. (కనులు తెఱచి) మహా తివ్రతా రత్నమగు నాదేవియుం దపోహ మారోపించుకొనుచుంటి (సాలోచనముగ) ఏమీ! అహోహమా! ఎట్లు? ఔను, ఏలకాదు ?

సీ॥ ఆనాఁడు నాముందు • నంతసి నువిషి
యట్టె యంత్రమున నా • దాడు టొకటి
మగువ యెంచిన యెట్టి • మగనైన వంచించు
నరనిముసంబులో • ననుట యొకటి

యన్నివిధంబులఁ • దన్నుఁ గొలిన యొండు
సతియుండెనను భ్రమ • సలుపు టొకటి
యేదో కార్యార్థమై • యేగ నా వనమున
దమి వృద్ధిఁజేసి నన్ • దార్చు టొకటి
గీ॥ యిప్పు డది యా గృహముఁ బాసి • యేగుదినమె
యిటుల బంధింపఁబడిన యీ • యింటియందు
నిదియు లేకుండు టొకటి యి • ట్లెన్నొ మదికి
దీని పన్నుగడనియె తా • ర్కాణమయెడు.

ఇంకను ఇందు సంశయమూ? నిజముగ.

చ॥ అగుసగు నీ గవాక్షముల • క నిబంధన లేమిచేయమిన్
జగవగు సేవకాళి నటు • దార్చుచు వారల కెట్టి యాశయో
వగఫునఁగూర్చి వార్లఁ దన • వశు లఁజేసుక బైటకేగఁగా
నగు విధమేదొ పన్నుకొని • య వ్వణిజుల్ రమియించుచుండెనే.

లేనిచో సర్వవిధములు నొకరికొక రెనయగు టెట్లు? అది పోని అది లేనిదినమే యిది లేకుండు టేమి? నిస్సంశయముగ నదియే యిది. ఇదియే యది. కాని యెంత సాహసురాలు! నాస్థైర్యత్వ మంతయు నణగార్చి, నాకనులకు కామాంధకార మనెడు కారముఁగొట్టి, నిజనాథుం డనగు నన్నే జారున కుపజారునిగఁ జేసుకొని, సర్వోపభోగముల ననుభవించుచు నన్ననుభవింపఁజేసి, నేఁ జూచుచుండఁగనే వణిజుండగు మణిమంతుని స్వంతసొమ్ముగ నాతని వెంబడించి పోఁజాలినది. అందు కెంత మెచ్చవచ్చు? ఛీ! అందు కింక సిగులేక మెచ్చుకొనవలె.

గీ॥ బాహ్యమందొండు నడప • మనసునందు
నొండు నడపఁగల్గి జా • రోపజార
సంగతి రహించునట్టి స్త్రీ • జాతియందు
దేని మెచ్చంగఁగూడ దజ్ఞానబుద్ధి.

నిజముగఁ జూడ,

చ॥ సతి యననొప్పు స్త్రీయొకటి • తృన్న లినుండునో లేదో? యందఱున్
సతత పరాభిలాషహృది • సంగత ఙ్గితప చేతసల్

వితత వివాదతత్పరలు • వేధవచస్కలుఁ జిత్తచంచలుల్
సుతహితభర్తృబంధు భయ • శూన్యల పూజ్య లనూయమానసల్.

ఇదియెల్ల నిక్కము. అట్టిచో నిట్టి స్త్రీ లుండు నేమి? మగల యునేమి? ఏమంటివి? ఛీఛీ! దీ నోక్కదాని గుఱించి స్త్రీలనందఱ నిందించుట నాతోఁట్ల కట్టిపాడి? పాడియో బాడియో నా డ వదలినది నా కదియే పదివేలు చాలు. ఈ మాటల నేమనుచుంటివి? అట్లని మిన్నకుందునా?

ఉ॥ నాధు ననాధుగాఁదలఁచి • నైచ తఁగాంచి స్వవిద్యకంతకున్
సాధక మన్యనాధురతి • సంభ్రమ మంగతి యుంచు మించి వై
శ్యాధము వెంటనంటి చను • నాకులట వ్యధియింప కే యెటుల్
సాధువుగాఁ జెలంగుదును! • సత్వరమే నిదె వెంటనంటుదున్.

(అనుచుఁ బండ్లు పట పట లాడించుచు నిష్క్రమించును)

మదనమాలిని— [ప్రవేశించుచు]

మ॥ పతి యెంతో మది నన్ను మాయ సతిగా • భావించి రౌద్రార్భటిన్
సతియా నన్ను వధింపఁబూని చనియెన్ • సందేహ మింకేల? యీ
గతిగాఁ బోవుట యింక మంచిదెసుమీ? • కానిమ్ము డే యేను నీ
గతిగాఁబోయి మఱొంతు చిత్రమును దాఁగాంచగఁ జేయున్వ్రాలెన్.

(అనుచు భూగర్భమునుండి నిష్క్రమించుచుండఁగ నవనిక జాఱును)

(అవనిక లేవఁగా)

దేశము—నగరబాహ్యారామము.

మదనవతి మణిమంత నే పథ్యంబువీడి స్వస్వరూపమున శయ్యపై విచార మభినయించి కూర్చొనియుండును]

మదనమాలిని—(భూగర్భద్వారమునుండి బైలెడలి మదనవతిని జూచి విస్మితయై దాని ప్రక్కఁజేరుచు) మదనవ యిదేమి?

మదనవతి—(మదనమాలినిఁ జూచి (త్రుళ్ళిపడి) నీ విటకువచ్చి యెంత సేపైనది ?

మదనమాలిని—ఇప్పుడే కాని నీవెందుకు విచారమున నుంటివి ?

మదనవతి—అచట విశేషమేమి ?

మదనమాలిని—మన మనుకున్నదానికి భంగమేమియు లేదు. కాని నీ విచారమేమి?

మదనవతి—మన మనుకున్న విషయంబులన్నియు నిఘ్నముగ సాగునా యనియే.

మదనమాలిని—(మందస్మితముగ) ఓసి వేలా!

గీ॥ నారచించు నీ కపటంపు • నాటకంబు
దైవకృప సమస్తంబుఁ బ్ర • దర్శనంబు

మదనవతి—(వారించి)

కాఁగలదు గాని దైవసం • కల్ప మన్య
థైనచో సిద్ధినాథుచే • హానియొదవు.

మదనమాలిని—ఏమిహాని యొదవు?

మదనవతి—ప్రాణహాని.

మదనమాలిని—మన యదృష్టవశంబున నదియే యొదవుచో నింకఁ గావలసిన దేమి? కాని యట్లు జఱుఁగదు. ఒకవేళ నట్లుజఱిఁగిన నేమి?

గీ॥ పతియె తన సతిప్రాణంబుఁ • బాపఁదలఁప
నంతకన్నను సతి కేమి • యవసరంబు?
సర్వపాప విముక్తయై • శాశ్వతముగఁ
బరమపదమందు సుఖయింపఁ • బడునుగాదె?

మదనవతి—ఔఁగాక. ఐన నిది సాంతమగులోపల నెన్నియో యనృతములాడవలెఁగదా?

మదనమాలిని—

గీ॥ అనృతంబొండెయేమి? ప • త్యనుసరణము
నందు జారత్వమొండె చౌ • ర్యంబునొండె
యాత్మహత్యయు బ్రహ్మహ • త్యాది వివిధ
హత్య లొండె జూదంబొండె • యఘము లేదు.

మదనవతి—అదిసరె! ఇది య దేలయగు!

మదనమాలిని—నీయభిప్రాయమెట్టిదని?

మదనవతి—ఈకృత్యంబుచేఁ బతిస్వాంత మిప్పు డెట్లలరుచున్నది?

మదనమాలిని—ఎట్లలరుచున్నది?

మదనవతి—పటుతరంబగుఁ గష్టమున నలరుచున్నదనినా యభిప్రాయము,
మదనమాలిని—ఔననుకొ ?

కం॥ ఎంతగ మనచేనాథుని,
సాంతంబున గల్గుచుండెఁ • బటుతరకష్టం
బం తు నింకఁబదంతేలు,
సంతోషమె పతికిచెందు • సత్యము మనచే.

మదనవతి—ఎప్పటికది సంభవము ?
మదనమాలిని—ఎప్పటికో యననేల ?

కం॥ ఎప్పుడు మనకథసర్వము,
జెప్పుచు బతిపాదయుగళిఁ • జేరుచువినయం
బొప్పు క్షమార్పణ గోరుదు,
మప్పుడె యీ కపట నాట • కాంతము శుభము.

మదనవతి—సోదరీ ! యీకృత్య మొనర్పుట కాలస్యమేల ?
మదనమాలిని—ఇప్పుడేమైన నపాయము రానున్నచో నీకృత్యమిప్పు చేయక తప్పదు. లేనిచో నీకృత్య మప్పుడే చేయుట లెస్స.
మదనవతి—(సంతసముతో) ఔనౌను. నిజముగా నావట్టునందే లెస్సగ నుండు.

సోదరీ? గీ॥ గ్రన్ననమనముప్డి • కర్పూర హారతుల్
మనదు కపటనటన • మునకు స్వస్తి
జెప్పుభంగిఁ గొనుచు • జప్పునఁ బతిఁజేరి
యతని దయను పొంది • యలరవచ్చు.

మదనమాలిని—మఱి నేనదేకదా చెప్పునది ? కాని వారు వచ్చు సమయమగుచున్నదిఁక పరుండుము ? (అనుచు లేచును)
మదనవతి—(దీనస్వరంబున) నీ విచ్చట కేగెదవో నాకిపుడేమో భయముగనున్నది.
మదనమాలిని—ఏమాత్రము భయపడకుము ? నిన్ను కాచుకొని యీ సమీపముననే యుందును. కాని నేజెప్పిన విషయంబు లేమఱక మిక్కిలి జాగరూకతను మాత్రము మెలంగుచుండుము ? పరుండుము ? .(అనుచు నిష్క్రమించును)

మదనవతి —(శయనించును)

మాన—(చౌర్యనేపథ్యంబునఁ బ్రవేశించుచు దివటో)

గీ॥ కాలమను గోడి నయంధ • కారగర్భ
మునను లోకంబులను పిల్ల • లను విరతుల
నలుపుకై దాఁచుకోఁగ వై • చను మొంది
గుద్దుకొని యవెల్లయుఁ జావఁ • గూడునదియె.

మ॥ అటులే యన్యకులాంగనారతిని యొ • ప్పావైశ్య వంశాధముఁ
బటురోషంబునఁ బట్టి చీల్పఁగ బతే • పట్టయ్యొ నీరేయి, నె
ప్పటికి ల్గాఁ బగవానిఁ ద్రుంచుకొలకై • పాల్పడ్డచో భూ లిన్
దిటవౌ కీర్తిఁ గలాని కెప్పు డిదియే • దివ్యంపు మార్గంబగున్.

గీ॥ కాని యీ వణిజుండు నా • కాంత మ్రుచ్చి,
లించినటులతోఁ పదు మ్రుచ్చి • లించియున్న
యింక నెట్టి స్థైర్యంబొంది • యీమదీయ,
నగర బాహ్య వనంబు నే • నెగడఁగలఁడు ?

శా॥ ఏమో తే యితఁడెట్టి పన్నుగడతో • నిచ్చోటనే యున్నచో
సేమంబంచుఁ దలంచెనో ? యెఱుఁగమే! • జిత్తుల్ సమస్తంబునీ
భూమిన్ జంబుక రాశికిన్ మఱివణి • కుర్భాతాళికిన్ సామ్యగున్
వేమారుల్ తరువంగ నేల నిదియే • విస్పష్టమిప్పట్టునన్.

కాని యితఁడింత నిర్భయంబుగ నిచ్చటనే యుండుటకుఁగాఁ బన్నిన జిత్తేమియుండు ? (యోచన నభినయించి) ఓసి. యింతేనా?

గీ॥ ఈవనంబునందె • యీరేయి నుండుచో
ద్రోహి కాడితఁడు • నిర్దోషియనుచు
ద్రోషియగుఁడు వల్లె • దూఱమేగఁడెయంచు
నెంచిరానటంచు • నిచటె నిలచె.

ఇదియే వీఁడు పన్నినజిత్తు. ఈజిత్తు నేగ్రహింపలేని నాబుద్ధి నత్తు వేల? (పండ్లు పటపట లాడించుచు) వీనినింతమాతమునే విడతునా? ఇంక నిపడ కెక్కడో యరసెదఁగాక (అరయుచుమదనవతిపరున్నశయ్యఁ జూచి)

మ॥ అదిగో! టక్కులఅంకులాండి బలెగుజ్జులచెట్టి నిద్రించుచు
న్నది (చక్కగాజూచిమొగము చిట్లించుచు) యేమీయాయిదియొక్క
విధవచే • ద్యుంబొప్పివందేఁ! (సంతసముగ) బతే
యిదియుంగీడున మేలెయయ్యెను సుమా • యీకండ్లతో నాదు
డుదివేటొక్కని ప్రక్కగాంచనగు భ్రష్టుఁ జేయలేదం యుఁ.
ఇందుకు మాత్రము సంతసమే యగు న్నది, కాని

శా॥ వాఁడేడీయిట ? నాకు భీతిలి యిదే • బాగంపటోపారెనో?
(మదనమాలిను ద్దేశించి పండ్లుపటపడలాడించుచు) ఓసీదుర్వ్రవర్తని
నేఁడీవెంతయొకూర్చు నిర్భయరతిఁ దృప్తింపుచున్నావె (సుకీ
తోడున్నవా ముగాక యెుక్క రుఁడె సం • లోపాత్ర చిత్రంబులో
నేడన్గాని పరుండెనో ? చెప్పు కటా? యేమే కులధ్వంసినీ?
ఛీ ఛీ ! పాంసులా ? నీస్మరణ శ్రవణదర్శనాదుల మాత్రము
బ్రహ్మానందముం బొందు నా డెందంబున కెట్టి మంటఁ గూర్చుచుంటి
కులటా ? నిన్ను జూచునంతనే యిప్పుడు నా డలు కంపించుచు
కఁదే! ఇంకనిన్నిప్పుడే వధింపకున్న నామంటచల్లారునా ? (సమీ
చుచు .

ఉ॥ ఓసి దురాత్మురాల ? యిఁక • నోర్వఁగజాల సినేమదియ ఘో
రా కి నీదుప్రాణముల • సర్పణ సేయు దినంబువచ్చె రా
కాసి! మహాసతీత మునఁ • గ్రాలినదానవటంచు నెంచితే
గాసిలఁజేయుదో తిని • కద్దుప నభగ్నగమంటఁ గూర్చుదో ?
(అనుచు నొడినుండి ఖడ్గముఁదీసి పొడువఁబోవును)

మదనమాలిని——(అంతలో వెనుకగవచ్చి వారించుటకు సి ముగ
డును)

మదనవతి——(అంతలో నిట్టూర్పుని గు చుఁ దశముఖవిలాస మా
కగుపడున ఐ లోకవైపున కొత్తి లుచుండును)

మాన——(అంతలో దానిఁజూచి ముగ్ధుడై తనయత్నము మాని తన
ఆహా ! ఇట్టి సౌందర్య లలామ నెట్లువధించుదు ? ఛీ మ
దీని సౌందర్యాదులకు ముగ్ధుడగుటకన్న మూర్ఖత మగలదా
(మఱలఖడ్గము నెత్తుచు సాలోచనముగ) అసలీ ఎ స్త్రీహత్య క

ఖడము దింపుచు) ఇపుడేమియుం దోఁచుటలేదు. అవశ్యముగ దీని
ని ప్పుడే వధింపకున్నచో నామానమునకు భంగము. వధించుచో
నాజ్ఞానమునకు భంగము. అసలదే యిదగునో కాదో ? ఇదేమి ?
మఱల నగునా ? కాదా ? యను సంశయము కలుగుచున్నది ?
ఎట్లు సిద్ధాంతీకరించుటకును వీలులేదు. అదే యిదగుచో నీవిధ
ముగాఁ బోవునది. యెప్పుడో యీప్రదేశము సరము విడచి
పాఱిపోవక నింక నింతవఱకింత నిర్భయుంబుగ నిచ్చటనుండుట
కిచ్చగించునా ? నాకట్టిది ప దల యిదెఱుంగనిదియా ? ఇదం
తయు నేమో యాశ్చర్యము నే యున్నది. ఐనను లేపిచూచెద.
(దాని చెవిదగ్గర ముఖము జేర్చి మెల్లగ) మనోహరీ ? మనో
హరీ ! (అనిపిలిచి యదిలేవక పోఁగా దాఁ (ద చు) మదనమాలినీ
మదనమాలినీ ! (అప్పటికి లేవకుండఁగా జనాంతికముగ) ఊఁ
హూఁ ? (మఱల) శృంగారవతీ ! శృంగారవతీ ! — ఇట్లునుగాదు.
సౌందర్యనూధీ ! సౌందర్యనూ నీ ? — మఱొకవిధముగఁ
జూచెద—ప్రేయసీ ! ప్రేయసీ ! — ఇఁక పి లతో లాభములేదు.
(అనుచు దాని చెక్కులు దువ్వె యొ లుఁదవిడి — ఇది నిజ
ముగ గాఢముగనిద్ర నొందియున్నది. ఇంత గాఢనిద్రఁ జెందు
టకుఁ గారణంబేమైయుండు ? ఏముండు ?

గీ॥ అదియె యిదియైనఁ గాకున్నఁ • బదిదినంబు
లుండి రేయుంబవల్లు నా • నుండి నేఁడు
వీని నుండియు రతిసుఖం • బానియాని
యుండుకతమునఁ గడు స్రుక్కి • పండెనిటుల.

ఇంక నే నిచ్చట నేనిటుల తడవుసేయుచో నీనడి నెవరైనఁ గన్పెట్టఁ
గ, కన్పెట్టుదు నది నా సరమానంబులకును భంగకరంబు ఎటులైన
నే నెవ్వరికంటఁ బడక దీని టనుండి తప్పించుట నాకిపుడు
కర్తవ్యము.

టిపాపక భుజమందుఁ జేర్చి నిదురం • జెన్నారఁగావింపమే ?
టులే దీనిని యిప్పుడు ` యతి ని • ద్రావ వోకుండనే

యిటనుంచెత్తుకవోయి నా గృహములో • నిష్టానుసారంబుగా
విటనారీమణివైన దీని నిజమూ • న్మృత్తిన్ విచారించుదున్.
(అనుచు నెమ్మదిగ దాని భుజముపై నిడుకొని నిష్క్రమించుచు)

మ॥ ఇఁక నెవ్వండును నడ్డురాని యొకఁడే • యెటులా జగంబంత చ
క్కక నేతెంచి రణోన్ముఖంబుగ నగున్ • గానీ! భయంబేమి! యి
ప్డొకనిన్ లక్ష్యము సేయుదో? చటుల ద • ర్పోద్దీప్తునై దుర్భయా
నక రూపంబునఁ జిక్కఁ జేచనియుదున్ • దాష్ట్రరగన్యాయతన్.

(అనుచు నిష్క్రమించును)

మదనమాలిని.—(సంతసముగఁ బ్రవేశించుచు) ఆహా! నా కపటనాటకం బున నెన్నిరంగంబు లమర్చుచుంటిన్. అన్ని రంగంబులును నే ననుకున్న దానికంటె వేయిరెట్టులు రసవంతములై సమగ్రముగ నే రమణీయంబుగఁ బ్రదర్శింపఁబడుచున్నవి, గాని యొక్కటియు వ్యర్థమగుటలేదు. నామనోహరుండిప్పు డిటకేతెంచి తానెవ్వరినెత్తు పోవుచుండెనో తానెఱుంగఁడు. ఆ యెత్తుకొని పోఁబడు వ నేనేనని యాతని యభిప్రాయము. ఇదియే నా కపటనాటక ము శృంగారము. ఇప్పుడిచట నేమి విచిత్రము జరిగెనో ఇంకముందేమి చిత్రము జఱుగఁగలదో నాకుతప్ప నా నాథునకే మెఱుఁక? మొ దట మణిమంతాభిధమునకుండి యిపుడు నామూలముగా భావింపఁ బడి నా నాథుచే బ్రముచ్చిలింపఁబడిపోవు నా చెల్లెలగు మదనవతి యిఁకమీఁద చేయఁబోవు శృంగారమే పరమ నర్మశృంగారము యింక నేనును సత్వరముగనే పోవలయును. (భూమిపై దృష్టిని) ఆహా! తగునంత ధనమున్నచోఁ దలఁచునంతపని యేల కాఁ గదు? నగరాభ్యంతరవనమునుండి యీ నగరబాహ్యవనంబునకు పైతము నొక్క వేయిరత్నంబులు మనవి కావనుకున్నంతనే యెం తో చమత్కృతి నొప్పి యీ భూగర్భరహస ద్వారమేర్పడిన. ఈమార్గంబున నొక నిముసంబులో నచ్చట చేరఁగలను. ఇంక దేనికాలస్యము? (అనుచు నచటిభూగర్భద్వారమునుండి నిష్క్ర మించుచుండఁగా నవనిక జాఱును).

(మదనమాలినీ కేళీగృహము.)

(మానపాలుడు తాఁ గౌఁగిలించి తెచ్చిన మదనవతిని శయ్యపై నిడి)

మాన—(దానిని బరికించుచుఁ దనలో) ఇదేమి! ఇది శృంగారవతీదేవియు మదనమాలినీదేవియుఁగాక మఱొకవింతరామణీయకం బొందుచున్నదే! ఏమీ యాశ్చర్యము. (ఆలోచన నభినయించి) ఇందుకై యాశ్చర్యపడ నవసరము లేదు. యౌవనమునుండు ప్రతి స్త్రీయు నిట్లొక్కొక్కతఱి మార్పుగా గన్పించుట సహజసిద్ధము.

॥ ఒక్కతఱి జగన్మోహిని • యొక్కొ! యనగ
నొక్కతఱి బరిచారిక • యొక్కొ! యనగ
నొక్కతఱి వారకామిని • యొక్కొ! యనగ
నొక్కతఱి గులకాంతన • నొప్పు యువతి.

అందుచే నిది ఆయిరువురిలో నేదో యొక్కతె కాకపోదు. లేక ...దనమాలిని శృంగారదేవియు ఖ్యాలగు కులటవ్యక్తులుగాక వేఱుగానిది ...సీమంతుని నిజధర్మపత్నియైయుండునా! (చక్కగా దాని బరికించుచు) ...ట్లనుకున్నను భేదమంతయెక్కుడుగా గన్పించుటలేదు. అదుగో కొంచె ...గాఁ గదలుచున్నది, ఈసమయముననే దీనిబాగుగా మేల్కొల్పి డాఁగి ...లో దీని కలవరింపు టాలాపంబులచే నిజానిజములు బయల్పడగలవు. ... చేసెదఁగాక. (అనుచు దానిని బాగుగా గదలించుచుండును.)

...నవతి—(విసుగునభినయించి) అబ్బా! ఏమిటండీ! మీకెప్పు డొకటే పిచ్చి.

...న—(తనలో) ఆహా! (ఇపుడు బాగుగా మెలకువునకు వచ్చుచున్నది ఇంకను గదలించి డాఁగెదగాక. (మఱల దానిని బాగుగా గదలించి డాఁగును.)

...నవతి—(వెనుకకు చేయిటోసిచ్చి అబా! చాలు లెండు. ప్రయాణము సమయములో సైతము నిదేపి చ్రయా! ఇప్పుడేకదా నేఁగను లుమూసినది. ఇంతలోనే మఱల లేపెదరేమి. (చిఱునగవున వెనుకకు మఱలుచు మీకు నిదురపట్టుటలేదా! (తన కొక్కెవరుఁగని పించకుండుట... విస్మితమభినయించి) సరె సరె! ఇంతలోనే నామీద కోపమా? (లేచి కూర్చుని నలుదిక్కులు బరికించుచు

విభ్రమముగ) ఏదీ? (మంచమునుండిదిగి మహావిభ్రమముగ) ఓసి నా తెలివి తెల్లవార. నానాథుడు చల్లగాలికై యెప్పుడోపోయి బైట పరుండగా నా యీ మతివిభ్రమమేమి? ఛీ! రోజునైన పాడలవాటు చేత నిట్లు కలవరించుచుంటి. ఇది నానాథుని పిచ్చి కాదు. నా పిచ్చి. ఇంక నోరు మూసికొని పరుండెద. (మఱల పండుకొని వెంటనే లేచి ఇంకేమి నిదురపట్టును. అబ్బ! ఎంతమంచి నిదుర చెడి ది. అంతనిద్రయు నొక్క కలవరింపుతో నెటో మాయమైనదె? కాని . (శయ్య నంతయు దవిడిక్రింద బరికించి విస్మితముగా) ఇచ్చు నాపుస్తకమేమైనది! ఈశయ్యాతలమింత పెదిగా నున్నదేమి! ఏమీ చిత్రము! (నలుదిక్కులు బరికించుచు అరె! ఈహర్మ్య మెచ్చటిది?

ఉ॥ ఏమిపుడొక్కతోటను ప • సించి పరుంటిమి కాదె యట్టి చో
నేమి విచిత్ర మిద్ది! నిది • యెక్కడిసౌధ మిదేమి శయ్య! యే
మీ మతివిభ్రమం బిటుల • నేర్పడి యుండుట ఎవ్వడైన మే
మేమరియుండ నన్ను దమి • నివ్విధి ముచ్చిలియుండఁబోడుగా.

కాకున్న స్వప్నమా?

ఆట॥ గీ॥ స్వప్నమెట్టులగును • బాగుగాఁ గనుఁదోయి
విప్పిచూచుచుంటి • వెరివరిది
నేమిచోద మౌర? • యింకఁజోద్యం బేమి
యెవఁడో న్నుదొంగి • లించియుండు

ఆఁ నిజముగా నంతపనియే జరిఁగినదా? జరుగుటయం దాశ్చర్యమేమున్నది? ఛీ! భగవంతుఁడు నాకొసంగిన యీ పాడుసౌందర్యమునకెవఁడో మోహించి యిట్లొనర్చియుండు. మఱియు నీతఁడెట్టి మేటిబలశాలియో కాకున్న ఇంత నిర్భయముగ మానపాల మహీపాలున కత ంత మిత్రుండగు నంతవాని భార్యనగు నన్ను ముచ్చిలించి తేసాహసించునా! దైవమా? నాకెట్టిగతిఁ బ్రాప్తింపఁజేసితివి? నేనెట్టి దుష్పథముననైనను వర్తించి యుంటినా? విధికృతముచే మానపాల మహీపాలునిమా తము ప్రేమించితి అంతమాత్రమునకే నాకిట్టి శిక్ష విధింపనెంచితో? చేసిన ంమో చేసితి. ఇంకను జేయుదుననుకొంటివా? ఆయల్పమగు నేరము

స్సైతము నీవొనగూర్చిన నావయోపిశాచమే రయొనర్చెఁగాని నామ నఃపూర్తిగ నేనొనర్చలేదు. అట్టినాయందు నీకింతకసియేల? అటులైన నీ కలుషాపాదితమగుఁ బాడు సౌందర్యదేహ మిదేవదలుచుంటి. ఇంకనీ బొందితో నిల్వఁజాల.చాలను. ఈనన్నుమ్రుచ్చిలితెచ్చిన యాదుర్మార్గు కామి యెవఁడో వాఁడువచ్చి స్పృశింపనున్న యీశరీరమున నెంతమాత్రము నిలువఁజాల. నిలువజాల. దైవమా! ఇకనెంతమాత్రము నిలువఁజాల. హా! హా! దైవమా! దైవమా? హా దైవమా! (అనుచు మూర్ఛిలి క్రిందఁ బడును)

మాన—(ప్రవేశించుచుఁ దనలో) ఇపుడు దీనిని నా మదనమాలిని యను టకు వీలులేదు. నిస్సంశయముగ నావణ్జిగాయ యగు శృంగార దేవియే. కాని ఇపుడు నాకు కర్తవ్యమేమి? లేనిపోని యను మాన పిశాచగ్రస్త చిత్తుఁడనై దీని కెంత వంతఁగూర్చితి! కాని మ్మి? ముందు దీని నెట్లో సమాధానపరుపకున్న వీలులేదు. (అనుచు దాని సమీపించి స్పృశించుచు) శృంగారదేవీ! (అని పిలుచును)

మదనవతి—(త్రుళ్లిపాటున లేచి రౌద్రంబున ఎవరు నీవు? దూరముగ నుండుము? (అనుచు నీవలకు వచ్చును

మాన—మనోహరీ! నన్నపుడే మఱచితివా? ఇదిగో! ఇటు నా వైపునకు దృష్టిమఱల్చి నేనెవ్వరనో ని న్నేయుద్దేశ్యముతో నిచ్చటకు దెచ్చుకుంటినో చక్కగా నూహించుము. ఇదిగో నే నెవ్వగనో యింకను దెలుసుకొనలేదా?

మదనవతి—ఏమో!

మ॥ తమ రెవ్వారలో! యీగృహం బెవరిదో • తా మీ లంబందు స ద్దమిచౌర్యంబు యఁ జేర్చు టేలొకో? భవ • త్తాత్పర్యమేమో? మదీ యమనోజ్యోతికి గోచరింపదు కదుర్ • హా! దైవమా? యంచు స త్యముగా నాదు మనంబు చింతిలెడు ను • ద్దండక్రియర్ నిన్ననర్.

మాన—ఓసీ! పిచ్చిదానా? ని న్నీ విధముగ దొంగిలించుటకుఁ గల కార ణము, సాహసము, సాహ స్యము నాకుఁ గాఁక మఱెవరికుండు?

మదనవతి—(బిత్తఱిచూపులతో భయ మభినయించును

మాన—ఇదుగో! దేని కిట్లు భయపడెదవు ?

శా॥ ఈభంగిన్ భయమొందెదో తగునటే? • యీవైపుగాఁజూఁడు! నీ
వే భూపాలు మనంబు దొంగిలితివో! • యే భోగముల్పొందితో
ఆ భూపాలుఁడ నిన్ను దొంగిలి తదీ • యంబైన భోగంబులన్
నే భోగింపఁగ నున్నవాఁడ మగుడన్ • నీయందె నిక్కంబుగన్.

ఇఁక నెంతమాత్ర మనుమానింపకుము. (అనుచు దాని నోదార్చుటకు దాని పీఁఱపై, జేయివేయఁబోవును)

మదనవతి—(వానిని నెట్టుచుఁ గోపంబుగ)

ఉ॥ ఓలఘుబుద్ధి! తాళుమటు? • యూరకచూచుకొలంది నింక పై
వ్రాలఁగఁ జూచెదో ఖలుఁడ? • పైగ రవంతయు లేక భూ
పాలునటంచు వచ్చెదవు • పాపియు దొంగయుఁగాక యెట్లు భూ
పాలుఁడు దొంగిలించుఁ బర • భామల నెంతటి మోహముండినన్.

మాన—ఓహో! నే నీప్రచ్ఛన్నమున నుండుటచే గుర్తింపఁజాలకుంటివి. కాని నిజముగా నీ మనోపాలుఁ డగు మానపాలుఁ డను మహీపాలు నగుదునో కాదో యిపుడే చూడఁగలవు. (అనుచు నిష్క్రమించును)

మదనవతి—(చిఱునగవున పెదవి గొఱుకుకొనుచుఁ దనలో) సరే రానిమ్ము.

మాన—(చోర నేపథ్యముఁ దీసివైచి స్వస్వరూపమునఁ బ్రవేశించుచు) ఇదుగో ఇప్పుడైనను నే నెవ్వరనో గుర్తించుము?

మదనవతి—(ఆశ్చర్యముతో జూచుచుండును)

మాన—ఇఁక నెంతమాత్రమును జాగొనరింపక శీఘ్రముగ నీ బిగికౌఁగిటం జేర్చుము. (అనుచు దాని చేయిఁ బట్టుకుని) రమ్ము.

మదనవతి—(చేయివిదల్చుకొనుచు)

ఉ॥ చాలునుచాలులెండిఁకను • ధూర్తవరుండన ఘనంబదేమి పో!
స్త్రీ లతిచంచలాత్మలని • చెప్పుటలగ్గగుఁగాని యిట్టి భూ
పాలురు నిశ్చలంపుహృదిఁ • బాయుచు నన సతిన్ దలంచుచో
గేలిరొనర్పరే బుధులు • కీర్తితొలంగదె ముప్పుఁగల్గదే.

ఏదెట్లున్నను అయ్యో! ఇంకేమున్నది? ఆ నగర బాహ్యారామమున నా నాథుం డీరేయియే యెట్లయినను నేనిట్లు మ్రుచ్చిలింపఁబడుట గుర్తించు. వెంటనే సేవకుల నలుదెసలకు నన్వేషింపఁ బంపు. అప్పుడితరంబుగ నెట్టి జాడలుఁ జిక్కకుండుటచే అసలు నా భర్త దొడ్డ యనుమాన పురుషుఁడు. పదంపడి మిగుల సేవలమారివాఁడు. అట్టిఁడీ నా జాడ నెట్లయిన గుర్తించకుండునా? గుర్తించి యే రాజన్యుల సహాయమునన్ మగుడ వచ్చి నీ మీఁదికి దండెత్తకుండునా? పిదప జయాపజయము లెవ్వారివైనను నాకళంకము దేశదేశముల వాపించదా? అయ్యో! అయ్యో! రత్నవర్తకమణిమంతుఁడనియు మహా పండిత మణిమంతుఁడనియు దానకర్ణమణిమంతుఁడనియుఁ బలువిధంబులుగాఁ బేర్కొనఁబడి దిగ్దేశముల తన యశశ్చంద్రికల వ్యాపింపఁజేసిన యంతవాని భార్యయగు శృంగారసౌందర్యమాలినియనునది యొక భూపాలునితో నున్నదన యెంత యపతిష్ట? హాస్యముగా నెట్టిదుష్పథమున వర్తించుచున్నను శృంగారవతి స శృంగారవతియని మీచేబిరుదువహించి పితృభర్తృవంశంబులకంతకును ప్రఖ్యాతిఁ దెచ్చిన నేను నిజముగా నింక జీవింపఁగలనా? భూవరా! ఇదేమి ఘనకార్యమని యెంచితివి? మఱల కొలఁది దినములలోనే వచ్చి యొరులకింతమాత్రమును దెలియకుండునట్లు తమ ప్రేమసుధారసంబును దృష్టికరంబుగఁ గ్రోలుదునను నడియాసతో నుంటిని గాని యింతలోనే నీవింత కట్టడితనంబున కొడిఁగట్టుదువని కలనైన దలంచలేదుకదా? ఇంతలోనే యేమి మునిగిపోయినదని యిట్లొనరించితివి రాజా! నీకును నన్నుమించు సౌందర్యవతియగు భార్యయే కలదు కదా! ఇదేమింత నీచకృత్యమునకుఁ బాలుపడితివి? రాజా! రాజా! నీవు నిజమగు రాజువే? నీవేమి రాజువో నాకు బోధపడుటలేదు. ఛీ ఛీ! (కనులుమూసి క్రిందఁ బడఁబోవును)

మాన—(వారించి పట్టుకొని తనలో) దీని దీనాలాపంబులు వినుచో నా గుండె జలదరించుచున్నది. ఏమి చేయుదు? నే ననుకున్న దొకటి యైనదొకటి (దానిని బుజ్జగించుచు)

మ॥ అబలా! బాలవిధంబుగా నిటుల న • న్నాడంగ నాయంబె నీ
సొబగున్ముద్దుల మాటలొల్కు మొగమున్ సొంపైన వాక్యామృతం

బుబలాటంబుగ వెల్లడించినను మో • హోద్దీపితుఁ జేసినం
త, బల(ప్రౌఢవు నీవకావ ! కననా • తప్పేమి చూపెట్టుమీ.

మదనవతి—(కనులు తెఱచి యాతని చెక్కిళులొత్తుచు) మనోహరా! నిజముగా నీ తప్పేమియు లేదు. కాని ఇఁక భావి కర్తవ్యమేమో నిర్ణయింపుము.

మదనమాల—(భూగర్భమునుండి చప్పుడు గాకుండ ప్రవేశించి యొక మూలడాఁగును)

మాన—మనోరంజనీ ! (అనుచు దాని గడ్డముఁబట్టి)

ఉ॥ ఆర్యకులావతంసుఁడగు • నాత్మ సమానుని భార్యవైన నీ
చర్య సువాగ్మనోనుతము • సర్వజగైక విభాసితాంగ సౌం
దర్యముఁ (జేయుచుంబడము • నైజము నీకల నట్టి నిన్ను దు
ష్కార్యము చేసి ఖేదమున • గాసిలఁజేసితి నెంత దుష్టుడఁ.

రమణీ! ఇంక గతించినదానికి చింతించిన ఫలమేమి? కోంచెము తడవాశయ్యాపై విశ్రమించుదము రమ్ము? (అనుచుఁదాబట్టుకొనియే శయ్యాతలము సమీపించుచుండును)

మదనమాలిని—(ప్రవేశించుచు) (తనలో) నారచించి ప్రదర్శించెడు నీక పటనాటకమునందు కథానాయిక పాత్రము నెంతగాఁ దనకు తెలియకుండా తనకిడినను మిక్కిలి రసవంతముగనే రంగమును భాషించుచున్నాఁడు నిజముగ నానాథుఁ డెంతటిసరసగుణాని తుఁడు? కానిము ? ఇంక నాకృత్యముననే (ప్రవేశించెద) ప్ర॥ ఆఁ మదనమాలి కేళీసౌధ మందెంత పని జరుఁగుచున్నది? (శృంగారదేవి మానపాలురు తుళ్ళిపాటున నభిముఖులై విభ్రాంతమునఁ జూఁచుచుందురు)

మదనమాల—

గీ॥ ఎవఁడు తన మనోహరు డౌఁచు నెసగుచుండు
నతఁడు మఱియొక్కదాని సంగతినిజేర
నోరఁజాలునె? యేమంచియు విదమైనఁ
బుం • లీవృత్తిఁ జరియించుఁ బొలఁతిమైన.

(క్రమముగాఁ గోపము నభినయించుచు) అట్టిచోఁ హీనకులజాత యగుదీనిని, ఈవగలాఁడిని మహారాణినగు నాయంతఃపురమునఁజేర్చి నాశయ్యపై నానాథుఁడే స్వయముగా నలంకరించుచుండగాఁ నేనెట్లు సహింపఁగల్గుదు?

గీ॥ అగ్నిఁగాలిన ఛేదితంబైన నొఅవు
వలన బాధితంబైనను స్వ మెపుడు
దుఃఖమొందదు గురిగింజతో సమముగఁ
దూఁగుటను నదిఘటియింప దుఃఖమొందు.

ఆగతియేనాకు సంభవించినది. ఇంక నేనీ యవమాన జనితదుఃఖ మెట్లు భరింతు? నాకిఁక గతియెయ్యది? విధీ! నాకింక నన్యశరణ్యమేమి? సర్వవిధంబులను నానాథునిచేతనే నేనవమానితనైతి. ఎట్టి యనూయఁ గూర్చకనే పరదారా సంగమాభిలాషుండగుఁ జతిఁ గలదాననైతి. అట్టి పతిహృదయమునకే యసతిగా భావింపఁబడితి. తుదకీ సతీయంతఃపురమే యసతీ విలాసపురమయ్యె. ఛీ! ఇంక నేనీ ప్రపంచమున దేనికుండవలయు. మహారాజ్ఞినగు నేనేయిట్టి కట్టడితనంబుఁ గనులారఁ గాంచుచు నోర్వఁ గలనా? హా విధీ? ఇంకనాకుగతియెయ్యది?

మ॥ మనసారన్వరియించి యేనిసతినై మార్గంబు వోనాఁడియె
వ్వని ప్రాంతంబునఁ బ్రౌఢమౌలె నెపుడు స్వరించియుంటిఁ మత్తె
వ్వనిపాదద్వయిసేవయే స్వతరణోపాయంబుగా నెంచితా
ఘనుఁడే, నాకుఖలుండుగాగ గత, యా తప్పవేఁయున్నదే?

(నేలవైపునకు దృష్టిమరలించి చేతులుఁలోగ్గుచు) హాహా జననీ.

చం॥ సకలచరాచరంబులకు స్థానమువై తి కారణంబవై
వికలత లేక స్థాయియగుఁ బెంపుడు తల్లిగ సర్వజీవకో
టికిఁ గతిగూర్చునిన్నుకడు డెందమునందు స్మరించితమ్మరో
యిఁకవదిసంశయింపకఁ ద్వదీయసదోదరమందుఁ జేర్చుకో?

తల్లీ! జగజ్జననీ! నీవేనాకుగతి. దే నీగర్భమున జొచ్చుటకు నిశ్చయించితి. మా యమ్మా! భర్తనాదరణ జనితదుఃఖితనగు నన్ను

నీగర్భమునదాఁచుకొనుము? అహా హా మార్గమొసంగితివా? ఇదేవచ్చుచున్నాను. ధన్యోస్మిధన్యోస్మి. (అనుచు భూగర్భమునఁజొచ్చును.)

మాన—(విభ్రాంతితో మదనవతినిజూచి) ఏ మిూ చిత్రము ?

మదనవతి—(నిట్టూర్పు నిగుడ్చుచు) చిత్రమేమున్నది ? అప్రతిష్ఠాసూచకమగు నా భావి జీవనమున కుత్కృష్ట మార్గమిదియని చూపిపోవచ్చిన ప్రతిష్టా దేవతయోయన నొక మహాద్భుత ప్రదర్శనముఁ జూఁడ గల్గితి. నాకు నిదియేమార్గము. (మదనమాలినివలె) హా తన్మాతా ? ఇదే నే సైతము. గర్భమున జొచ్చుచున్నాను. మదనమాలినీ దేవిని దాఁచుకొనినచోటనే నన్నుగూడా దాఁచుకొనుము ? ఇదే నీగర్భమున జొచ్చుచున్నాను (అనుచు నట్లే భూగర్భమున నంతర్ధానమగును)

మాన—(నిట్టూర్పు నిగుడ్చుచు క్రిందనుండి యే కొంతవరకు శ పైన (వాలి తనలో) ఏమిది ? ఇదంతయు నిం దజాలమువలె నున్నదె! (కనులుమూసుకొని మఱలతెఱచి ఏకదృష్టితో) ఆనందా? నీవాక్యములన్నియు వేదవాక్యములు గదోయి ? స్వరూప మాత్రా బలలగు మాత్రమునే స్త్రీలను నిర్లక్ష్యముగాఁ జూఁడఁదగదు. స్త్రీయనఁగాసరిసమ యగుప్రకృతి స రూపయనియెఱుంగుము? మానుచో నెం దిట్ట నటిటు చేయఁ ల శక్తిగలట్టిదాఁడుది, ప్రేమించుచో నట్టి విరాగు ననురాగు నొనర్చి సరాగములాఁడఁగలట్టి దాఁడుది. ఇపుడైననీమదనమాలిని యీావిధంబుగా బేలయై ప్రా ంచునప్పుడే యీామె ప్రా న మంగీకరించి జాలివహింపుము? ఈమె యిష్టాను వర్తిత్వమే నీ శ్రేయఃప్రదము, లేనిచోఁ జెడిదవు, అనుచు నింకేమో నాకు తో ల్తనే బోధించితివి. ఆత్మసమానుఁడవగు నీయట్టివాక ములన్నియు నప్పుడే త్రోసిపుచ్చితిని అదే మొదలు నీక్షణమువర నేఁగాంచుచున్నవన్నియు విచిత్ర ప్రదర్శనములె. అన్నియు నాశ్చర్యాంశములే. నేనేవిషయమున నాదినము నామదనమాలినిని గృహంబున నునిచి, కవాటబంధన మొనర్చి లాతాముద్రనమర్చుచు నీక్షణమువరకట్టి పనినే శ్రద్ధవహించి చేయుచుంటినో ఆవిషయముననే నేనట్టి పరి లనములో

నున్నట్లుఁ గన్పించదు. చూడంజూడ నిదేమో అయోమయ
ముగానున్నది. నాగుండె బండబారినది. నా త్పథంబున నీవు
తప్ప మఱేమియుఁ గన్పించుటలేదు. ఆనందా పరమా తత్త్వ
ప్రకాశకానందా ? నీనిశ్చల మనోతత్త్వోప దేశార్థమ తయు,
నిప్పుడు బాగుగా స్ఫురణకు వచ్చుచున్నదోయి ? యానందా ?
(మఱల కనులుమూయుచు) ఆనందా ? ఇప్పుడొక్కసారి నాయొ
ద్దకు రాఁగలవా ? ఆనందా, ఆనందా ?

ఆనం—(ఆకస్మికముగఁ బ్రవేశించి) సచివాగ్రగణ్యా ? ఏమిది ! యిట్లుం
టివి !

మాన—(త్రుళ్లిపాటున లేచి) ఎవరునీవు.

ఆనం—ఆనందుఁడను.

మాన—(విభ్రమమున నలుదిక్కులుఁ బరికించుచు) ఈయంతఃపురము
న కెట్లు రాఁగల్గితివి ?

ఆనం—(ఆశ్చర్యమున తనలో) నిజముగా నేనిచ్చట కెట్లురాగల్గితి ?

మాన—చెప్పవేమోయి ?

ఆనం—ఏమని చెప్పుదును ? నాకిది స్వప్నమాయని యోచించుకొను
చుంటి.

మాన—(నిట్టూర్పుతో జనాంతికముగా ఇదొకచిత్రమా!

ఆనం—ఏమిా? యిదివరకొక చిత్రముఁ గంటివా?

మాన—ఒకటేయన నేల నేగాంచుచున్నవన్నియు జిత్రములే!

ఆనం—ఏమేమి చిత్రములో చెప్పగలవా?

మాన—ఇంక నీయొద్ద రహస్యము దేనికి చెప్పెద వినుము.

ఆనం—చెప్పుము ?

మాన—(తల విసరు నుచు) ఊఁ హు! చెప్పజాలను.

ఆనం—అదేమి?

మాన—సంగ్రహముగా నైనను జెప్ప దలంచితిగాని, సంగ్రహముగా
గాదు సరికదా! యేమాత్రమును జెప్పజాలను.

ఆనంద—ఎందుచే?

మాన — అవి నాసంసారసంబంధముగుటచే జెప్పజాలను. నన్ను క్షమించి కొంచె మూరకున్నచో నాహృదయమునకు విశ్రాంతి దెచ్చుకొనెద. ఇక నన్ను పల్కరించకుము. (అనుచు మొదటివలెనె యూరకుండును. ఆనందుడు మాటలాడక మరల మరల నూరకయే తిరిగిలును.)

ఆనం — (జనాంతికముగా దనలో) ఈతనికి నిజముగా దన సంసారమునందు మహాద్భుత చిత్రనాటక మొండు జరుగుచునట్లు సూచింపబడుచున్నది. ఈమహాద్భుతంబున మునింగి తెరువెఱుంగక చింతిలుచున్నాడు. నిజముగా నీతడు సరసుఁడే యైనచో నీ సంసారమందలి సుఖదుఃఖంబుల నేల లక్ష్యపెట్టు?

చం॥ సరసుడు చూడ నెన్నడును • సంసృతియందు లభించు దుఃఖముం
బొరయక సౌఖ్యముం గనక • బొల్పుగనే నొకసాక్షి భూతుడై
బరువడి నాకు సంసృతికి • బంధము లేదది తన్ను నొందుచో
గురుదృఢబంధమై మగిడి • గూలుచునంచు దలంచి ముక్తుడౌ.

అట్టి మార్గమితడవలంబింపలేదు. కాని అంతసులభమగు మార్గము మాత్ర మీతనికి లభించినది. ఈతని కీసంసారమందలి చిక్కులవలన యీతని హృదయ మిప్పు డీవిధముగా రవసియున్నది. ఇదియే నిశ్చలమనము, ఈ నిశ్చల మనోదృష్టిచేతనే న్నుస్మరించిచూచి యుండవచ్చును. లేనిచో నేనిప్పు డిచ్చట కెట్లు రాగలను. నా యీ రాకకుగల కారణమీతని నిశ్చలమనోదృష్టిప్రభావమే. ఆహా ! ఏమీ నిశ్చల మనోదృష్టి ప్రభావము. దీనియందెంత మహాద్భుతపు నాకర్షణశక్తియున్నది. ఔరా! దీనినేకదా యోగులు బండగుండెయనికూడా చెప్పుదురు. ఇది కలవాడు దేని తలంచిన సఫలీకృతుడు కానేరడు? ఈతత్వమునే నాది కాలమునందే గ్రహించితి. గ్రహించి యొకరికి బోధించుటేకాని నేను మాత్రమవలంబింపలేదు. ఛీ నాదియు నొకజన్మమే. ఒకరితో నాకు పనేమి? నామార్గమునేఁ జూచుకొనవలయు. నైనను నాజన్మము పరోపకారచింతనమునే ముక్తినొందవలయు. నా పరోపకారచింతన మీవిధంబుగ జేసెదగాక.

ఉ॥ ధారుణి మూఢమానవుఁడు • తత్వమెఱుంగక భార్యనాది సం
సారమునాది నాది పశు • జాలము బిడ్డలు నాఁడు బిడ్డలౌ

నారయఁగష్టముఁ సుఖము • సంతయుఁ గొందెడు వాఁడ నేనటం
చారయఁటోఁడు ముక్తిపథ • మట్టి జడాత్ముఁడు జ్ఞానికావుటన్.

ఇదియే నా పరోపకారచింతము. ఇఁక నాయాత్మ చింతనమిది.

చం॥ నిజమగు నాత్మచింతనమె • నెట్టనఁ జేసెడు వాఁడ నేని నే
నిజముగ సరఁమానవుల • నెమ్మిని నెంచెడువాడ నేని నే
నిజముగ నైపడెట్టి చెడు • నేస్తత దుష్కృతనైనఁగాని నా
నిజపథమెల్ల నాకిపుడె • నిండుగఁ బాల్కొని ముక్తి కల్గుటన్.

ఈ చింతనమునే నిశ్చలమనముచేఁ జేయుచో నాకేల ముక్తికలు దు? కలిగినది. ఇప్పుడే నాకు ముక్తి కలిగినది నాకిచ్చట నేమియు లేదు. చ్చటనే యేమి? ఎచ్చటను నేమియును లేదు. (కనులు మూసుకొని) ంతయు శూన్యము గాఢాంధకారబంధురంబగు నీ మహాప్రకృతియందు దుగో సర్వ వ్యాప్తమగు నొక మహాద్భుత తేజము వెడలి తాండవం డుచున్న. ఆహా? సమస్తమును తేజోమయమే! ఈ తేజముతప్ప తేమియు లేదు. అను లో లేదనునంతలో నది మాయుచున్నది. ఉన్నది, న్నది. ఆ సర్వవ్యాపక తేజము మహోద్దీపమై విరాజిల్లుచున్నది. ఆహా అదియే నిత్యముగుఁ బరమాత్మ యందే లీనము కావలయు. కావలయు అగుచున్నాను. ఇదే స్వస్వరూపమున లీనమగుచుంటి. (అనుచు నొక మహాతేజమున నదృశ్యుఁడు కాఁగా నా తేజము శమించును.

మాన—(కనులు తెఱచుచు, అనందా? ఆనందా? (అని లచి కనఁడ కుండుటచే తనలో) ఏఁడీ యానందుఁడు? (లేచి నలుదిక్కులుఁ బరికించి) ఈతఁడసలు రానేలేదు. ఇదొకచిత్రము? చూడంజూఁడ నాకిదేమో యొక మహాద్భుతపు స్వప్నావస్థవలె నున్నది. లేనిచో మహా పతివ్రతారత్నములందుఁ జేరిన నా మదనమాలిని భూగర్భమునఁ జొచ్చు టనునది పూర్వీయులఁ జరిత్రలఁబట్టి నమ్మఁదగిన నమ్మఁదగుఁగాక. పుంశ్చలీ శిరోమణియనఁదగు నీ వణిక్పత్ని భూగర్భమునఁ జొచ్చఁగల్గుటెట్లు? ఛీ! మదనమాలిని [illegible]తము మహాపతివ్రతలలోఁ జేరుటెట్లు? పతియెనర్చు కృత్యంబు స[illegible]ంప లేని దొక సతియా? కాకపోవుఁగాక. ప్రకృతమున మాత్రము

దానిఁ దలంచుచో నా హృదయమునకు మిక్కిలా వేదనమే కలుఁగుచున్నది. ఏల కలుఁగరాదు ?

ఉ॥ ఎన్ని విధాలకున్ దనకు • నెంతయు నెంజిలిఁ గూర్చునట్టి వి
చ్ఛిన్నపు బంధితక్రియకుఁ • జెద్దయముడుంగక సర్వకాల సం
ఛన్న మహాముదప్రథిత • సంభృతమై ప్రతియోగమూనకే
యున్న మహాపతివ్రతక • యూరటఁ గూర్చితి స్వప్రబుద్ధినై.

ఒక్క దీనికేయేమి ? ఛీ ఛీ ఛీ !

ఉ॥ ఛీ ! యిసుమంతలజ్జయును • జెందక నీచ పథానువర్తినై
నేయమునన్ రహిన్ జెలఁగు • నీతివిశారదుఁడైన యావణి
గ్జాయను ముచ్చిలించి కడుఁ • గష్టము లాతని పాలొనర్చి
బాయని మిత్రఘాతుకపుఁ • బాపముకే యొడిఁగట్టి తక్కటా ?

ఓ రోరా ! యీ మిత్రఘాతుక మహాపాతకంబెట్లు పాయును ? ఇంకఁ బ్రజల మొగమే నెట్లు చూచుదు ?

గీ॥ పుడమి నే పాపముకైన • ముక్తి కలదు
గాని యెప్పట్టు నెవ్విధి • నైన మిత్రు
నెడల నపకారమొనరించు • జడునిపాప
మెప్పు డెవ్విధినైన క • మింపఁగలదె ?

ఆ క్షమించు టెటులున్నను బాల్యమునుండియు నా వర్తించిన వర్తనమెట్టిది ? ఇప్పుడీ పరిణమించిన పరిణామమెట్టిది ?

ఆ. గీ. తొలుతతొలుత నెంత • దుర్మార్గుఁడై యున్న
మీఁదమీఁదనొండు • మిగుల మంచి
కార్యమందుఁ జెలఁగ • ఘనవంతుఁడతఁడంచు
సర్వజనులువాని • సంస్మరింత్రు.

అటులే

ఆ. గీ. తొలుతతొలుతనెంత • తోరంపుసత్కీర్తిఁ
గాలియున్ననొండు • కలుషకృత్య
మాచరించునేని • యతిదుష్టుఁడని వాని
నిలనుసర్వజనులు • నేవగింత్రు.

అట్టి దేవగింపు (బతుకు (బతుకుఁగంటె జీవములఁ బాయుచో మేలుగదా! (యొడినుండిఖడ్గముఁదూసి) ఖడ్గమా! (అనుచు దానిసాలోచనముగ దువ్వుచున్నంతలో)

(భూగర్భమున)

మ॥ పతియే దైవమటంచు నెంచుసతి స • ద్భావంబు సర్వంబునుం
బతి నేమోసము చేయుఁగాదగిన దు • ర్భావంబుగామార్చి యా
పతినెంతో కడు విభ్రమత్వమునమ్ముం • పంజేయు(వాలా? యిదే
సతియానన్నటఁజేర్చి శీఘ్రముగ ను • ప్పొంతుర్ బతిర్ జేయుమా!

(ఆలకించి ఎచ్చట దీధ్వని? యీధ ని మదనమాలినీ కంఠధ్వనియే హృదయమా? యిట్లు విభ్రమపడుచుంటివి ? ఈధ్వని యీభూగర్భము నుండియే వచ్చుచున్నది. నిజముగ నీయువిద లిస్వరను ఈ భూదేవియే తనగర్భమునఁ దాఁచుకొనినదగుచో, నాప్రాణము సైతమంగీకరించి మగఁడవారల నాకనులకేలచూపదు? అదియంతియు నిజమేయగుచో నిదియు నిజమేయగు. (మోకాళ్లపైఁ గూర్చొని భూమిపై కేల్దోయిమోడ్చి) జననీ! (అనునంతలో భూగర ద్వారము దెఱువఁబడఁగవిస్మితుడై) ఇదేమి! ఇచ్చట నప్పుడే ద్వారమేర్ప నదేమి? ఇచ్చటనేఁడే లోకో భూదేవి పిలువకనే పల్కుచున్నది. పిలచినంతనే నోటిఱుతెఱచుచున్నది. ఆఁ అనునంతలోఁ నిరుర్గమింగినది. ఇఁక నన్ను సైతము (అంతలోఁ గర్పూరహారతులఁగొని భూ ర్భమునుండి మదనమాలినీ మదనవతులు ప్రవేశించుచుందురు.)

మాన — (మదనమాలినీ మదనవతులఁజూచి చివుక్కున నీవలకువచ్చి విస్మయముపహించి తనలో) ఇదేమి?

మదనమాలిని — నాథా! ఏమట్లు విస్మయపడిచూచెదరు? (చిఱునగవున) నే నెవ్వరని తలంచితిరి ? (మదనవతిని దగ్గరకుఁ జేర్చుకొనుచు ఈ వ్యక్తి యెవరో యెఱుంగుదురా? ఆబాలవిదితంబుగ నీ నగమందు మణిమంతుఁ డను పేరుతో రత్నవర్తక మొనరించుచు సకల దిగ్దంతరాళముల ననేకవిధంబులగు యశశ్చంద్రికలఁ గాంచిన వ్యక్తి యీవ్యక్తి. పదంపడి తమ యనుగ్రహముపడసి యీకోటయందే గృహము నిర్మించుకొనిన వ్యక్తి యీవ క్తి. తా నిర్మించుకొనిన గృహమునుండి యీ నా యంతఃపుమునకే విధిగా

విస్మయజనకమగు నీ భూగర్భ రహస్య ద్వార మేర్పఱచిన వ్యక్తి యీవ్యక్తి. మణిమంతుఁడను నామధేయమున నున్న యీవ్యక్తి భార్యగా సంచరించి శృంగారవతియనియు, శృంగారదేవియనియు సౌందర్యమాలిని యనియు నామములఁ జెలువొంది మీ మెప్పు వడసిన శృంగారవతి యను బిరుదువహించిన వ్యక్తి మీధర్మపత్ని నగు నేను, నా సోదరి యగు మదనవతియే యీ వ్యక్తి. మీచే నేనుగా భావింపఁబడి, మీచే ప్రముచ్చిలింపఁబడి, మీ నీ కపటనటన జనాంశంబుల నిస్సంశయముఁ జేయునంత చాతుర్యము నెట్టి యనుభవము లేకయు, రసవంతముగ నీరేయి యింతకు ముందు మీయెడఁ బ్రదర్శించిన వ్యక్తి యీవ్యక్తి. ఈ వ్యక్తి సర్వావస్థలయందును మీప్రేమ సుధారసంబును నాతో సమముగ ననుభవింప నిశ్చయముఁ జేసుకొనియు, సోదరీ వాత్సల్యముఁ జూపఁదలఁచియు, నిట్టి కపటవర్తనమునకుఁ గడంగినది. ఈ పటవర్తనమంతయు నా మనోనువర్తిత్వమున జరుఁగుచున్నది. నా మనస్సు కపటము ననువర్తించుటకుఁ గల కారణము మీరే యూహింపఁగలరు. తెలిసియో తెలియకనో చేసిన మా యీ స్వల్పమగు నేరము సహించి మమ్ముల ననుగ్రహించుటకు కోరుచున్నాము. నా సోదరియగు నీ కన్యకామణి త్రికరణశుద్ధిగ మిమ్ములనే వరించియున్నది. అందుకై నేనే మిమ్ములఁ ద్రికరణశుద్ధిగఁ బ్రార్థించుచుంటి. మేము మీయందొనగూర్చిన కృత్యమునందలి దోషాదోషములు పాటింపక మా భావ మెఱింగి మమ్ముల క్షమింపుఁడు. మీదయకు పాత్రులము. (అనుచు నిర్వురు నాతని పదములపై వ్రాలుదురు)

మాన—(తనలో) నిజముగ నీ కథయంతయు సత్యమైయుండునా? ఏమను గాకున్నను వీరల నిర్వుర నింక నింతతో విడువరాదు.

(నేపథ్యంబున గంట మ్రోగును)

అదిగో తొలిజాము గంట మ్రోగుచున్నది. ఈ తెల్లవాఱులోపల నింక నెన్ని చిత్రములు జఱుఁగనున్నవో? ఎన్ని జఱుఁగనున్నను వీరల నింక విడువకుండ ప్రయత్నము నేయుందు. ఉన్నను వీరల నింక న

టెట్లు? నన్నింక నెట్టిమోసముచేసి యదృశ్యలగుదురో! ఐన కానిమ్ము? కాకయున్నచో నాహృదయము స్వచిత్తుండనై వీరియందలి నిజానిజములు విమర్శించి యుక్తాయుక్తముల నిర్ణయించుకొందు. (ప్ర) రా! యింక లెమ్ము? (అనుచు మదనమాలినిని స్పృశించి లేవనెత్తి మదనవతిని స్పృశింపఁబోయి సంశయించి యది విరమించుకొనుచు)

మదనమాలిని—నాథా! ఏల సంశయించెదరు?

మాన—(చిఱునగవున) నీ యాజ్ఞకొఱకు.

మదనమాలిని—(చిఱునగవున) మీ రొనరించు కృత్యంబులన్నియు నా యాజ్ఞానుసారముగనే జఱుగుచున్నవా? లేకున్నను మీదయను గోరి యమ్మ మీ పదములందు వ్రాలనిచ్చుటయే మదాజ్ఞ.

మాన—ఓరా! అంతకు నంతకు నెంత జాణవైతివే? ఈ నీ సోదరి పేరేమి? మదనవతియా?

మదనమాలిని—ఔను.

మాన—మదనవతీ లెమ్ము? (అనుచు దాని స్పృశించి లేవనెత్తి యిర్వుర బుజములపై చేయివైచి మదనమాలినితో) రాజ్ఞీ! ఈ రాత్రమంతయు నిదుర లేకుండుటచే నాహృదయ మస్వస్థముగనున్నది. కొంచెము సేపు పవ్వళించినగాని నా హృదయము స్థిరపడదు.

మదనమాలిని—(చిఱునగవున) చిత్తము.

మాన—(మదనవతితోఁ జిఱునగవున) ఏమి మదనవతీ?

మదనవతి—(సిగ్గిలి తలవంచును.)

మాన—(మదనమాలినితో) ఈని కిపుడు సిగ్గిలుచున్నది?

మదనమాలిని—నాథా! అవివాహిత యగుఁ జిన్నదానికి సిగ్గుకాఁదా?

మాన—(సాక్షేపముగ) ఆహాహా! మీ స్త్రీలలో సిగ్గునకుఁ జిన్న పెద్ద తారతమ్యంబులున్నవా? మీ కెప్పుడు నిట్టి సిగ్గే భూషణము. ఈ సిగ్గవరెఱుంగని సిగ్గు? నాకు తెలియకున్నను మీసిగు స్వరూప మెట్టిదియో సంపూర్ణముగ మీరే నాకు చూపెట్టిరిగఁదా? ఇంక నెందుకు రమ్ము. (మదనవతితో) మదనవతీ! రమ్ము (అనుచు నిర్వురతో శయ్యదాపున కేగుచు మదనమాలినితో) ఐనచో నిజ

ము7గా మీచే నిర్మింపఁబడి యొక రహస్యద్వార మీ లను దున్నదా ?

మదనమాలిని—నాథా ! ఆమర్మము లన్నియుఁ బ్రత్యేకముగనే చూపుదు రండు.

మాన— సరే పద.

మదనమాలిని—(భూగర్భద్వారము సమీపించి) ఇటుచూచితిరా ? ఇది యే ద్వారము. ఈ గదియెల్లయు నెట్లు సంటిక శిలాఖచితమై యున్నదో ఈ ద్వారములు సైతమట్లే భేదవిహీతంబుగ టిక శిలాఖచితమై యెరుఁగలేని పనితనంబున నిర్మింపఁబడినవి. పదంపడి లోన ప్రవేశించునంతనే వానికై యవి మూసుకపోవు కీలుయంత్రము సైతము నిందు లోభాగమున నమర్పఁబడి యున్నది. చూచెదరు రండు. (అనుచు నారహస్యద్వారమున నిష్క్రమించుచుండఁగా మదనవతితో మానపాలుఁడు నాశ్చర్యమభినయించుచు నట్లే నిష్క్రమించుచుండగా నవనిక జారును)

(అవనిక లేవఁగా)

(ఉ ద్యా న వ న ము)

[మానపాలుఁడు మదనవతీ మదనమాలినులతో ప్రవేశించుచు]

మాన—ఆహా ! మదనమాలినీ ! నిజముగా నీ వెంతయుఁ జాతుర్యసీమవు ఈ మదనవతి సైతము నీకంటెఁ బదిరెట్లు మిన్నయని చెప్ప వచ్చును. కాని, ఇంత నిపుణత్వ వంచకలగు మిమ్ము మఱలఁ బ్రేమించుచో అనుచు సందేహ మభినయించును)

మదనమాలిని—(అర్థోక్తిలో) నాథా ! ఇంకను మీ సందేహము నివృత్తి కాలేదా ? నాఁడా తొలినగర బాహ్యారామ సమావేశకాలమందు మీ చిరకాలమిత్రులగు నానంద పండిత వేదాంతి బోధించిన సాంసారిక తత్వమైనను స్ఫురికి వచ్చుటలేదా ?

మాన—(ఆలోచించి) మనోహరీ నిజము. ఆ యానందపండితుని వాక్యంబులన్నియుఁ బరమానంద ప్రదంబులు. సకలానుభవ వేద ంబులు లేనిచో

క॥ స్త్రీయే సుఖమును గూర్చును,
స్త్రీయే దుఃఖంబుఁగూర్చు • స్త్రీయే యధిక
శ్రేయః శ్రేయంబుల నిడు
స్త్రీయే సంసృతినిముంచు • స్త్రీయే తేల్చున్.

అని చెప్పియుండెను. అది యెల్లయు వరుసగా జరిగియేతీరినది.
ందుచే

గీ॥ ధర్మపత్నిం గ్రహించి సం • తతినిపడసి
యజ్ఞయాగాది కృత్యంబు • లాచరించి
సర్వఋణ ముక్తుఁడై ముము • క్షంబుఁగోర
నగును లేకున్న భ్రష్టుఁడౌ • డైన నరుఁడు.

అని యాతఁడు నుడివిన వాక్యంబులన్నియు నవశ్యాచరణీయం
బులు. కాని మదనవతిని సైతము.

దనమాలిని—(అర్ధోక్తిలో) నాథా! మఱల మదనవతియనియు మదన
మాలినియనియు వృథాసందేహములకు పాల్గొనక నిష్కళంక
మగుఁ బ్రేమతో మా యిర్వుర నేలుటయే మీ కఖిలా దాయ
కము. మా జననీజనకులకు జనించిన కుమారికలము – మిర్వు
రము. అట్టి మమ్మిర్వురను విధుక్త వివాహితలఁజేయు నోము
నోచకపోయితిమే యను విచారమున మున్ను మా జననీజనకుల
నెట్లో సమాధానపఱచి యింత కార్యక్రమము నకు గడంగుట
యెల్లయు లోకోపకారమునకై గాని మా తెలివితేటలఁ బ్రదర్శిం
చుటకై కాదు. దయచేసి మ ర్వుర ననుగ్రహించి నిష్ప్రయో
జక చింతావివర్జితులై నిష్కళంక ప్రేమార్ద్ర స్వాంతులై సక
లా ంబుల ననుభవించుట కిదే ప్రార్థించుచున్నాను. (అనుచు
నా ని పదములపైఁ బడును)

ాన—(గ్రుచ్చియెత్తి) ప్రేయసీ! మీ చరిత్ర మంతయు నిష్కళంకమని
మీ యీ కపటనాటకమే చెప్పక చెప్పుచున్నది. ఐనను సర్వ
స్త్రీజనంబులు నిట్లే భర్తృమానసవర్తినులై, సకల విద్యాచతు
రిణులై, సౌందర్య పుంగనులై యున్నచో పురుషుల కిదే స్వర్గము.
కాని నిజముగ పురుషుఁడగువాఁడు లేనిపోని పరీక్షలకుఁబూని

భార్యను చెఱఁబెట్టుటయు, పరస్త్రీ ధర్శనా కుతూహలుఁడగుటయు, నిరంతర దుఃఖభాజనంబని యుండు నా చరిత్రము చెప్పచున్నది. నిజముగ పురుషుఁ డిట్టి విషయంబులం జేరుచో నెంత పరిశుద్ధాత్ముండైనను సర్వభ్రష్టుండగుటలో సంశయమున్నదా? (మదనవతినిజూచి) మదనవతి! నీవెవరవో తెలియకయున్న నిన్ను నా భుజములపై నలంకరించుకొంటి. ఇంకనుండి గంగావరమేశ్వర న్యాయంబున నిన్ను పాలించుదు. (మదనమాలినిజూచి) రా! ముమ్మారులకు నీకిది యంగీకారమేనా?

మదనమాలిని—నా యంగీకారము లేనిదే మీ రంగీకరించుట కవకాశముకలుగ లేదని గ్రహింపుడు.

మాన—(చిఱునగవున) మదనవతీ! నీ సోదరియగు నీ మదనమాలినికి నాయం దెట్టి పదవియున్నదో నీకు నట్టి పదవి నిప్పుడే యొసంగితి. కాని ఇపుడు నాయొక యభిప్రాయంబునకు మీ రిద్దరుఁ గలసి శ్రేయో వృద్ధిని గోరవలె.

మదనవతి—చిత్తము. (అనుచుఁ దలవంచును)

మాన—(మదనమాలినితో) ప్రేయసీ!

గీ॥ అఖిల పురుషులు నిష్కళం • కాత్ములౌచు
ధర్మబద్ధులై నిగమోక్త • కరణులయి
చెలఁగుచుందురు గావుత • జనంబుఁ
గరమునన్లైయె విఖ్యాతిఁ • గాంచుగాత.

మదనమాలిని—
మదనవతి— (శిరములు వంచుచు) శుభం. శుభం. శుభం.

(అవనిక జారును)

శ్రీ పరమేశ్వరార్పణమస్తు.

సర్వము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

తప్పొప్పుల పట్టిక

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
3	29	గూడునే	కూడునే
4	23	మానగు	మానుగ
5	12	పర్తి	పరి
6	12	వడయు	వరలుఁ
,,	17	సఫలతోండ లేదు	సఫలుఁడెందుఁగాఁడు
8	15	్రనిష్క	నిష్క్ర
,,	21	అనుచు్రనిష్క	అనుచుఁ గిరీటము సింహాసనముపైనుంచి నిష్క్ర
13	5	అనుచు.	(అనుచు,
,,	21	చెంగ	చెలంగ
15	14	యతి	నతి
,,	21	కోట	కోనట
16	1	ఐనచో	ముందు
17	23	రించ దేనికి!	రింప నేటికి
18	21	వ్యక్తైవ	క్తియేవ
		ఈవిషయంబున నంతట శ్లో గ్రహించునది.	
21	11	మనోసార	మనోనుసార
22	5	విజయ–మంచిది	విజయ–(ఆలోచించి) మంచిది.
27	10	(ఉ, "వ"కు విరతి "స"గా సరిచేయునది.)	
29	18	పంబుకంత	పంబునంత
,,	14	ముగుదుల	ముఁగుదల

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
28	3	పించెదవా!	పించుచున్నావు.
32	8	హారముల	ఈహారముల
33	8	తనమెడలో	(తనమెడలో
36	3	మాత్రముచేయున దేమున్నది.	చేయునదిమాత్ర మేమున్నది.
,,	5	వాండ్రైనను	వాండ్రైన
40	25	శ్రీల	స్త్రీల
45	9	మనభర్తన్గా	ముస భర్తన్గా
46	21	వయోః	వయొన్వి
47	2	భర్తృ	భర్త
,,	3	కూడనా!	కూడునా!
48	11	బట్టు	బట్టుఁ
51	21	ఃప్రుద్ధగా	ఃపురబద్ధగా
54	9	గులుకుతో(మార్పు,)	జెలువుతో
54	27	సర్వాశృతి	సర్వాశృతి
56	8	ముగుదుగా	ముగుదగా
58	2	డేమిం	డేం
59	7	పోతే	ఐతే
63	13	మణిమణి	మణి
70	16	నిశ్చయము.	నిశ్చయము!
71	5	నేవరి	నెవరి
75	22	యైనవి	యైనది
76	4	అనుచు	(అనుచు
,,	18	నగునెమద	నగు, నేమద
,,	19	దానినే మహా	దాని? నే మహా
,,	,,	యిష్టంబు	యిష్టంబగు
78	7	తనలో	(తనలో)

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
,,	13	యెవ్వతో	యెవ్వతో
,,	14	మద	ముగ్ధ
,,	25	నా తము	నాకి తము
,	28	రాఞ	రాజ్ఞి
7	14	వేరు	వేఱు
,,	26	దత్కృతి	దుష్కృతిఁ
84	13	చోర్యాది	చోరాది
85	5	గర్భమ	గర్భము
86	5	వానిదైనవన	వానిదైన, వన
89	11	సంతన	సంతస
,,	12	వద	పద
91	12	అఁ	ఆఁ
92	7	ఆయింక	ంకా
97	27	ప్రవదర్శించు	పదర్శించు
98	16	సతిత్వ	సతీత్వ
,,	19	ఒనచో	ఐనచో
99	7	టుల	నిన్నటుల
,,	20	హ	హా
104	26	త సకి	తోఁటకి
114	17	గాంచగ	గాంచంగ
118	13	గూరు	గూర్పు
119	3	నేనిటుల	నే ఇటుల
122	3	విభ్రమేమి	విభ్రమమేమి
126	1	డించినను	డించి; నను
128	1	నూనుచో	పంతమూనుచో
,,	2	చెడి	చెడె
131	6	దుష్కృతే	దుష

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
31	16	యండె	అండె
2	-	లొనర్చి	లొనర్చినే
4	-	యుంటిరా?.	యుంటిరా
49	-	వై చినను	వెచి, నను
50	5	చివా=ముగ	చివా=ము
-	14	వంక	[illegible]

ఇం నిట్లే యనేకములు [illegible] పొరపాటులున్నవని
మున్నది. అవి చదువరులే గ్రహింపఁబ్రా [illegible] లు. మఱియు
మా ంబుగ సంధిదోషంబులుఁ గూ...యున్నవి వాని
ట కాధారములున్నను డి తీయముద్రణ... న రింపఁ